

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

వచ్చే ఎన్నికల్లో 300పైగా సీట్లు బిజెపికే: అమిత్‌షా 5లో

రైతు కొడుకును పెళ్లాడితే వధువుకు రూ. 2లక్షలు

epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

12-4-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 71 పేజీలు : 10+4 వెల : 6.50


# 'ఉక్కు'తో ఆటలా!



## నష్టాలు జాతికి... లాభాలు దోస్తులకా?

## అదానీ కోసమే వైజాగ్ స్టీల్ ప్రైవేటీకరణ

## బైలదిల్లా గనులు అదానీకి దక్కనివ్వం: మీడియాతో మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్11:** అదానీ కోసమే విశాఖ ఉక్కు పరిశ్రమను కూడా ప్రైవేటీకరణ చేస్తున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను కావాలనే నష్టాల్లోకి నెట్టారన్నారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్ టేకోవర్‌పై బిజెపి నాయకులు చేస్తున్న ఆరోపణలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైజాగ్ స్టీల్ పరిశ్రమ కోసం బిడ్డింగ్,బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటుపై విపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టారు. నష్టాలను జాతికి అంకితం చేసి లాభాలను దోస్తులకు పంచడమే ప్రధాని మోడీ విధానమని విమర్శించారు. 2018 సెప్టెంబర్‌లో ఆదానీ గ్రూప్ బైలదిల్లా ఐరన్ ఓర్ కంపెనీ పెట్టిందన్న ఆయన... ఆక్కడ నుంచి గుజరాత్‌లోని ముంద్రాకు తరలించేలా ప్రణాళిక చేశారని ఆరోపించారు. ఈ కేటాయింపు ద్వారా బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు లేకుండా... విశాఖ ఉక్కును లేకుండా చేయాలనే కుట్ర దాగి ఉందని ఆరోపించారు. చత్తీస్‌గఢ్‌లోని బైలదిల్లా గనులను ఆదానీ దోచుకోకుండా ≫2



# పేపర్ లీకేజిలో ఇద్దరే కీలకం

## హైకోర్టుకు సమర్పించిన నివేదికలో 'సిట్'

## ఎఇ, గ్రూప్-1 ప్రిలిమ్స్, మరో 13 పరీక్షల ప్రశ్నపత్రాలు లీక్ చేసింది వారే

## రేణక, డాక్యానాయక్ కూడా కీలకమే

## స్కాంలో చేతులు మారిన రూ. 40 లక్షలు

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో మంగళవారం కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈకేసు విచారణకు సంబంధించి ఇప్పటివరకు వెలుగు చూసిన వివరాలను సిట్ అధికారులు హైకోర్టుకు 250 పేజీల నివేదిక రూపంలో అందజేశారు. ఇదే సమయంలో ఈ కేసుకు సంబంధించి కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) రంగంలో దిగింది. ఈ కేసులో ఇద్దరు నిందితులను విచారిం చేందుకు అనుమతించాలని ఈడీ అధికారులు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు ఈ స్కాంపై సిట్ విచారణ సవ్యంగా సాగడం లేదని, సిబిఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణజరిపించాలన్న కాంగ్రెస్‌నేతల పిటిషన్‌పైనా విచారించిన హైకోర్టు దీనిపై వివరణ ఇవ్వాలని సర్కారును ఆదేశించింది. లక్షలాదిమంది నిరుద్యోగుల ఆశలపై నీళ్లుచల్లిన టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంపై విచారణ చేస్తున్న సిట్ అధికారులు ముందుగా అనుకున్నట్లుగా మంగళవారం నా డు హైకోర్టుకు ఒక నివేదికను సీల్డ్ కవర్‌లో అందజేశారు. 250 పేజీలతో కూడిన ఈ నివేదికలో 18 పేజీల ≫7

## సంజయ్‌తో నాకు గట్టు పంచాయతీ ఉందా?

### అరెస్టు కాగానే బిజెపి నేతలు నాపై ఆరోపణలు చేస్తున్నారు..

### అక్రమ ఆస్తులున్నట్లు రుజువు చేస్తే ఉద్యోగం వదిలేస్తా: వరంగల్ సిపి రంగనాథ్

**వరంగల్ క్రైం,ప్రభాతవార్త:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌తో నాకు గట్టు పంచాయతీలు ఏమీలేవని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన విమర్శలు, ఆరోపణల నేపథ్యంలో మంగళవారం కమిషనరేట్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ సంజయ్ ఆరోపణలపై తీవ్రంగా ప్రతిస్పందించారు. నాకు అక్రమఆస్తులు ఉన్నట్లు రుజువుచేస్తే ఉద్యోగం వదిలేస్తానని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఉద్యోగం చేస్తున్నానని అరెస్టు అవ్వగానే బీజేపీ నేతలు నాపై ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాపై సెటిల్మెంట్ ఆరోపణలు చూస్తే నవ్వాలోఏడవాలో తెలియట్లేదు. నేను ఎక్కడ పని చేసిన అక్కడ జనం నన్ను గుర్తుంచుకుంటారు. ప్రమాణం చేసే ఉద్యోగంలోకి వచ్చా. ప్రతిసారి చేయాల్సిన పని లేదు అది శాస్త్రీయమంటూ చెప్పారు. పోలీస్ స్టేషన్‌లో న్యాయం జరగాలని నేను ప్రగాఢంగా నమ్ముతానన్నారు. నాపై నమ్మకంతో గ్రీవెన్స్ సెల్‌కు ≫7




మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో రేవంత్

# కెసిఆర్ గుప్పిట్లో వేల ఎకరాలు

## పేదలకు చెందవలసిన సొమ్మును కెసిఆర్ కుటుంబం దోచుకుంటోంది: రేవంత్

**హైదరాబాద్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** రాష్ట్రంలో భూములు కొల్లగొట్టి కెసిఆర్ లక్ష కోట్లుఅక్రమంగా సంపాదించారని, అక్రమ సంపాదనతో కెసిఆర్ దేశ రాజకీయాలను శాసించాలని చూస్తున్నారని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం గాంధీబవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యమకారుడని చెప్పుకున్న కెసిఆర్‌కు వేల ఎకరాల భూములు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఫాంహౌజ్‌లు ఎలా వచ్చాయన్నారు. పేదప్రజలకు చెందాల్సిన సొమ్మును కెసిఆర్ కుటుంబం దోచుకుంటుందన్నారు. నిరుద్యోగుల కుటుంబాలకు తలా లక్షరూపాయలు సాయం చేయాలని కెసిఆర్ ఎందుకు ఆలోచించడం లేదన్నారు. ఖానామెట్‌లో 41/14 సర్వేనెంబర్‌లో ఎనిమిది ఎకరాలు కెసిఆర్ కుటుంబం దోపిడి చేసిందన్నారు. అలెగ్జాన్రియా కంపెనీ హెల్త్‌సెంటర్‌ను ప్రారంభించాలని 2010లో దరఖాస్తు చేసుకుందన్నారు. ఐదఎకరాలు ఆ కంపెనీకి ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.50కోట్లకు భూమిని కేటాయించింది. మారుతీసుజుకి కంపెనీకి రెండు ఎకరాలు కేటాయించిందన్నారు. ఎకరాలు రూ.12కోట్ల విలువ ఉందని లోకాయుక్త కోర్టులో కేసులో వేశారని, ప్రభుత్వం జరిగిన తప్పిదాన్ని గమనించి రెండు కంపెనీలకు నోటీసులు ఇచ్చిందన్నారు. రూ.10కోట్లకు కాకుండా 12 కోట్లకు ఎకరం ≫2



## కాంట్రాక్ట్ లెక్చరర్ల రిటైర్మెంట్ 58కి కుదింపు

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్ల పదవీ విరమణ వయస్సును 61 సంవత్సరాల నుంచి 58 సంవత్సరాలకు కుదించారు. ≫2






మంగళవారం కేంద్ర మంత్రి అమిత్‌షా అరుణాచల్ ప్రదేశ్‌లోని వాలాంగ్ వార్ మెమోరియల్‌ను సందర్శించిన చిత్రం

# కెటిఆర్‌తో ఆదిత్య థాకరే భేటీ

## దేశ తాజా రాజకీయ పరిస్థితులపై చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్11:** యువనేతలు మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి ఆదిత్య థాక్రే హైదరాబాద్‌లో మంగళవారంనాడు భేటీ అయ్యారు. మహారాష్ట్ర నుంచి వచ్చిన ఆదిత్య.. టీ-హబ్‌లో కెటిఆర్‌తో సమావేశమై.... టీ-హబ్ ప్రత్యేకతల గురించి వివరాలు తెలుసుకున్నారు. టీ-హబ్ పనితీరు గురించి.దానికి సంబంధించిన అంశాల గురించి పూర్తి వివరాలను కెటిఆర్‌ను ఆదిత్య అడిగి తెలుసుకున్నారు. ఈ భేటీలో టీ-హబ్ గురించే కాకుండా జాతీయ రాజకీయాల గురించి ఇరువురు నేతలు చర్చించినట్లు తెలుస్తోంది. థాక్రే నేతృత్వంలోని బృందం హైదరాబాద్‌లో టీ-హబ్‌ను సందర్శించింది. స్వయంగా మంత్రి కెటిఆర్ వీరికి టీ-హబ్‌ను చూపించారు. ఆర్గనైజేషన్ గురించి,వివిధ పథకాల గురించి థాక్రే బృందం తెలుసుకుంది. టీ-హబ్‌లోని స్టార్టప్స్, ఇన్నోవేషన్లను పరిశీలించారు. హైదరాబాద్ టీ-హబ్‌లో స్టార్టప్‌లు,వాటి ఆవిష్కర్తలు,ఆలోచనా పరులు అద్భుతమని ఆదిత్య థాక్రే ప్రశంసించారు. సుస్థిరత,పట్టణీకరణ,టెక్నాలజీపై కెటిఆర్‌తో యువనేత ఆదిత్యథాక్రే చర్చించారు.సుస్థిరత,పట్టణీకరణ,టెక్నాలజీపై కెటిఆర్‌తో యువనేత ఆదిత్యథాక్రే చర్చించారు.వాటికి సంబంధించిన వివరాలన్నీ తెలుసుకున్నారు.

**ఆసక్తికర అంశాలపై చర్చ..**

దేశాభివృద్ధిలో టెక్నాలజీ పాత్రపై,దాని ప్రాముఖ్యత,అవసరం గురించి ఇరు యువ నేతలు చర్చించారు. మంత్రి కెటిఆర్‌తో ఎప్పుడు సమావేశమైనా అది అద్భుతంగా,ప్రోత్సాహభరితంగా సాగుతుందని ఆదిత్య థాక్రే పేర్కొన్నారు. ఇరువురికి ఆసక్తికరమైన అంశాలైన సుస్థిరత,పట్టణీకరణ,టెక్నాలజీ, దేశాభివృద్ధిలో వాటి పాత్ర తదితర అంశాలపై భేటీలో చర్చించినట్లు ట్వీట్ చేశారు.



హైదరాబాద్‌లో మంత్రి కెటిఆర్‌తో ఆదిత్య థాకరే

# అరుణాచల్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే

**-భారత విదేశాంగశాఖ స్పష్టీకరణ**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** అరుణాచల్‌ప్రదేశ్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పర్యటించడంపై చైనా అభ్యం తరం వ్యక్తం చేయగా, తాజాగా భారత్ గట్టి కౌంటరిచ్చింది. అక్కడ అధికారిక కార్యక్రమాలను చేపట్టడం తమ దేశ ప్రాదేశిక సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడమేనని చైనా విమర్శించగా..అందుకు భారత విదేశాంగశాఖ కౌంటరిచ్చింది.‘ చైనా అధికార ప్రతినిధి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో పర్యటిస్తున్న విధంగానే అరుణాచల్‌లోనూ భారత నేతలు పర్యటిస్తార్ను అని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

‘జాంగ్‌నన్(అరుణాచల్‌ప్రదేశ్‌కు చైనా పెట్టిన పేరు) చైనా భూభాగం. అక్కడ భారత ప్రతినిధులు పర్యటించడం మాభౌగోళిక సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడమే. ఈ చర్య శాంతికి ఏమాత్రం తోడ్పడద్ను అని చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి వాంగ్‌వెన్‌బిన్ ఇటీవల వ్యాఖ్యానించారు. దానిని ఖండిస్తూ.. అరుణాచల్‌ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే. ఇటువంటి పర్యటనల పట్ల అభ్యంతరం వ్యక్తం చేయడం సహేతుకం కాదు. పైగా ఇది వాస్తవాలను మార్చబోద్ను అని బాగ్చీ గట్టిగా బదులిచ్చారు. ఇదే విషయంలో చైనానుద్దేశిస్తూ అమిత్‌షా ఇప్పటికే హెచ్చరించారు. ‘ మా దేశ భూభాగంలో ఒక్క అంగుళం కూడా ఎవరూ తీసుకోలేర్ను అని చైనానుద్దేశిస్తూ అమిత్‌షా హెచ్చరించారు.

# బిడ్డింగ్‌పై బిఆర్ఎస్‌కు అవగాహన ఉందా?

## విశాఖ స్టీల్ ప్రైవేటీకరణకు మా ప్రభుత్వం వ్యతిరేకం

### విశాఖ ఉక్కు ఎప్పటికీ ఆంధ్రుల హక్కు: ఏపి మంత్రి అమర్‌నాథ్



**విజయవాడ,ఏప్రిల్11, ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కని ఏపీ పరిశ్రమలశాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేసారు.ఈ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకునే స్ధితిలో ప్రభుత్వం లేదన్నారు.ఇప్పటికే విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సీఎం జగన్ కేంద్రానికి లేఖలు రాసారన్నారు.ఏపీ అసెంబ్లీ సైతం ఈ అంశంపై తీర్మానం చేసిందన్నారు.మంగళవారం విశాఖ స్టీల్ ప్లాంట్ అంశంపై అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నేతల ఏమీ మాట్లాడుతున్నారో,వారికైనా అవగాహన ఉందా ? అన్నారు.ఆ పార్టీ విశాఖ స్టీల్ ప్రైవేటీకరణకు అనుకూలమో, వ్యతిరేకమో స్పష్టం చేయాలనా న్నారు.ప్రైవేటీకరణకు వ్యతిరేకమైతే బిడ్డింగ్‌లో ఎలా పాల్గొంటారన్నారు.విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సంబంధించి నిబంధనలను అతి క్రమించి విశాఖ ఉక్కు పరిశ్రమ నిర్వహణకు మూలధన సేకరణలో భాగంగా ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ ఈవోఐల్లో ఏలా పాల్గొంటున్నారు.బిఆర్ఎస్ చీప్ ట్రిక్స్ కట్టిపెట్టాలన్నారు.ఏపీలో రాజకీయాలు చేద్దామనుకుంటే చూసి ఊరుకునే స్ధితిలో లేమన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిడ్డింగ్‌లో పాల్గొనే అవకాశం లేదనే విషయంపై బిఆర్ఎస్‌కు అసలు అవగాహన ఉందా?అన్నారు.07ప.ఏడాదిన్నర క్రితమే కేంద్ర ఆర్ధిక మంత్రిత్వ శాఖ మెమోరాండం జారీ చేసిందని తెలిపారు. ప్రైవేటీకరణకు తమ పార్టీ, ప్రభుత్వం తాము వ్యతిరేకమన్నారు.,విశాఖ ఉక్కు ఆంధ్రహక్కుల ఇదే తమ ప్రభుత్వయ నినాదమన్నారు.సీఎం జగన్, మా ప్రభుత్వానికి విశాఖ ఉక్కుకు సంబంధించి తమ విధానాలు తమకున్నాయన్నారు,విశాఖకు మైన్స్ కేటాయింపు అంశం తదితరాలపై తమకు ఒక విధానం ఉందన్నారు.ప్లాంట్ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన విధానాలున్నాయన్నారు.ఈ విషయంలో విపక్షాలు చేస్తున్న విమర్శలు, ప్రభుత్వ విధానాలపై ఆరోపణలు అవగాహన రాహిత్యమన్నారు.

# కెసిఆర్ గుప్పిట్లో వేల ఎకరాలు

≫ చొప్పున చెల్లించాలని హెచ్‌ఎండిఏ నోటీసులు ఇచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో మారుతి సుజుకి కంపెనీ మిగిలిన నాలుగు కోట్లు చెల్లించిందన్నారు. కానీ సదరు కంపెనీ చెల్లించకుండా జాప్యం జరుగుతూ వచ్చిందన్నారు. దీంతో ఐదు ఎకరాలపై కెసిఆర్ కుటుంబం కన్ను పడిందన్నారు. ఆ కంపెనీని బెదిరించి కంపెనీని కైవసం చేసుకుందన్నారు. జగన్నాథరావు కల్వకుంట్ల, రవీందర్‌రావు, గోరుకంటి దేవేందర్‌రావులు 2016 స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ కేసును సుప్రింకోర్టులో ఎందుకు అప్పీల్‌కు వెళ్లలేదన్నారు. అర్హత లేకపోయినా వారికి కట్టబెట్టిన భూమిని వెనక్కి తీసుకునే హక్కు ప్రభుత్వానికి ఉంటుందన్నారు. హైటెక్‌సిటీ సమీపంలో ఉన్న 2017లో గజానికి రూ.37,611కే కట్టపెట్టారని, కానీ అక్కడ గజం ధర రూ.80వేలుగా ఉందన్నారు. 2016లో 33కోట్లకు ఎకరం అమ్మాలని అధికారులు నివేదిక ఇచ్చారన్నారు. కానీ 2017లో స్పెషల్ చీఫ్‌సెక్రటరీ బిఆర్ మీనా ఎకరానికి రూ.39కోట్ల ధర నిర్ణయించారని, కానీ ఎకరానికి రూ.18కోట్లకు యశోదఆసుపత్రికి కట్టబెట్టారన్నారు. రూ.800కోట్ల రూపాయల భూములను రూ.100కోట్లకు హస్తగతం చేసుకున్నారన్నారు. భూములను కొల్లగొ్ట లక్షల కోట్లు సంపాదించారన్నారు. ఆ భూములను అమ్మితే రూ.2500కోట్లు వస్తాయని, ఆ సొమ్ముతో నిరుద్యోగులను ఆదుకోవచ్చునని అన్నారు. బుధవారం అత్యంత కీలకమైన లిక్కర్ కుంభకోణంలో ఉన్న బంధాన్ని బయటపెట్టనున్నట్లు, కెసిఆర్‌ను సామాజిక బహిష్కరణ చేయాల్సి న అవసరం తెలంగాణ సమాజంపై ఉందన్నారు. నేను వాస్తవాలు మాట్లాడితే మంత్రి కెటిఆర్ దబాయించి తప్పించుకోవాలని చూస్తున్నారన్నారు. నా ఆరోపణలపై విచారణ చేయించండి తప్పైతే దేనికైనాసిద్ధం అన్నారు.నగరంలో భవనాల అనుమతులలో నిబంధనలు తుంగలో తొక్కుతున్నారని, భూ ప్రపంచంలో ఎక్కడా ఎకరాలకు లక్ష, లక్షన్నర చదరపు గజానికి అనుమతి ఇవ్వరు. ఎకరాకు ఐదు లక్షల చదరపు గజాలకు అనుమతిస్తున్నారన్నారు. ఇది నగరానికి అత్యంత ప్రమాదకరమని, ఏదైనా అగ్నిప్రమాదం జరిగితే అంతా భూడిదైపోతుందన్నారు. ఐదు అంతస్తులు కట్టాల్సి న బిల్డర్ 16 అంతస్తులుకడుతుంటే మంత్రి కెటిఆర్ ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు.

# ‘ఉక్కు’తో ఆటలా!

≫ అడ్డుకునేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. బైలదిల్లా గనులపై ఆదానీ,కేంద్రంలోని పెద్దల కన్ను పడిందని, ఈ గని బయ్యారానికి 160 కి.మీ. దూరంలోనే ఉందని, వైజాగ్‌కు 600 కిలోమీటర్ల దూరంలో ఉందని, బైలదిల్లాలో నాణ్యమైన ఐరన్ ఓర్ ఉందని కేంద్ర ప్రభుత్వ సంస్థలే తేల్చి చెప్పాయన్నారు. సమీపంలోనే బయ్యారానికి ఐరన్ ఓర్ ఇచ్చేందుకు వీలు కాదని, కానీ అక్కడి నుంచి 1800 కి.మీ. దూరంలోని ముంద్రా(గుజరాత్) తరలించేందుకు మాత్రం ఇప్పుడు సిద్ధమయ్యారని ఆరోపించారు.

ప్రభుత్వ రంగంలోని నవరత్నాలను... మోడీ తన ఇద్దరి ఇష్ట రత్నాలకు కట్టబెట్టే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. నష్టాలను సాకుగా చూపి చౌకగా దోస్తులకు విక్రయించడం ప్రధాని నరేంద్రమోడీ విధానమని ఆరోపించారు. బైలదిల్లా గనులు బయ్యారం,విశాఖకు సమీపంలోనే ఉన్నాయని,బైలదిల్లాలో 1.34 బిలియన్ టన్నుల ఐరన్ ఓర్ లభిస్తుందని,అక్కడి నుంచి బయ్యారానికి 50శాతం పైప్‌లైన్ ఖర్చు భరిస్తామని చెప్పినా కేంద్రం పట్టించుకోలేదని ఆరోపించారు. బయ్యారంలో పరిశ్రమ సాధ్యం(ఫీజుబులిటీ) కాదంటూ తిరస్కరించారని ధ్వజమెత్తారు. ఆ గనులు ఆదానీ చేతుల్లోకి వెళ్తే విశాఖ ఉక్కుకు,తెలంగాణకు నష్టమని వివరించారు. విశాఖ ఉక్కు పరిశ్రమను కావాలనే నష్టాల్లోకి నెట్టారన్న కెటిఆర్... నష్టాలు చూపించి చౌకగా తన మిత్రులకు విక్రయించడం మోదీ విధానమని విమర్శించారు. ప్రధాని ఆదానీ కలిసి తెలుగు రాష్ట్రాల సంపదను కొల్లగొడుతున్నారని నిర్ధిష్టమైన ఆధారాలతో చేస్తున్న ఆ ఆరోపణ తప్పని నిరూపిస్తే.... పరువు నష్టం దావా ఎదుర్కొనేందుకైనా సిద్ధమని కెటిఆర్ సవాల్ విసిరారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని విభజన చట్టంలోనే కేంద్రం స్పష్టం చేసిందని, రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉక్కు పరిశ్రమలు పెడతామని కేంద్రం చెప్పిందని పేర్కొన్నారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని ప్రధానికి ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశామని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తే.. ప్రస్తుతం అమల్లో ఉన్న రిజర్వేషన్లు ఏ విధంగా మాయమైతాయి? తద్వారా లక్షలాది మంది దళిత,గిరిజన,బలహీన వర్గాల పిల్లలకు అన్యాయం ఎలా జరుగుతుందో సిఎంచాలాసార్లు స్పష్టంగాచెప్పారని కెటిఆర్ వివరించారు. సిఎం కెసిఆర్ ప్రభుత్వరంగ సంస్థలకు పెద్దపీటవేసే ప్రయత్నం చేశారని, విద్యుత్‌రంగంలో బిహెచ్‌ఈఎల్‌కు నేరుగా ఆర్డర్లు ఇచ్చారని తెలిపారు. ప్రైవేటు రంగానికి ఆర్డర్లు ఇచ్చే అవకాశం ఉన్నా... ప్రభుత్వ సంస్థను ప్రోత్సహించాలని బిహెచ్‌ఈఎల్‌కు డైరెక్ట్‌గా ఆర్డర్లు ఇచ్చారని పేర్కొన్నారు. రైతు బీమా భారత దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో ప్రవేశపెట్టారని, ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలు ఉన్నప్పటికీ ఎల్ఐసికి పెద్ద పీట వేసి, దాని ద్వారానే రైతు బీమా చేయించిన నాయకుడు కెసిఆర్ అని, ప్రభుత్వ రంగ సంస్థల పట్ల నిబద్ధతను మాటల ద్వారా కాకుండా చేతల ద్వారా చెప్పిన నేత కెసిఆర్ అని పేర్కొన్నారు.

**ఏపీ వైఖరి కాదు... కేంద్రం ఏం చేస్తుందన్నదే ముఖ్యం..**

బైలదిలా స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవాలంటే విశాఖ స్టీల్‌ప్లాంట్ అవసరమని తెలిపారు. విశాఖ ఉక్కు కర్మాగారం బిడ్డింగ్‌లో పాల్గొనే అంశంపై ఆధ్యయనానికి బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ బృందం నివేదిక ఆధారగా బిడ్డింగ్‌లో పాల్గొనడంపై నిర్ణయం తీసుకుంటామన్నారు. రాజకీయాల కోసమే విశాఖ స్టీల్ ప్లాంట్ అంశంపై మాట్లాడుతున్నామనేది అవాస్తవమన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల సంరక్షణ విషయంలో ఏపీ ప్రభుత్వ వైఖరిపై మాకు ఆసక్తి లేదన్నారు. అక్కడి రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుందన్నది కాదు, కేంద్రం ఏం చేస్తుందన్నదే ముఖ్యమన్నారు. రాజకీయాల కోసమే విశాఖ స్టీల్ ప్లాంట్ టేక్ ఓవర్ అనేది అవాస్తవమని స్పష్టం చేశారు.

**నిజాం షుగర్స్ పునరుద్ధరణకు సిద్ధం**

నిజాం చక్కెర పరిశ్రమను పునరుద్దరించేందుకు సిర్పూర్ పేపర్ మిల్లును మళ్లీ తెరిపించేందుకు సిఎం కెసిఆర్ సిద్ధంగా ఉన్నారన్నారు. రైతులు ఒక సహకార సంఘంగా ఏర్పడి నడిపించేందుకు ముందుకు రావాలని సిఎం కోరారని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలు బతికుంటేనే జాతికి మంచి జరుగుతుందని నమ్మే వ్యక్తి కెసిఆర్ అని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సి న అవసరం ఉందని, వాటిని విక్రయిస్తే ఉద్యోగులు నష్టపోతారని యువతకు ఉద్యోగాలు లేకుండా పోతాయని తెలిపారు. తెలుగు రాష్ట్రాలపై మోడీ చేస్తున్న కుట్రను ఎండగడుతామన్నారు.

# వివేకానంద రెడ్డి హత్య కేసు..

## అవినాష్, భాస్కర్ పిటిషన్లపై హైకోర్టులో విచారణ

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో తెలంగాణ హైకోర్టులో కడప ఎంపి అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి, వివే కానంద రెడ్డి వద్ద గతంలో పిఏగా పనిచేసిన కృష్ణా రెడ్డిలు వేరు వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై మంగళవారం విచారణ జరిగింది. ఈ కేసులో సిబిఐ విచారణ అ ప్రూ వర్‌గా మారిన దస్తగిరి వాంగ్మూలం మేరకు సాగుతోందని, ఇది ఎంతమాత్రం సరికాదని వారు తమ పిటిషన్లో కోరడం తెలిసిందే. ఇదే సమయంలో దస్తగిరి బెయి ల్‌ను రద్దు చేయాలని, అతను బయట వుండడం వల్ల అనేక సమస్యలు తలెత్తే వీలుందని భాస్కర్ రెడ్డి, కృష్ణారెడ్డిలు తెలిపారు. ఇక వివేకా హత్య కేసులో ప్రత్యక్ష సా క్షిగా వున్న రంగన్న వాంగ్మూలాన్ని సిబిఐ పరిగణలోకి తీసుకోలేదని, ఇది కూడా సరికాదని వారు తమ పిటిషన్లలో కోరగా దీనిపైనా విచారణ జరిగింది. మరోవైపు ఈ కేసులో సునీల్ యాదవ్ తల్లిని వివేకానంద రెడ్డి లైంగికంగా వేధించారని, అందుకే సునీల్ యాదవ్ వివేకాను హత్య చేశాడని భాస్కర్ రెడ్డి తన పిటిషన్‌లో తెలిపారు. వెల్లడించారు. దీనిపై విచారించిన హైకోర్టు తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది.



మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర సైనిక బోర్డు సమావేశంలో పాల్గొన్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

## వారం - వర్జ్యం

12-4-2023 బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తి రేవతి
సప్తమి రా.02-36; మూల ఉ.11-08
వర్జ్యం ఉ.09-36 ల 11-08
తిరిగి వర్జ్యం రా.08-09 ల 09-39
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**వృషభం:** చర్చలు ఫలిస్తాయి. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**మిథునం:** ఉద్యోగంలో ప్రతికూలతలు ఉంటాయి. సహనంతో ఉండండి.

**కర్కాటకం:** ఆరోగ్య సమస్యలుంటాయి. విలువైన వస్తువుల పట్ల జాగ్రత్త.

**సింహం:** భోజన సౌఖ్యం. ఆరోగ్యం బాగుంటుంది. ధన లాభం.

**కన్య:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. ఆత్మీయులను కలుసుకుంటారు.

**తుల:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. రుణాలు లభిస్తాయి.

**వృశ్చికం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. ప్రశంసలు లభిస్తాయి.

**ధనస్సు:** సంతోషంగా గడుస్తుంది. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**మకరం:** విద్యార్థులకు విజయం. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

**కుంభం:** ప్రశాంతంగా గడుస్తుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**మీనం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. వ్యాపారులకు ఆశాజనకంగా ఉంటుంది.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# 58కి కుదింపు

≫ ఇందుకు సంబంధించిన ఏరాటాను ఇంటర్ విద్య కమిషనర్ జారీ చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, టైమ్‌స్కేల్ ఉద్యోగులకు పదవీ విరమణ వయస్సును 61 సంవత్సరాలకు పెంచాలని కోరుతూ ఈ ఏడాది జనవరిలో ఇంటర్ విద్య కమిషనర్ ప్రభుత్వానికి సిఫారసు చేయగా.. అందుకు ప్రభుత్వం అంగీకరించింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా 58 సంవత్సరాలు నిండి రిటైర్ అయిన వారిలో సుమారు 70 నుంచి 80 మంది తిరిగి విధుల్లోకి వచ్చారు. కానీ ఇప్పుడేమైందో ఏమో.. కాంట్రాక్ట్ లెక్చరర్లు, టైమ్‌స్కేల్ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును ప్రభుత్వ ఆదేశాల మేరకు 61 సంవత్సరాల నుంచి 58 సంవత్సరాలకు తగ్గిస్తున్నట్టు ఇంటర్ విద్య కమిషనర్ ఏరాటాను జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 3500 మంది కాంట్రాక్ట్ లెక్చరర్లు ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్నారు.

మా జీవితాలతో ఆడుకోవద్దు: కొప్పిశెట్టి సురేష్

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేస్తామని చెబుతూ వచ్చిన సర్కార్ రెగ్యులరైజ్ చేయకుండా తమ జీవితాలతో ఆడుకుంటోందని తెలంగాణ గవర్నమెంట్ కాలేజెస్ కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్(475) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ మండిపడ్డారు. తమను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ లెక్చరర్ల పదవీ కాలం 61 సంవత్సరాలకు పెంచి.. తిరిగి 58 సంవత్సరాలకు తగ్గిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం అన్యాయమన్నారు. ప్రభుత్వం ఫిబ్రవరి 6న అసెంబ్లీలో ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 61 సంవత్సరాల పదవీ విరమణ వయస్సును కొనసాగించాలన్నారు. 61 సంవత్సరాల నుంచి 58 సంవత్సరాలకు తగ్గించడం వెనుక ప్రభుత్వం కొంతమంది కుట్రదారుల ప్రభావానికి ప్రభుత్వం లోనైనట్టు తెలుస్తోందని విమర్శించారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:11/04/23

DAY - SINGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 786132
2nd Prize Rs.7000/- 97335
3rd Prize Rs.3500/-
02248 08106 10343 16354 45719
63754 68253 72473 74323 77318
4th Prize Rs.200/-
0362 0605 0733 1558 4600 5629 6144
6714 8695 9844
5th Prize Rs.100/-
1147 1418 2378 2431 2828 3258 3993
6530 6566 8844
6th Prize Rs.50/-
0077 1335 2965 4769 6711 8041 9465
0223 1386 3044 4863 6827 8083 9493
0318 1432 3173 5168 6831 8191 9594
0351 1705 3210 5448 6864 8219 9683
0375 1755 3665 5469 6921 8221 9711
0415 1828 3766 5608 6991 8563 9730
0588 1837 3887 6009 7032 8615 9747
0745 2144 4278 6153 7105 8692 9825
0772 2262 4313 6221 7145 9068 9832
0811 2291 4389 6375 7523 9131 9877
0961 2308 4399 6429 7559 9234
0982 2449 4471 6489 7636 9257
1088 2590 4537 6573 7726 9291
1149 2705 4546 6594 7752 9394
1275 2884 4615 6694 7822 9419

DAY - KUIL SERIES Dr No:182
1st Prize Rs.100000/- 227584
2nd Prize Rs.7000/- 04241
3rd Prize Rs.3500/-
09551 11567 14612 19495 40834
44909 54325 67913 72464 75435
4th Prize Rs.200/-
0242 1152 3405 4154 4938 5704 5973
8515 9646 9874
5th Prize Rs.100/-
0396 1851 1942 2563 3693 5243 5978
6391 9329 9442
6th Prize Rs.50/-
0007 1523 3357 5165 6234 7494 9117
0106 1530 3414 5307 6236 7515 9149
0195 1584 3745 5382 6284 7995 9289
0231 1620 3960 5448 6508 8032 9392
0258 2058 3970 5558 6579 8107 9457
0450 2092 3990 5728 6741 8304 9669
0452 2202 4035 5756 6785 8327 9703
0682 2417 4063 5835 6864 8554 9717
0811 2507 4102 5838 6866 8707 9753
0891 2811 4149 5844 6897 8734 9788
0907 2870 4442 5853 6921 8741
0971 2917 4493 5874 6946 9078
1179 2996 4539 6069 6990 9097
1259 3209 4695 6076 7158 9104
1283 3355 4733 6131 7223 9112

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:11/04/23

DAY - ROSA SERIES Dr No:182
1st Prize Rs.100000/- 916647
2nd Prize Rs.7000/- 82886
3rd Prize Rs.3500/-
19801 35238 36096 38417 43530
49670 53069 97916 98113 99835
4th Prize Rs.200/-
0984 1387 2665 3039 5802 5890 6703
6841 8400 9183
5th Prize Rs.100/-
0199 0405 1313 2941 4661 4922 5475
6123 7245 9638
6th Prize Rs.50/-
0017 1276 3009 4206 5940 7194 9260
0063 1300 3028 4342 6010 7447 9406
0119 1500 3094 4447 6154 7690 9463
0160 1509 3098 4680 6350 8058 9592
0208 1531 3216 4743 6352 8093 9598
0241 1656 3431 4759 6457 8200 9658
0292 1659 3461 5222 6503 8204 9714
0320 1797 3510 5241 6545 8252 9826
0402 1986 3578 5272 6631 8497 9892
0645 2068 3622 5334 6837 8934 9971
0717 2253 3659 5404 6851 9002
0992 2347 3762 5778 6957 9119
1020 2649 4033 5798 7072 9121
1055 2658 4166 5840 7146 9158
1060 2829 4204 5918 7186 9163

DAY - DEAR SERIES Dr No:182
1st Prize Rs.100000/- 273169
2nd Prize Rs.7000/- 08242
3rd Prize Rs.3500/-
01327 24096 44350 62367 63590
67317 71729 72858 87821 98780
4th Prize Rs.200/-
2743 2771 2930 3440 5561 7116 7262
8943 9570 9897
5th Prize Rs.100/-
1279 1665 2786 3905 6457 7037 8140
8388 8576 9938
6th Prize Rs.50/-
0081 1739 3002 4095 6346 7652 9260
0230 1823 3037 4208 6520 7673 9362
0749 1888 3086 4280 6544 7675 9563
0795 2026 3312 4398 6598 7758 9564
0888 2399 3528 4418 6968 7850 9614
0891 2421 3645 4459 7014 7875 9639
0936 2430 3719 4673 7047 8325 9657
1069 2440 3762 4811 7293 8391 9670
1257 2457 3780 4848 7334 8691 9822
1357 2480 3810 5170 7366 8861 9999
1399 2601 3821 5255 7368 8875
1475 2610 3839 5466 7440 8890
1501 2736 3840 5514 7578 8911
1588 2748 3862 5672 7628 8961
1596 2862 4004 6325 7644 9161

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:11/04/23

DAY - THANGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 489838
2nd Prize Rs.7000/- 29766
3rd Prize Rs.3500/-
12850 27670 50297 67971 81507
81970 89223 90304 90694 95889
4th Prize Rs.200/-
0090 0361 1547 1729 2734 3807 4273
4934 7503 8313
5th Prize Rs.100/-
1166 2079 4752 5368 6064 6122 6732
6741 7927 9509
6th Prize Rs.50/-
0164 1284 3365 4807 5917 7102 9289
0175 1571 3425 4833 6004 7108 9389
0200 1736 3469 4925 6081 7179 9423
0309 1814 3540 4948 6176 7196 9518
0425 1919 3729 4996 6296 7298 9525
0549 1991 3862 5013 6394 7484 9615
0692 2049 3898 5084 6486 7815 9909
0748 2269 4180 5248 6507 8214 9936
0767 2503 4292 5421 6534 8302 9977
0780 2745 4303 5502 6608 8422 9997
0802 2777 4307 5568 6613 8548
0933 3226 4329 5583 6743 8664
1031 3285 4385 5634 6794 8812
1064 3292 4510 5751 6973 9063
1188 3305 4721 5752 6974 9103

DAY - VAIRAM SERIES Dr No:41
1st Prize Rs.50000/- 558723
2nd Prize Rs.7000/- 83070
3rd Prize Rs.3500/-
19116 28115 34839 35594 36626
83069 85500 87249 87519 89106
4th Prize Rs.200/-
0765 1288 2262 2886 5128 6406 6891
6917 8469 9128
5th Prize Rs.100/-
2040 2192 2936 3472 3998 4210 5107
5219 8857 9421
6th Prize Rs.50/-
0151 1466 2842 4012 5283 7444 9019
0153 1494 2854 4046 5498 7533 9086
0605 1569 2903 4262 5797 7646 9129
0743 1628 2985 4263 6057 7833 9168
0770 1752 2987 4271 6097 8029 9369
0780 1844 3057 4282 6323 8228 9442
0990 1861 3153 4586 6383 8254 9647
1018 1896 3204 4587 6418 8269 9661
1198 1903 3312 4735 6448 8411 9868
1262 1912 3344 4763 6566 8435 9929
1316 2287 3536 4827 6606 8685
1357 2394 3662 4935 6661 8791
1410 2428 3920 4980 6851 8849
1439 2439 3931 5083 7018 8921
1450 2566 3932 5266 7149 8930

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:11/04/23

DAY - NALLANERAM SERIES Dr No:182
1st Prize Rs.50000/- 326346
2nd Prize Rs.7000/- 73473
3rd Prize Rs.3500/-
03072 24799 39273 42739 55811
59685 61030 69534 94207 96533
4th Prize Rs.200/-
1629 2650 2806 3389 6320 7060 7836
8376 8670 8703
5th Prize Rs.100/-
0055 0602 2055 2994 3887 4249 4720
5196 9079 9641
6th Prize Rs.50/-
0015 1378 2619 3811 5992 7759 9216
0039 1620 2621 3980 6073 7787 9241
0195 1653 2748 4061 6130 7802 9435
0383 1739 2832 4070 6142 7953 9628
0488 1839 2974 4341 6257 8057 9689
0492 1859 3176 4383 6389 8075 9696
0541 1888 3192 4727 6586 8322 9764
0611 1990 3276 4902 6730 8356 9830
0748 2002 3299 5053 6828 8620 9858
0782 2219 3368 5164 6829 8676 9960
0844 2337 3402 5226 6885 8679
1058 2470 3433 5428 7013 8741
1150 2500 3508 5501 7103 8962
1252 2600 3593 5895 7377 9040
1359 2614 3665 5901 7419 9142

DAY - MANI SERIES Dr No:41
1st Prize Rs.50000/- 781599
2nd Prize Rs.7000/- 50861
3rd Prize Rs.3500/-
11743 21656 30323 32104 73399
76163 77196 82894 95149 98034
4th Prize Rs.200/-
0849 4093 4840 5558 5865 5950 6456
8348 8451 9786
5th Prize Rs.100/-
1146 1317 2739 4090 5290 5455 8422
8651 9470 9780
6th Prize Rs.50/-
0014 1766 3451 5089 6325 7303 8959
0107 1796 3692 5175 6333 7447 9084
0115 1832 3994 5255 6387 7819 9228
0220 1861 4013 5426 6443 7951 9232
0512 1872 4040 5493 6577 7973 9321
0558 2148 4353 5565 6662 8032 9599
0600 2171 4365 5592 6687 8220 9771
0687 2958 4397 5604 6818 8226 9819
1103 3052 4421 5622 6861 8299 9950
1257 3058 4630 5859 6921 8418 9975
1380 3143 4666 6128 6989 8557
1447 3272 4686 6140 6991 8561
1463 3359 4812 6209 7049 8822
1630 3364 4827 6272 7200 8843
1640 3393 4898 6289 7279 8885

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:11/04/23

DAY - KUMARAN SERIES Dr No:182
1st Prize Rs.50000/- 452162
2nd Prize Rs.7000/- 43462
3rd Prize Rs.3500/-
08916 21639 23157 43560 46567
58075 59939 62493 73773 75251
4th Prize Rs.200/-
0009 0119 1920 2935 5226 5496 6684
7868 8116 9979
5th Prize Rs.100/-
1792 1884 2533 2581 3286 4542 4589
8377 8654 9272
6th Prize Rs.50/-
0090 1474 3022 4540 6206 7428 9282
0356 1536 3059 4581 6231 7656 9396
0381 1617 3218 4669 6275 7806 9456
0520 1694 3287 4740 6311 7847 9577
0621 1906 3421 5011 6316 7877 9765
0666 2034 3464 5043 6328 8110 9766
0720 2169 3625 5183 6500 8162 9819
0788 2327 3754 5276 6542 8506 9978
0812 2336 3794 5398 6586 8632 9981
0894 2711 3888 5516 6661 8637 9984
0949 2735 4176 5824 6835 8671
1093 2792 4238 5899 6965 8796
1168 2821 4435 5949 7066 8815
1287 2951 4511 6007 7246 8828
1357 2993 4517 6031 7295 9230

DAY - VISHNU SERIES Dr No:182
1st Prize Rs.50000/- 642908
2nd Prize Rs.7000/- 34742
3rd Prize Rs.3500/-
12735 20136 28404 45136 53161
56641 58974 86583 88934 95500
4th Prize Rs.200/-
0596 1349 1537 1874 3530 3869 4558
4694 6988 9835
5th Prize Rs.100/-
1919 2240 2669 3189 3482 5739 6687
6772 7327 9853
6th Prize Rs.50/-
0040 1271 2797 4720 6216 7749 9086
0125 1492 2820 4847 6582 7766 9194
0210 1535 2848 4961 6585 7841 9400
0232 1881 3360 5061 6782 7845 9457
0299 1900 3407 5288 6813 8061 9526
0391 2044 3435 5330 6865 8088 9599
0481 2145 3930 5353 6903 8103 9653
0520 2147 4065 5354 7090 8111 9715
0590 2283 4071 5423 7094 8201 9722
0634 2316 4204 5428 7135 8235 9971
0690 2433 4276 5475 7371 8315
0805 2596 4354 5572 7407 8618
0969 2656 4460 5784 7493 8625
0978 2668 4499 5884 7510 8661
1210 2792 4500 5945 7631 8971

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:11/04/23

SWARNALAXMI SERIES Dr No:182
1st Prize Rs.50000/- 351237
2nd Prize Rs.7000/- 84524
3rd Prize Rs.3500/-
16126 16649 27241 27785 38407
49441 51731 62505 73846 95428
4th Prize Rs.200/-
0959 1316 1362 1756 2357 4741 6911
7438 8598 8852
5th Prize Rs.100/-
3607 3891 4652 6813 6952 7459 8067
8168 8476 9845
6th Prize Rs.50/-
0107 1660 3161 4170 5411 7360 9143
0240 1732 3297 4227 5503 7474 9147
0270 2072 3351 4237 5677 7510 9160
0325 2137 3356 4376 5703 7714 9344
0366 2199 3402 4486 6065 7960 9402
0391 2255 3430 4492 6386 7974 9447
0703 2327 3480 4637 6415 8220 9545
0751 2503 3565 4715 6551 8288 9761
0999 2509 3596 4747 6581 8332 9843
1144 2589 3726 4752 6750 8604 9996
1158 2625 3930 4866 6808 8627
1221 2737 4016 5018 6998 8636
1250 2852 4089 5055 7003 8809
1397 2918 4109 5146 7037 8871
1603 3153 4152 5214 7078 8907

DAY - LION SERIES Dr No:41
1st Prize Rs.50000/- 237994
2nd Prize Rs.7000/- 61499
3rd Prize Rs.3500/-
15217 26303 37512 48457 48574
59648 61912 72986 83435 94111
4th Prize Rs.200/-
0469 1165 1703 2169 2390 4581 4994
7323 9611 9932
5th Prize Rs.100/-
1768 2146 3181 3911 5093 5500 6023
6270 8089 9786
6th Prize Rs.50/-
0032 2009 3794 5355 6560 7794 9349
0295 2243 3899 5463 6678 8042 9551
0375 2261 3987 5567 6795 8064 9565
0470 2591 4143 5576 6906 8109 9582
0481 2663 4297 5683 6920 8150 9584
0567 2699 4310 5799 6955 8364 9680
0644 2885 4402 5844 7148 8586 9716
0784 2898 4553 5923 7179 8597 9937
0806 3008 4559 5924 7396 8601 9997
0946 3327 4772 6123 7438 8721 9998
0958 3356 4783 6227 7471 8797
1129 3505 4975 6415 7484 8931
1368 3514 5078 6494 7566 8956
1407 3612 5101 6495 7583 8995
1963 3627 5326 6525 7715 9026



రాష్ట్రపతి నిలయంలో మంగళవారం రాష్ట్రపతి ద్రౌపదిముర్మును భేటీ అయిన ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

# బిసిలకు న్యాయం జరిగేలా జోక్యం చేసుకోండి

## రాష్ట్రపతి ద్రౌపదిముర్మును ఎంపి. ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, ఏప్రిల్ 11,ప్రభాతవార్త:** 75సంవత్సరాలుగా దేశంలో 56శాతం జనాభా గల బిసిలకు విద్యాఉద్యోగ, ఆర్థిక రాజకీయ రంగాల్లో సమాన వాటా ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేస్తున్నారని బిసిలకు న్యాయం చేయడానికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 340 ప్రకారం జోక్యం చేసుకోవాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్మును బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలోని రాష్ట్రపతి నిలయంలో తన ప్రతినిధి బృందంతో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ 75 సంవత్సరాలుగా బిసిలకు ఏరంగంనూ జనాభా దామాషా ప్రకారం వాటా ఇవ్వలేదని విద్యా,రాజకీయ ఆర్థిక, ఆసమాజిక రంగాల్లో కనీస ప్రాతినిధ్యం లభించలేదన్నారు. భారతదేశం ప్రజాస్వామ్య దేశం కాబట్టి అన్ని కులాలకు, సామజిక వర్గాలకు వారివారి జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెట్టి వారికి రావాల్సిన వాటాను వారికి ఇవ్వాలని అప్పుడే దేశంలో సమైక్యతా ,సమగ్రత శాంతి ఉంటుందన్నారు. అందుకోసం బిసిల జనాభా అనుగుణంగా అధ్యయనం చేసి రాజ్యాంగబద్ధమైన హక్కులు -వాటా కల్పించాల్సిన సమయం ఆసన్నమైందని అందుకే తమ డిమాండ్లను రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్ళామని తెలిపారు. అలాగే త్వరలో చేపట్టబోయే జనగణనలో కులగణన , పార్లమెంట్‌లో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరగా రాష్ట్రపతి సానుకూలంగా స్పందించినట్లు కృష్ణయ్య పేర్కొన్నారు.ఈప్రతినిధి బృందంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ,లాల్‌కృష్ణ, భూపేష్‌సాగర్, రాము, నీల వెంకటేష్, జర్రిపోతుల పరుషరామ్ తదితరులు ఉన్నారు.

# రియల్‌ఎస్టేట్ వ్యాపారి దారుణ హత్య

## భూతగాదాలే కారణం



లక్ష్మీకాంతరావు (ఫొటో)

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గద్దె రాగడిలో మంచిర్యాలకు చెందిన రియల్ వ్యాపారి నడిపెల్లి లక్ష్మీకాంతరావు (60) అనే వ్యక్తిని పలువురు గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారని పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే 2019లో కూనారపు మల్లేష్ క్యాతనపల్లి శివారులో ప్లాట్‌ను మృతునికి అమ్మాడు. ఇదే ప్లాటని కూనారపు మల్లేష్ వేరే వ్యక్తులకు అమ్మాడు. ఈ విషయంలో కూనారపు మల్లేష్, మృతునికి గొడవలు జరుగుతున్నాయి. భూవివాదం విషయంలో కూనారపు మల్లేష్, ఇంకా కొంత మంది హత్య చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే నడిపెల్లి లక్ష్మీకాంతరావుకి అప్పుడప్పుడు డ్రైవర్‌గా పనిచేసే మామిడి శ్రీనివాస్ ఈ రోజు నడిపెల్లి లక్ష్మీకాంతరావు ఇంటికి వచ్చి, మృతుడు ఎక్కడ ఉన్నాడు అని భార్యను అడగగా, క్యాతనపల్లిలోని ప్లాట్ వద్దకి వెళ్లాడు అని చెప్పింది. ఆ తర్వాతనే మృతుడిపై దాడి జరిగింది. కావున అతనిపైన కూడా అనుమానం ఉందన్నారు. సంఘటన స్థలాన్ని డీసీపీ, ఏసీపీ, సిఐ పరిశీలించారు. రామకృష్ణాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యుత్ కార్మికులకు 35 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలి

## 17 నుంచి చేపట్టే సమ్మెను నివారించాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులకు తక్షణమే పీఆర్‌సీని అమలు చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. పీఆర్‌సీ ఫిట్‌మెంట్ ఇవ్వడం ఆలస్యం అవుతుందని నాలుగు సంవత్సరాలకు 35 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాల్సి ఉండగా.. 6 శాతం మాత్రమే ఇస్తామనడం అన్యాయమన్నారు. 2018లో పీఆర్‌సీ ఫిట్‌మెంట్ 35 శాతం ఇచ్చారని.. గతంలో మాదిరిగానే ఈ సారి కూడా 35 శాతం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సంస్థల్లో 70వేలకు పైగా ఉన్నటువంటి కార్మికులకు, ఉద్యోగులకు, ఇంజనీర్లకు, ఆర్టిజెన్స్‌కు మరియు రిటైర్డ్ ఉద్యోగులకు ఏప్రిల్ 2022 నుంచి అమలు చేయవలసిన పీఆర్‌సీని వెంటనే అమలు చేయడం వలన 3 లక్షల కుటుంబాలకు న్యాయం జరుగుతుందన్నారు. టీఎస్ జెన్‌కోలో కారుణ్య నియామకాలు ఇవ్వాలన్నారు. ఆర్టిజన్స్ యొక్క పర్సనల్ పేను బేసిక్ పేలో కలిపి ఫిట్‌మెంట్ ఇవ్వాలన్నారు. ఈ నెల 17 నుంచి విద్యుత్ కార్మికులు చేపట్టే సమ్మెను చర్చలు జరిపి నివారించాలని ప్రభుత్వాన్ని సాంబశివరావు డిమాండ్ చేశారు.

జాతీయ హోదా రద్దు అవివేక చర్య

వందేళ్ల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ)కి భారత ఎన్నికల కమిషన్ జాతీయ హోదాను ఉపసంహరించడం అవివేక చర్య అని కూనంనేని సాంబశివరావు విమర్శించారు. ఈ సమయంలో జాతీయ హోదాను ఉపసంహరించడం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. జాతీయ హోదా గుర్తింపుకు సంబంధించిన నిబంధనలే తప్పుగా ఉన్నాయన్నారు. దీనిని తాము సవాలు చేస్తామని కూనంనేని ప్రకటించారు.

# మోడీ, కెసిఆర్ తోడు దొంగలు

- దేశాన్ని మోడీ అమ్ముతుంటే రాష్ట్రాన్ని కేసిఆర్ అమ్ముతుండు
- కెసిఆర్ అవినీతిపై విచారణకు ఎందుకు ఆదేశించరు?
- పిఎంను ప్రశ్నించిన సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** మంచిర్యాల జిల్లా పాదయాత్రలో భాగంగా ఈరోజు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరితో కలిసి విలేకరులతో మాట్లాడారు ఈ నెల 14న శుక్రవారం రోజున మంచిర్యాలలో భారీ బహిరంగ సభ ఉంటుందని దీనికి ముఖ్యఅతిథిగా ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరవుతారని ఆయన తెలిపారు. ప్రధాని మోడీ సిఎం కేసిఆర్ ఇద్దరూ తోడు దొంగలేనని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క విమర్శించారు. క్రోని క్యాపిటలిస్టులకు దేశాన్ని కేసిర్ ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముతున్నాడని ధ్వజమెత్తారు. రాష్ట్ర పునర్విభజన హామీల ఊసే ఎత్తకుండా ప్రధాని మోడీ హైదరాబాద్ వచ్చి రాజకీయ ప్రసంగం చేసి వెళ్లడం వల్ల ఎవరికి ప్రయోజనం కలిగిందని ప్రశ్నించారు. తెలంగాణలో కేసిఆర్ కుటుంబ పాలన అత్యంత అవినీతిలో మునిగిందని మాట్లాడిన ప్రధాని మోడి ఎందుకు విచారణ ఆదేశించలేదని నిలదీశారు. "నువ్వు కొట్టినట్టు చేయ్ నేను ఏడ్చినట్టు చేస్తా" అని బిజేపి, బిఆర్ఎస్ పాలకులు కలిసి డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. కోల్ ఇండియా సంస్థ ఏర్పాటు చేసి బొగ్గు గనులను స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీ జాతీయ చేస్తే ప్రధాని మోడీ, సిఎం కేసిఆర్‌లు ప్రవైటీకరణ చేసి అమ్ముతున్నారని విక్రమార్క మండిపడ్డారు.

బిజేపి, బిఆర్ఎస్ పాలకులు ఇద్దరు కలిసే కావాలని సింగరేని ఆస్తులు ప్రవైటన పరం చేస్తున్నారని తెలిపారు. పార్లమెంట్లఓ బిజేపి తీసుకువచ్చిన ఎంఎండిఆర్(బొగ్గు గనుల ప్రవైటీకరణ) బిల్లుకు బిఆర్ఎస్ ఎంపీలు అనుకూలంగా ఓట్లు వేసి ఇప్పుడు రాజకీయ లబ్ది కోసం నిరసనలు చేయడం హాస్యస్పదంగా ఉందని పేర్కొన్నారు. బొగ్గు గనులను దేశ సంపదగా గుర్తించిన స్వర్గీయ ప్రధాని నెహ్రూ, ఇందిరా ఆలోచనలకు అనుగుణంగా కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రైవేటన వ్యక్తుల నుంచి బొగ్గు గనులను తిరిగి తీసుకొని ప్రజలకు అప్పగిస్తామని వెల్లడించారు. సీఎం కేసిఆర్ మాయలో పడి ఎవరు కూడా బొగ్గు గనులను తీసుకోవద్దని సూచించారు. రాష్ట్రంలో ఇప్పటికే హౌసింగ్ బోరున సంబంధించిన భూములు దిల్ సంస్థ కేటాయించిన భూములు సిఎం కేసిఆర్ విక్రమానికి పెట్టాడని వివరించారు. అదేవిధంగా ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన అసైన్డ్ మాన్యాల భూములను బలవంతగా తిరిగి గుంజుకొని వాటిల్లో ప్లాటు చేసి అమ్ముతున్నారని మండిపడ్డారు. కేసిఆర్ ఇలాగే వదిలేస్తే భూములు, సింగరేణితో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని కూడా అమ్ముతాడని ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వానికి పాలించడానికి మాత్రమే ప్రజలు ఓట్లు వేశారని, ఆస్తులు అమ్మడానికి కాదని చురకలు వేశారు. టీఎస్పీఎస్సిలో మాత్రమే ప్రశ్నపత్రాలు లీకేజీ కాలేదని సింగరేణిలో రిక్రూట్ చేసిన క్లరికల్ పోస్టుల్లో కూడా పేపర్ లీకేజిలు చేసే వారికి అనుకూలంగా ఉన్నవారికు ఉద్యోగాలు ఇచ్చారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థుల పట్ల చిత్తశుద్ది ఉంటే టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేసి భారత రాష్ట్రపతికి సిఫారసు చేసి ఉండువారన్నారు. ప్రజల ఆస్తులను, సంపదను లూటీ చేయడానికి బిజేపి, బిఆర్ఎస్ పాలకులు దొంగ ఆనటకాలు ఆడుతూ ప్రజలను దారి మళ్లిస్తున్నారని వివరించారు.

### కెసిఆర్‌కు ఇంత డబ్బు ఎక్కడిది?

దేశంలోని అన్ని పార్లమెంటు స్థానాలలో పోటీ చేసే విపక్ష అభ్యర్థుల ఎన్నికలకు అయ్యే ఖర్చు తానే పెడతానని చెప్పిన కేసిఆర్‌కు ఇంత డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించారు. తెలంగ్రాణ ఉద్యమ సమయంలో కేవలం తనకు ఇల్లు తప్ప మరే ఆస్తులు లేవని చెప్పిన కేసిఆర్‌కు పార్లమెంటు ఎన్నికలకు ఖర్చు చేసేంత డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందని నిలదీశారు. 9సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కేసిఆర్ తెలంగాణ వనరులు సంపదను దోపిడి చేసి పోగేసిన డబ్బును ఎన్నికల కోసం ఖర్చు పెట్టడానికి సిద్ధమయ్యాడని అన్నారు. తాను పాదయాత్ర చేసిన ఏ గ్రామంలో కూడా మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని, తెలంగాణలో మిషన్ భగీరథ స్కీం అతిపెద్ద స్కామ్‌గా మారిందని ఆరోపించారు.



మీడియాతో మాట్లాడుతున్న సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

### ఆదిలాబాద్ అభివృద్ధికి అడుడ్డపడిన సిఎం

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సస్యశ్యామలం కాకుండా పదివేల కోట్లు ఖర్చుతో చేపట్టిన ప్రాణహిత చేవెళ్ళ ప్రాజెక్టుకు అడ్డుపడ్డ అతిపెద్ద ద్రోహి కేసిఆర్ అని మండిపడ్డారు. ప్రాణహితను చంపేసి రీ డిజైన్ పేరిట కాళేశ్వరం ప్రాజెక్టును కట్టి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వేల ఎకరాల ముంపునకు సిఎం కేసిఆర్ కారణమయ్యారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కాళేశ్వరం అవినీతిపై సమగ్ర విచారణ జరిపిస్తామన్నారు. కాళేశ్వరం బ్యాక్ వాటర్‌తో ముంపున గురవుతున్న ప్రాంతాల్లో రిటైనింట్ వాల్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా అందరికి రూల్ ఆఫ్ ఆర్డర్ ప్రకారం రిజర్వేషన్స్ ఇస్తామని ప్రకటించారు. తాతా, నానమ్మ, తండ్రి ప్రధానులైన సొంత ఇల్లు లేనటువంటి నిజాయితీకి నిలువుటద్దం లాంటి రాహుల్‌గాంధీ కుటుంబం ఆ దేశానికి కావాల. దేశ సంపదను దోపిడిని చేస్తున్న మోడీ, కేసిఆర్ లాంటి వాళ్ల కావాలా. ప్రజలే ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. సొంత ఆస్తులను దేశానికి అంకితం చేసిన గాంధీ కుటుంబమే ఈ దేశానికి మార్గదర్శకమన్నారు. మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సుమారు లక్ష మందితో నిర్వహించే ఈ భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా ఏఐసిసి అధ్యక్షులు శ్రీ మల్లికార్జున ఖర్గే, తెలంగాణ ఇంచార్జ్ మాణిక్రావు ఠాక్రే, పాల్గొంటారని వెల్లడించారు. పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పార్లమెంటన సభ్యులు, శాసనసభ్యులు శాసన మండలి సభ్యులు, మాజీపీసీసీ అధ్యక్షులు పిసిసి కార్యవర్గ సభ్యులు ఈ బహిరంగ సభకు హాజరవుతారని తెలిపారు.

# బడుగు వర్గాలకు జ్యోతిరావుపూలే సేవలు ఎనలేనివి

## మాజీ ఎంపి. వి.హానుమంతరావు



పూలే విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్ తదితరులు

**హైదరాబాద్, ఏప్రిల్ 11,ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిరావు పూలే బడుగు బలహీనవర్గాలకు చేసిన సేవలను ఎనలేనివని కాంగ్రేస్ నేత మాజీ ఎంపి వి.హానుమంతరావు అన్నారు. ఈమేరకు మంగళవారం మహాత్మా జ్యోతి రావుపూలే 197వ జయంతి సందర్భంగా అంబర్‌పేట్ అలీకేఫ్ చౌరస్తాలో గల పూలే విగ్రహానికి పూల మాలవేసి నివాళ్లు అర్పించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావుపూలే 18వ శతాబ్దంలోనే చదువు ఎంతో ముఖ్యమని గ్రహించి బడుగు, బలహీన వర్గాల అందరు కూడా చదవుకోవాలని తద్వారా వాళ్ల జీవితంలో ఉన్నత శిఖరాలను ఎదగాలని కృషి చేశాడన్నారు. జ్యోతిరావు పూలే భార్య సావిత్రీబాయి పూలే కూడా ,స్త్రీలకు కూడా చదువు ఎంతో ముఖ్యమని ఇంటింటికి వెళ్లి చదువు చెప్పిందన్నారు. బడుగు ,బలహీనవర్గాల ప్రజలకు న్యాయం చేకూరాలని వారిద్దరూ కృషి చేశారన్నారు. వారి కృషిని మనం ఎప్పుడు కూడా గుర్తుపెట్టుకోవాలని హానుమంతరావు అన్నారు.ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పి.జ్ఞానేశ్వర్‌గౌడ్, ఆర్.లక్ష్మణ్‌యాదవ్, బొల్లుకిషన్, పి.సి.సి కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, పి.రామ్మోహన్‌రావు, అభిజిత్ యాదవ్, సద్గురు ,వారి తిలక్ సింగ్, షేక్ జమీర్, మహ్మద్ ఫరీద్, శ్రీనివాస్‌రెడ్డి, కోటం అనిల్, ఆర్.సుధాకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రూ.60వేల లంచం తీసుకుంటూ

# ఎసిబికి చిక్కిన అవినీతి సబ్‌రిజిస్ట్రార్



పట్టుబడిన పెద్దపల్లి సబ్ రిజిస్ట్రార్ దేవనగిరి నిర్మల

**పెద్దపల్లి జిల్లా బ్యూరో/పెద్దపల్లి, ప్రభాతవార్త:** పార్టిషియన్ రిజిస్ట్రేషన్ విషయంలో 60వేల రూపాయల లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) అధికారుల వలకు పెద్దపల్లి సబ్ రిజిస్ట్రార్ దేవనగిరి నిర్మల చిక్కారు. జిల్లా కేంద్రానికి చెందిన పూదరి శ్రీనివాస్ పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌కు చెందిన 1109/1 సర్వే నెంబర్‌లో గల 1724 స్వేర్ యార్డ్స్ భూమిని ఆరుగురికి పార్టిషయన్ రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు పెద్దపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంకు వచ్చారు. రిజిస్ట్రేషన్ విషయంలో సబ్ రిజిస్ట్రార్ దేవనగిరి నిర్మలను సంప్రదించగా, సదరు భూమి కోర్టులో ఉందని ఆయు దాట వేశారు. దీంతో యాజమాని శ్రీనివాస్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వు కాపీలను అందజేసినప్పటికీ అతని వద్ద నుంచి సబ్ రిజిస్ట్రార్ 60వేల రూపాయల లంచం డిమాండ్ చేశారు. దీంతో శ్రీనివాస్ డాక్యుమెంట్ రైటర్ అనుదీప్‌ను కలిసి ఈ విషయాన్ని వివరించాడు. తన భూమి రిజిస్ట్రేషన్ చేయించాలని కోరగా, అనుదీప్ గత పది రోజుల క్రింద సదరు అధికారిని ద్వారా భూమిని రిజిస్ట్రేషన్ చేశారు. కానీ రిజిస్ట్రేషన్ నెంబర్ వేయకుండా నిలిపివేశారు. భూమి యాజమాని పూదరి శ్రీనివాస్ కుమారులైన ఇద్దరిని మినహాయించి నలుగురికి రిజిస్ట్రేషన్ చేసేందుకు రూ.60వేలు ఇవ్వాలని డిమాండ్ చేయగా, దీంతో బాధితుడు శ్రీనివాస్ ఎసిబి అధికారులను ఆశ్రయించి, విషయాన్ని వివరించాడు. ఈ క్రమంలో బాధితుడు శ్రీనివాస్ డాక్యుమెంట్ రైటర్ అనుదీప్ ద్వారా ఆ లంచాన్ని సబ్ రిజిస్ట్రార్ నిర్మలకు ఇచ్చేందుకు కార్యాలయంలో పని చేస్తున్న అటెండర్ సుద్దాల శ్రీనివాస్ సమర్పించారు. వెంటనే ఎసిబి డీఎస్పీ భద్రయ్య నలుగురు సిఐలు, ఎసిబి సిబ్బందితో రంగంలోకి దిగి లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. వారిని అదుపులోకి తీసుకొని, వారి నుంచి లభించిన నగదు ఆధారంగా కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టనున్నట్లు డీఎస్పీ భద్రయ్య తెలిపారు. ఈ దాడుల్లో ఎసిబి సిఐలు రవీందర్, తిరుపతి, జాన్ రెడ్డి, సునీల్, సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్యవిద్య హబ్‌గా తెలంగాణ

## మరో 3 మెడికల్ కాలేజీలకు అనుమతి

## టీచింగ్ ఆసుపత్రుల నెలవారీ సమీక్షలో మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో తెలంగాణ రాష్ట్రం నాణ్యమైన వైద్యానికి, వైద్య విద్యకు హబ్‌గా మారిందని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. వైద్య, విద్యలో గడిచిన ఏడాదిలో ఒకేసారి 8 మెడికల్ కాలేజీలు ప్రారంభించుకొని ఎంతో వృద్ధి సాధించామన్నారు. ఈ ఏడాది మరో 9 మెడికల్ కాలేజీల్లో వంద చొప్పున ఎంబీబీఎస్ సీట్లతో తరగతులు ప్రారంభించుకోబోతున్నట్టు తెలిపారు. రాష్ట్రంలోని టీచింగ్ ఆసుపత్రుల నెలవారీ సమీక్షను మంత్రి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో హెల్త్ సెక్రటరీ రిజ్వీ, డీఎంఈ రమేష్‌రెడ్డి, డైరక్టర్ పబ్లిక్‌హెల్త్ శ్రీనివాసరావు, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ ఇప్పటికే కొమురంభీమ్ ఆసిఫాబాద్ వంటి మారుమూల జిల్లాతోపాటు కామారెడ్డి, ఖమ్మం మెడికల్ కాలేజీలకు అనుమతులు రావడం గొప్ప విషయమన్నారు. ఇందుకోసం కృషి చేసిన వారందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది ప్రారంభించుకునే మిగతా మెడికల్ కాలేజీల అనుమతులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. 65 మందికి కొత్తగా ప్రొఫెసర్లుగా ప్రమోషన్స్ ఇచ్చామని మంత్రి గుర్తు చేశారు. మరో 210 అసోసియేట్ ప్రొఫెసర్ ప్రమోషన్లను త్వరలో ఇవ్వబోతున్నట్టు మంత్రి తెలిపారు.

# వరికి అగ్గి తెగులు

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** తెగుళ్ల వరి పంటకు తీవ్ర నష్టాలను కలిగిస్తున్నాయి. వరి చేలపై ప్రధానంగా అగ్గితెగులు, మొగి పురుగు, మెడవిరుపు చీడలు పట్టి పీడిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా యాసంగి సీజనులో 56,44,850 ఎకరాల్లో వరి సాగైంది. తద్వారా సుమారు 1.40 కోట్ల టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. వరి నాట్లు డిసెంబరు నెలలో ప్రారంభమై ఫిబ్రవరి నాటికి పూర్తి చేశారు. అయితే రాష్ట్రంలోని పెద్దపల్లి, జగిత్యాల, కరీంనగర్, సిరిసిల్ల, కామారెడ్డి, ఖమ్మం, సూర్యాపేట్, ఆదిలాబాద్, నిజామాబాద్ తదితర జిల్లాల్లో నాట్లు పూర్తయిన 25 నుండి 35 రోజుల మధ్యలో వరి చేలకు మొగి పురుగు ఆశించింది. అప్పుడు పంటను రక్షించుకునేందుకు రైతులు రెండు సార్లు మందులు పిచికారీ చేశారు.

# ఆదివాసీ గ్రామాలపై ఏరియల్ బాంబింగ్ సిగ్గుచేటు

## మైనింగ్ కోసమే దాడులు .. వాటిని తీవ్రంగా ఖండించండి

## సిపిఐ (మావోయిస్టు) డివిజన్ కార్యదర్శి ఆజాద్

**చర్ల, ప్రభాతవార్త :** మావోయిస్టు పార్టీని నిర్మూలించే లక్ష్యంతో అమిత్‌షా నాయకత్వంలోని మనువాద బిజేపీ ప్రభుత్వం ఆపరేషన్ ప్రహార్‌ను మొదలు పెట్టి 5 సంవత్సరాలు కావస్తుందని, ఈ ఐదు సంవత్సరాలలో ఛత్తీస్‌ఘడ్‌లోని బస్తర్ ప్రాంతంలో అనేక దాడులకు పాల్పడిందని మావోయిస్టు పార్టీ నాయకత్వంలోని ప్రజలు, పీఎల్జీఏ బలగాలు ఈ దాడులను తిప్పికొడుతూ గట్టి సమాధానం ఇస్తూ వస్తున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) భద్రాద్రికొత్తగూడెం - అల్లూరిసీతారామరాజు డివిజన్ కార్యదర్శి ఆజాద్ మంగళవారం పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. ఈ సంవత్సరం జనవరి 11న మా పార్టీ నాయకుడు గెరిల్లా యోధుడు ఇడ్మాను అంతమొందించే లక్ష్యంతో డ్రోన్ దాడికి దిగారని, ఇడ్మా హతం అని మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలు చంకలు గుద్దుకున్నాయని, కేంద్ర ప్రభుత్వం తన పలుకుబడిని ఉపయోగించి మీడియాలో గట్టిగా ప్రచారం చేసిందని, ప్రజలు పార్టీకి అండగా ఉన్నంత కాలం ఏ పోలీసులు ఏ ప్రభుత్వం మా పార్టీని ఏమి చేయలేరని పేర్కొన్నారు. ఇలాంటి దాడులను పార్టీ నాయకత్వంలోని పీఎల్జీఏ దీటుగా ఎదుర్కొని గట్టిగా బుద్ధి చెప్పిందన్నారు. 2023 జనవరి దాడి ఇంకా మర్చిపోక ముందే ఏప్రిల్ 7న మళ్లీ తెల్లవారుజాము నుండే ఏరియల్ బాంబింగ్ చేశారన్నారు. డ్రోన్‌లు, హెలికాప్టర్‌లు ఉదయం 6 గంటల నుండి భీకర బాంబు దాడులు, కాల్పులు జరిగాయని, ప్రస్తుతం బస్తర్ ప్రాంతంలో ఇప్పపూలు, ఇప్ప గింజలు కోసం ప్రజలు ఎక్కువగా అడవులు, తమ పంట పొలాల్లో పగలు, రాత్రి అక్కడే గడుపుతారని, ఈ దాడులతో సామాన్య ప్రజానీకం ఆదివాసీలు భయంతో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారని తెలిపారు.

# సింగరేణిలో ఎన్నికలు తక్షమే నిర్వహించాలి

## 14న జరిగే జై భారత్ సత్యాగ్రహ సభను విజయవంతం చేయాలి: సిఎల్పీ నేత మల్లు భట్టి

**నస్పూర్, ప్రభాతవార్త:** రాబోయే రోజుల్లో రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లా నస్పూర్ పట్టణంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తెలంగాణ రాష్ట్రానికి తలమానికమని, జల, అటవీ, బొగ్గు గనుల వంటి సహజ వనరులతో ఉన్న జిల్లా అని అన్నారు. గత నెల 16న బోథ్ నియోజకవర్గం పిప్పిరి గ్రామంలో ప్రారంభమైన తన పాదయాత్ర ఉమ్మడి ఆదిలాబాద్‌లోని పలు నియోజకవర్గాల గుండా సాగుతూ నస్పూర్ పట్టణానికి చేరిందన్నారు. రాహుల్ గాంధీ మీద అన్యాయంగా అనర్హత వేటు వేశారని, రాహుల్ గాంధీకి మద్దతుగా ప్రజాస్వామ్య పరిరక్షణకు ఈ నెల 14న మంచిర్యాల జిల్లా నస్పూర్ పట్టణంలోని నిర్వహించ తలపెట్టిన జైభారత్ సత్యాగ్రహ సభకు ప్రజాస్వామ్యవాదులు పెద్దసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, ఏఐసీసీ ప్రతినిధులు, పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు నాయకులు హాజరవుతారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి, తీసుకున్న అప్పులపై సమగ్ర విచారణ జరిపిస్తామన్నారు. భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ రెండు తోడు దొంగలని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసిఆర్ దోపిడి చేశారని విమర్శించారు. మిషన్ భగీరథ పథకం ప్రజల గొంతు తడపలేకపోతుందన్నారు. మిషన్ భగీరథలో పెద్ద మొత్తంలో అవినీతి జరిగిందని ఆరోపించారు. టీఎస్పీఎస్సీతో పాటు గతంలో సింగరేణి క్లరికల్ పోస్టుల్లో కూడా పేపర్ లీకేజీలు చేసి వారికి అనుకూలంగా ఉన్న వారికి ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి ఉంటే టీఎస్పీఎస్సీ బోర్డు రద్దు చేయాలని భారత రాష్ట్రపతికి సిఫారసు చేసేవారన్నారు. దేశంలోని అన్ని పార్లమెంటు స్థానాలకు అయ్యే ఎన్నికల ఖర్చు పెడతానని చెప్పిన కేసిఆర్‌కు ఆ డబ్బు ఎక్కడిదని, తెలంగాణ సంపదను దోపిడి చేసిన డబ్బు కాదా అని ప్రశ్నించారు.

# నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌కు చిక్కిన అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్లు



అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్ల అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ డిసిపి గుమ్మి చక్రవర్తి.

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులకు అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్లు పట్టుబడ్డారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 30 లక్షల రూపాయల ఖరీదు చేసే 80 కిలోల గంజాయితో పాటు ఒక ఆటో ట్రాలీ, ఆరు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టా స్కఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి మంగళవారం మీడియాకు వెల్లడించారు. ఎపిలోని అల్లూరి సీతారామారాజు జిల్లా వలసగడ్డ ప్రాంతానికి చెందిన పంగి పండన్న (38), కొర్ర సీతారాం (27), కొర్ర సుబ్బన్న, పంగి కృష్ణమూర్తి (24)లు అంతరాష్ట్ర గంజాయి స్మగ్లర్లు. వీరంతా రైతులు కావడం, మొదట్లో తమ ప్రాంతమైన వలసగడ్డలోనే గంజాయిని సాగుచేసి దానిని దేశ వ్యాప్తంగా పలు ప్రాంతాలకు స్మగ్లింగ్ చేసేవారు. అయితే ఇటీవల కాలంలో ఈ ప్రాంతంలో పోలీసుల నిఘా పెరగడంతో ఈ నలుగురు ఒడిషాలోని మల్కన్‌గిరి నుంచి నాణ్యమైన గంజాయిని తెప్పించుకుని దానిని తమ వద్దకు వచ్చే వారికి అమ్ముతున్నారు. కాగా ఈ నలుగురు స్మగ్లర్ల నుంచి తెల ంగాణలోని మహబూబాబాద్‌కు చెందిన తేజావత్ కోటేష్ (24) అనే యువకుడు తరచూ గంజాయి కొంటూ దానిని హైదరాబాద్‌లోని దూల్‌పేట్‌లో తనకు నమ్మకంగా వుండే వారికి అమ్ముతున్నాడు. ధూల్‌పేట్‌లో కోటేష్ వద్ద నుంచి రాకేష్ సింగ్ (41), బజ్‌రంగ్ (27) అనే ఇద్దరు గంజాయి కొంటూ దానిని చిన్నపాటి ప్యాకెట్లుగా చేసి అమ్ముతున్నారు. కాగా కోటేష్‌పై ఇంతకు ముందు గోల్కొండ, చౌటుప్పల్ పరిధుల్లో రెండు కేసులున్నాయి. కాగా ఈ ముఠా గురించి సమాచారం అందుకున్న నార్కోటి క్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులతో పాటు బహదూర్‌పురా పోలీసులు పక్కాగా వ్యవ హరించి సోమవారం రాత్రి బహదూర్‌పురా వద్ద నిఘా ఉంచగా ఎపిలోని అ ల్లూరి సీతారామారాజు జిల్లాకు చెందిన నలుగురు అంతరాష్ట్ర గంజాయి స్మగ్లర్లతో పాటు మహబూబాబాద్‌కు చెందిన కోటేష్, ధూల్‌పేట్ స్మగ్లర్లు రాకేష్ సింగ్, బజ్‌రంగ్‌లు దొరికిపోయారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 30 లక్షల విలువైన 80 కిలోల నాణ్యమైన గంజాయితో పాటు దీనిని తరలిస్తున్న ఆటో ట్రాలీ, ఆరు సెల్ ఫో న్లను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం బహదూర్‌పురా పోలీసులకు అప్పగించారు. నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ఇన్‌స్పెక్టర్ రాజేష్ నేతృత్వంలోని పోలీసు బృందం ఈ ముఠాను పట్టుకుంది.

వార్త


మీ పిల్లలను నిజాయితీపరులుగా చేయగలగడం నిజమైన విద్యకు ప్రారంభం అవుతుంది.

-జాన్ రస్కిన్

## కొండెక్కిన ధరలు!

రాతు మెత్తనైతే గుర్రం మూడుకాళ్లతో నడుస్తుందంటారు. ఏ పార్టీలు అధికారంలో ఉన్నా ధరల నియంత్రణలో మెతక వైఖరి అవలంభిస్తున్నాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆవేదన, ఆందోళన వ్యక్తం చేసి రోడ్ల పైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన నాయకులే అధికారంలోకి వచ్చేసరికి స్వరం మార్చేస్తున్నారు. ఇటీవల అదుపు లేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్యులు విలవిల్లాడిపోతున్నారు. ఒకరోజు ఉన్న ధర మరుసటి రోజు ఉండడం లేదు. ఇలా ధరలు కొండెక్కడానికి గల కారణాలు ఏమిటో, కారకులు ఎవరో, ఎవరికి చెప్పుకోవాలో, చర్యలు ఎవరు తీసుకుంటారో దిక్కు తోచక సన్నజనంతోపాటు మధ్యతరగతి ప్రజలు కూడా కొట్టుమిట్టాడుతున్నారు. పోనీ ఉత్పత్తి చేస్తున్న రైతులకు గిట్టుబాటు ధర వస్తుందంటే అదేమీ లేదు. అక్కడ పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. పండించిన పంటలకు ధరలు తగ్గిపోతున్నాయి. రైతుల వద్ద పంటలున్నప్పుడు వాటి ధరలు విపరీతంగా పడిపోతున్నాయి. వారివద్ద నుంచి ప్రైవేట్ వ్యక్తుల గోదాముల్లోకి చేరిపోగానే వారు ఒక వ్యూహం ప్రకారం కృత్రిమ కొరత సృష్టించి ఇష్టాను సారంగా ధరలను పెంచుకుంటున్నారు. ఇదేదో ఇప్పుడు కొత్తగా మొదలైందని చెప్పడం లేదు. ఎప్పటి నుంచో జరుగుతున్నది. కాకపోతే రానురాను పెరిగిపోతున్నది. ఇందులో కొందరు వ్యాపారస్తులు కీలకపాత్ర వహిస్తు న్నారనే విషయం కూడా జగమెరిగిన సత్యం. కొందరు దళారులు కమిషన్ల రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్న విషయం కూడా ప్రజలకు తెలియందికాదు. చట్టంప్రకారం లైసెన్సులు పొందినా, నిబంధనలను అతిక్రమించి అటురైతులను, ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దోపిడీకి గురికాకుండా నివారించి రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించి వినియోగదారులకు కూడా సరసమైన ధరలకు నిత్యావసర వస్తువులను అందించడంలో కీలకపాత్ర వహించవలసిన మార్కెట్ కమిటీలు అటు రైతుల, ఇటు వినియోగదారుల భక్షక కంపెనీలుగా తయారయ్యాయి. దళారులను అదుపు చేయలేకపోగా కొన్నిచోట్ల వారితోనే కుమ్మక్కైపోతున్నట్లు ఆరోపణలున్నాయి. ఇందుకు ప్రధాన కారణం 'ప్రజాస్వామ్యం ప్రజాస్వామ్యం' అంటూ వేదికలెక్కి అరిచే పెద్దలు మార్కెట్ కమిటీల విషయంలో మాత్రం ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేయడమే. నామినేషన్ పద్ధతి ఎవరు, ఎందుకు ప్రవేశపెట్టారోకానీ మార్కెట్ కమిటీలు రైతుల పాలిట శాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక కావాల్సిన రైతుప్రతి నిధులకు బదులు ఆశ్రితులను ఈ కమిటీల్లో నియమిం చుకుంటున్నారు. ఈ మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా రూపాంతరం చెందాయి. పాలకుల దయా దాక్షిణ్యాలతో ఎంపికైన పాలకమండళ్ల ఉనికి నామమాత్రమే కాదు. అవి దళారుల సంక్షేమమేధ్యేయంగా పనిచేసే పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో రైతుల వద్ద నుంచి సరుకులు వచ్చినప్పుడు ధరలను నియంత్రిస్తున్నారు. అవసరం అనుకుంటే పోటీగా ఇతర ప్రాంతాల నుంచి తెప్పించి మార్కెట్లో గుప్పించి స్థానిక రైతుల ఉత్పత్తులను దెబ్బతీస్తున్నారు. ఉల్లి ధర పతనాంచుకు చేరింది. రవాణా ఖర్చులు కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారు. ఇక ప్రస్తుతం వరి రైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఒకపక్క వర్షాలు, మరోకపక్క కళ్లాల్లో పోసిన వరిపంటను కొనేవారు లేక వారు పడుతున్న బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఇంకొకపక్క బియ్యం రేట్లు మాత్రం పెరుగుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఈ సమయంలో రైతుల ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికపై కొనాలనే నిర్ణయం ఆదివారం ప్రకటించడం ఆహ్వానించ దగిన పరిణామం. కానీ ఈ ధరల నియంత్రణ విషయంలో పాలకులు ఎందుకోఏమోకానీ సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారు. అధికారగణం ప్రకటనలు ఇవ్వడానికే పరిమితమవుతున్నారు. వ్యాపారులు లాభాల కోసం వ్యాపారం చేస్తున్నారనేది వాస్తవం. అలాగే కమిషన్ల కోసమే దళారుల వ్యవస్థ ఉన్నదనేది కూడా నిజం. అలా వారు వ్యవహరించడాన్ని తప్పుపట్టలేక పోవచ్చేమో కానీ నెలనెలా వేలాది రూపాయలు జీతభత్యాల రూపంలో ప్రజాధనాన్ని భోంచేస్తున్న అధికారులను ఏమనాలి? కేంద్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్, గ్యాస్‌లపై పెంచిన ధరలు కూడా సామాన్యులపై తీవ్ర భారం పడుతున్నది. 2014లో దేశీయ గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధర 414 రూపాయలుంటే ఇప్పుడది 1155కు చేరుకున్నది. పెరిగిన ధరల కారణంగా దాదాపు రెండు కోట్ల మందికిపైగా గ్యాస్ వినియోగానికి దూరమై మళ్లీ కట్టెల పొయ్యి వైపు మొగ్గు చూపుతున్నారు. ఇక పెట్రోల్, డీజిల్ గురించి చెప్పాల్సిన పనిలేదు. అవి పెరగడం వల్ల అన్ని రంగాలతోపాటు వ్యవసాయరంగంపై కూడా తీవ్ర ప్రభావం చూపింది. పెట్టుబడులు పెరిగిపోయాయి. అదుపులేకుండా పెరుగుతున్న ఈ ధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. పేద బడుగు వర్గాలే కాదు. మధ్యతరగతి ప్రజలు కూడా అల్లాడిపోతున్నారు. పరిమితి లేని ఆదాయంగల వారి గురించి చింతలేదుకానీ రెక్కాడితే డొక్కాడని పేదలు నెలసరి జీతగాళ్లు, పరిమిత ఆదాయ వర్గాల పరిస్థితి అయోమయంగా తయారైంది. ఇతర మార్గాల్లో ఆదాయం ఉంటే తప్ప సంసారాన్ని నడపలేని పరిస్థితులు దాపురించాయి. ఏదిఏమైనా అన్ని వర్గాలకు సంబంధించి ఈ ధరల పెరుగుదల సమస్యను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించకతప్పదు.

> మనిషి తన తప్పులను సమర్థించుకోవడానికే ఆలోచనలను ఉపయోగిస్తాడు. తన ఆలోచనలను దాచిపెట్టుకోవడానికే ప్రసంగాలు చేస్తాడు.
>
> వాల్టేర్



> మనిషికి, మనిషికి మధ్య ఉన్న అసమానత్వమే బాధలన్నింటికి కారణం.
>
> అంబేద్కర్



## ప్రజావాక్కు



### ప్రజల ఆరోగ్యానికి తూట్లు

కాయలను ఒక్కరోజులోనే పండ్లుగా భ్రమింపచేయడానికి అక్రమ వ్యాపారులు విషపూరిత రసాయనాలను వాడి ప్రజల ఆరోగ్యానికి తూట్లు పొడుస్తున్నారు. పక్వానికి రానిపచ్చి కాయలను తెంపి రంగుతెచ్చేందుకు కాల్షియం కార్బైడ్‌ను వినియోగిస్తున్నారు. ఇలా చేయడం వల్ల ఒక్క రోజులోనే పండు రంగు వచ్చి,పచ్చికాయలు నిగనిగలాడుతూ ఆకర్షణీయంగా కనిపించడంతో ప్రజలు కొనుగోలు చేయడానికి ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. పక్వానికి రాకముందేమార్కెట్‌కు తీసుకొచ్చి రసాయనాలతో మగ్గబెట్టి అమ్ముతున్నారు. సహజంగా పండిన పండ్లు ఎంతోమధురంగాఉంటాయి. మందులతో మగ్గినపండ్లు పుల్లగా, పచ్చిగా ఉంటాయి. ఇలా కృత్రిమపద్ధతుల్లో మగ్గించిన పండ్లను తింటే రోగాలను కొని తెచ్చుకున్నట్లే అవుతుంది. డబ్బులు పెట్టిజబ్బులను కొంటున్నామన్నది పచ్చినిజం. ప్రకృతి సిద్ధంగా పండిన పండ్లు నేడు మార్కెట్లో కనపడడం లేదంటే ఏమాత్రం అతిశయోక్తి కాదు. అందుకే పండ్లను కొనేముందు బాగా పరిశీలించి కొనండి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### విశాఖ ఉక్కుపై సిఎం నిర్ణయం

తెలుగువారందరూ ఎంతో శ్రమించి పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును కేంద్రప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తులను విక్రయించాలని ముమ్మరంగా ప్రయత్నాలు చేయడాన్ని తొలి నుండి కార్మికులు, ప్రజలు, తెలంగాణ ముఖ్యమంత్రి వ్యతిరేకిస్తూనే ఉన్నారు. అయినా కేంద్రప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా దానిని అమ్మివేయడానికే సిద్ధపడడంఅమానుషం. తెలంగాణ ముఖ్యమంత్రి అనూహ్యమైనఆనందదాయకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. ఉక్కు పరిశ్రమ బిడ్డింగ్‌లో తెలంగాణ ప్రభుత్వం పాల్గొని దానికి అవసరమయ్యే మూలధనాన్ని, ముడిసరుకులను, నిధులను సమకూర్చేందుకు సిద్ధపడినట్లు ఆదేశాలు జారీ చేయడం ఎంతో సంతోషకరం.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### వీధి కుక్కలపై నియంత్రణ చర్యలేవి?

ఇటు పట్టణాల్లో అటు పల్లెల్లో ఇటీవలి కాలంలో కుక్కలు రెచ్చిపోతున్నాయి. అభం,శుభం తెలియని చిన్నారులపై లేగదూడలపై మూకుమ్మడిగా దాడి చేయడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడంజరుగుతుంది. పిల్లలుస్కూళ్లకు వెళ్లడానికి భయపడుతున్నారు. కుక్కకాటు బాధితులసంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. ప్రభుత్వం, సంబంధిత అధికారులు వీధి కుక్కలు నియంత్రణకు తగిన చర్యలు తీసుకొని చిన్నారుల లేగదూడల ప్రాణాలను కాపాడగలరు.

-తూలుగు రమణారావు, విజయనగరంజిల్లా

### ఎంసెట్ పగడ్బందీగా నిర్వహించాలి

తాజాగా ఎంసెట్ పరీక్షకి దరఖాస్తుల గడువు ముగియడంతో విద్యార్థులు ప్రిపరేషన్‌పై దృష్టి పెట్టారు. గత కొన్ని రోజులుగా వివిధ పరీక్ష పేపర్లు లీక్ కావడం, ఆ తర్వాత రద్దు కావడంతో ఎంసెట్ విద్యార్థుల తల్లిదండ్రుల్లో కూడాఆందోళన మొదలైంది. వచ్చే నెల 10 నుంచి మొదలయ్యే ఎంసెట్‌కి దాదాపు మూడు లక్షల మంది టీనేజ్ విద్యార్థులు హాజరు కానున్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎంసెట్ పేపర్ కూడా లీకైన సందర్భాలు అనేకం ఉన్నాయి. ప్రస్తుతం ఎంసెట్ ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నందున అనేక రకాల సాంకేతిక సమస్యలు ఎదురయ్యే అవకాశాలు ఉన్నందున ఇప్పట్నుంచే ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టవలసిన అవసరం ఉంది.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

### మినరల్ వాటర్ దందా

ప్రజావసరాలే ఆసరాగా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి వాటర్‌ప్లాంట్లు. ప్రమాణాలు పాటించక, నిర్వహణలేక పర్యవేక్షణ కొరవడి, నిఘాలోపించి అవిప్రజారోగ్యానికి హానికరంగా మారుతున్నాయి. మినరల్ వాటర్‌ప్లాంట్లనునమ్ముకొని తెచ్చుకుంటున్న డబ్బా నీళ్లతో అనారోగ్యం పాలవుతున్నారు. స్థానిక సంస్థలు, సంబంధిత అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తుండడంతో వ్యాపారులు ఆడింది ఆట పాడింది పాటగా తయారైంది. మినరల్‌వాటర్ పేరుతో కొందరు వ్యాపారులు అన్నిజిల్లాల్లో అక్రమదందాను కొనసాగిస్తున్నారు. గుక్కెడు నీళ్ల గరళంగామారుతున్నాయి. ఒక్కోకుటుంబం నెలకు రూ.వందల్లో వెచ్చించాల్సి వస్తోంది. విచ్చలవిడిగా వెలుస్తున్న వాటర్ ప్లాంట్లపై అధికారుల నిఘాకరవైంది. బిఎస్‌ఐ స్టాండర్డ్ గుర్తింపు లేకుండానేప్లాంట్ల నిర్వాహకులు వ్యాపారం చేస్తున్నారు. అపరిశుభ్ర మైన నీళ్లలో కెమికల్స్ కలిపిజనాల గొంతులో విషంపోస్తున్నారు.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### రాజకీయ పార్టీలు ఆలోచించాలి

పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. రాజకీయపార్టీల్లో సందడిమొదలైంది. అయితే రాజకీయపార్టీలు అభ్యర్థుల ఎంపికలో జాగ్రత్త వహించాలి. నేటి రాజకీయం తెరచి ఉంచిన పెట్టే. ఎవరుపడితే వారు చేరుతున్నారు. హంత కులు బ్రోకర్లు, అవినీతిపరులు, సారా కాంట్రాక్టర్లు, బ్లాక్‌మార్కెట్ దార్లు ఇట్లాంటి వారికి రాజకీయ పార్టీలు టిక్కెట్లు ఇవ్వరాదు. వీరుగెలిస్తే ప్రజాసేవ చేస్తారా? అందువలన రాజకీయ పార్టీలు సాధ్యమైనంతవరకూ మంచిఅభ్యర్థులను ఎన్నికలలో నిలపాలి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి.

-సిరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కన్నడ కస్తూరి వరించేది ఎవరిని?

**కర్ణాటకలో గెలిచిన పార్టీకి తెలంగాణలో సానుకూలమైన రాజకీయ వాతావరణం ఏర్పడుతుంది. భారత రాష్ట్రసమితి కర్ణాటక ఎన్నికలలో పాల్గొనాలని తొలుత భావించినా పోటీ కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంటుందని ఎన్నిక లలో పాల్గొంటే ప్రతికూల ఫలితాలు వస్తే ఆ ప్రభావం తెలంగాణ ఎన్నికలపై కూడా పడుతుందని భావించిన భారత రాష్ట్రసమితి ఎన్నికలలో పోటీపై వెనుకడుగు వేసింది. జెడిఎస్‌కి మద్దతు ఇచ్చే విషయంపై కూడా ఎటూ తేల్చలేదు.**



డాక్టర్ తిరునవారి శేషు

దక్షిణాది రాష్ట్రాల్లో సంక్లిష్టమైన రాజకీయ వాతావరణం కనిపిస్తుంది. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణ రాష్ట్ర శాసనసభలకు ఎన్నికలు జరగబోతున్నాయి. ఇప్పటికే కర్ణాటక రాష్ట్ర శాసనసభ ఎన్నికలకి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. అయితే ఈ రెండు రాష్ట్రాల ఎన్నికలు జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్‌లకి, ప్రాంతీయ పార్టీలైన బిఆర్‌ఎస్ జనతాదళ్ సెక్యూలర్ పార్టీలకి కీలకం కాబోతున్నాయి. ఒకనాడు కాంగ్రెస్ పార్టీకి బలమైన కోటలుగా ఉన్న దక్షిణాది రాష్ట్రాలు నేడు ఏ ఒక్కరాష్ట్రంలో కూడా అధికారంలో లేని దయనీయస్థితి నుండి పూర్వవైభవం పొందడానికి, కాంగ్రెస్ కర్ణాటకలో అధికారం నిలబెట్టుకుంటూ దక్షిణాది రాష్ట్రాలలో పార్టీని విస్తరించి ఉత్తరాది పార్టీ అనే ముద్రను చెరిపివేసుకోవడానికి, భారతీయ జనతాపార్టీ మూడోసారి అధికారాన్ని నిలబెట్టుకొని దేశవ్యాప్తంగా విస్తరించాలని, భారత రాష్ట్ర సమితి ఎలాగైనా మరోకసారి కర్ణాటకలో అధికారంలోకి రావాలని, జనతా సెక్యూలర్ పార్టీ కర్ణాటక తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలనుపయోగించుకోవాలనే రాజకీయ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. మే 10న జరగబోయే కర్ణాటక శాసన సభ ఎన్నికలు బిజెపి, కాంగ్రెస్, జెడిఎస్ పార్టీల భవితవ్యాన్ని తేల్చబోతున్నాయి. దక్షిణాదిలో ఉన్న ఆరు రాష్ట్రాలలో అధికారంలో ఉన్న ఏకైక రాష్ట్రం కర్ణాటకనే. మరో చిన్న రాష్ట్రమైన పాండిచ్చేరిలో అధికారంలో ఉన్న రంగస్వామి నేతృత్వంలోని ఎన్‌ఆర్ కాంగ్రెస్‌కి భాగస్వామ్యపక్షంగా ఉంది. అయితే భారతీయ జనతాపార్టీ దక్షిణాదిలోని మిగతా రాష్ట్రాలకు విస్తరించాలంటే కర్ణాటకలో తన అధికారాన్ని నిలబెట్టుకోవాలి. 2004 శాసనసభ ఎన్నికల్లో 79శాసనసభ స్థానాలు గెలిచి అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపి 2008 నాటికి సొంత బలంతో కర్ణాటకలో యద్యూరప్ప నాయకత్వంలో అధికారంలోకి వచ్చింది. కానీ 2013లో ఓడిపోయినా తిరిగి 2018 శాసనసభ ఎన్నికలలో 104 శాసనసభ స్థానాలు గెలిచి అతిపెద్ద పార్టీగా అవతరించినాప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మెజార్టీని సాధించలేకపోయింది. కాంగ్రెస్ జెడిఎస్‌లు కలిసి కుమారస్వామి నేతృత్వంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది. కానీ పార్టీ ఫిరాయింపులతో 2019లో ఎద్యూరప్ప నేతృత్వంలో కర్ణాటకలో మరోసారి బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కానీ ఈ నాలుగు సంవత్సరాల బిజెపి పాలనలో అవినీతి ఆరోపణలు 40 శాతం కమిషన్లు ముఖ్యమంత్రి మార్పు ముస్లింలకు ఇస్తున్న నాలుగు శాతం రిజర్వేషన్ల తొలగింపు, హిజాబ్ లాంటి ఘటనలు బిజెపి గెలుపుపై ప్రభావం చూపించే అవకాశం లేకపోలేదు. కానీ మోదీ ఇమేజ్ డబుల్ ఇంజన్ సర్కార్ నినాదం ప్రధాన సామాజిక వర్గాలైన లింగాయత్ ఒక్కలిగ సామాజిక వర్గాల మద్దతులో సంఘపరివార్ సంస్థ గత బలంతో విజయతీరాలకు చేరగలమని బిజెపి భావిస్తుంది. 2013లో యద్యూరప్ప లేకుండా అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొన్న బిజెపి దారుణమైన ఓటమిని చవిచూసింది. కాబట్టి 2021లో యద్యూరప్పను అవమానకరంగా బలవంతంగా ముఖ్యమంత్రి పీఠం నుండి తప్పించినా బలమైన లింగాయత్ సామాజిక వర్గం మద్దతు కోసం మళ్లీ యద్యూరప్పను ముందుపెట్టి బిజెపి ఎన్నికలను ఎదుర్కోబోతుంది. రిజర్వేషన్ల విధానంలో మార్పులు తెచ్చి బలమైన లింగాయత్ ఒక్కలిగ సామాజికవర్గాలకు రిజర్వేషన్లు పెంపు ద్వారా వాళ్ల మద్దతును పొంది గెలుపుసాధించాలని బిజెపి వ్యూహాలురచిస్తుంది. ఒకనాడు దక్షిణాదిలో అత్యంత బలమైన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒక్కరాష్ట్రంలో కూడా అధికారంలో లేని దయనీయ స్థితిలో ఉంది. కాంగ్రెస్ బలంగా ఉన్న రాష్ట్రాలలో కర్ణాటక ఒకటి. ఓబిసిలు దళితులు మైనార్టీలతో అహిందా సోషల్ ఇంజినీరింగ్‌తో 2018 కర్ణాటక శాసనసభ ఎన్నికలలో సిద్ధరామయ్య నాయకత్వంలోని కాంగ్రెస్ భారతీయ జనతాపార్టీ కంటే రెండు శాతం ఓట్లు అధికంగా సాధించినా 80 శాసనసభ స్థానాలు మాత్రమే గెలవడం వలన అధికారానికి దూరంకాక తప్పలేదు. అన్ని రాష్ట్రాలలో ఉన్నట్లుగానే కర్ణాటకలో కూడా సిద్ధరామయ్య డికె శివకుమార్‌ల



గ్రూప్ రాజకీయాల వలన కాంగ్రెస్ పెద్దగా బలం పుంజుకోలేదు. 2018లో ఓడిపోయినా కర్ణాటకలో కాంగ్రెస్ తీరు మారలేదు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీకి గెలుపు అవకాశాలు ఉన్నాయంటే అది బిజెపి ప్రభుత్వ తప్పిందం వల్లనే. కానీ కాంగ్రెస్ పార్టీ గొప్పతనం ఏమీ లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. స్థానికంగా బలమైన నాయకత్వం ఉండడం ప్రభుత్వ ప్రజావ్యతిరేకత ప్రభుత్వ అవినీతి ఓబిసిలు, దళితులు, మైనార్టీల మద్దతు, రాహుల్ భారత్ జోడోయాత్రకు వచ్చిన స్పందన, మల్లికార్జున ఖర్గే ద్వారా దళిత ఓటు బ్యాంకు ఎన్నికలలో కాంగ్రెస్ ఇస్తున్న ఉచిత విద్యుత్, నిరుద్యోగభృతి, మహిళలకు ఆర్థికసహాయం లాంటి హామీలు విజయం సాధించి పెడతాయని కాంగ్రెస్ పార్టీ ఆశిస్తుంది. కానీ ఎన్నికలలో గెలుపు ఓటములను ప్రభావితం చేసే లింగాయత్ ఒక్కలిగ సామాజిక వర్గాలలో తన ఓటు బ్యాంకుని పెంచుకోలేకపోవడం గత ఐదు సంవత్సరాలుగా సంస్థాగతంగా బలహీనపడడం శివకుమార్ సిద్ధరామయ్య వర్గాల గ్రూపు రాజకీయాలు కాంగ్రెస్ విజయ అవకాశాలను దెబ్బతీసే అవకాశం ఉంది. జనతాదళ్ నుండి విడిపోయి 1999లో జనతాదళ్ సెక్యులర్ ఏర్పడిన తర్వాత 2006లో భారతీయ జనతాపార్టీ మద్దతుతో 2018లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో కర్ణాటకలో జెడిఎస్ అధికారపగ్గాలు చేపట్టినా పూర్తి కాలం ఆ ప్రభుత్వాలు కొనసాగలేదు. జెడిఎస్ నుండి దేవగౌడ కుమారస్వామి ముఖ్యమంత్రి అయినా, దేవగౌడ దేశ ప్రధానమంత్రి అయినా జెడిఎస్ పార్టీ మైసూర్ రీజియన్‌లో నాలుగు జిల్లాలకే పరిమితమైన పార్టీగా మిగిలిపోయింది. ఒక్కలిగా సామాజిక వర్గం బలమైన మద్దతు ఉన్న జెడిఎస్ 2004 కర్ణాటక శాసనసభ ఎన్నికలలో గెలిచిన 58స్థానాలే ఇప్పటివరకు ఆ పార్టీ గెలిచిన అత్యధిక స్థానాలు 2004, 2018 కర్ణాటక శాసనసభ ఎన్నికలలో ఏ పార్టీకి మెజార్టీ రాని సందర్భంలో ప్రభుత్వ ఏర్పాటులో జెడిఎస్ కీలకంగా మారింది. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలో ఏ పార్టీకి మెజార్టీ రానిపక్షంలో మరోకసారి జెడిఎస్ కీలకంగా మారే అవకాశాలున్నాయి. జెడిఎస్‌కి ఉన్న బలం ప్రకారంగా 20 నుండి 40 స్థానాలలో గెలుపు అవకాశం ఉంటుంది. కాబట్టి ఏపార్టీకి మెజార్టీ రాని పక్షంలో జెడిఎస్ కింగ్ లేదా కింగ్ మేకర్ పాత్రను పోషించే అవకాశం ఉంది. గత ఐదుసంవత్సరాలుగా సంస్థాగతంగా బలహీనపడడం ఒక్కలిగా సామాజిక వర్గం మినహా మిగతా సామాజిక వర్గాల మద్దతు కూడగట్టుకోలేకపోవడం జెడిఎస్ బలహీనతగా కనిపిస్తుంది. ఒక్కలిగా సామాజికవర్గం మద్దతు రైతు అనుకూల విధానాలు కన్నడ ఆత్మగౌరవ నినాదాలతో ఎన్నికలలో బలం పెంచుకోవాలని జెడిఎస్ ప్రయత్నాలు చేస్తుంది. ఏ పార్టీకి మెజార్టీ రానిపక్షంలో జనతాదళ్ సెక్యూలర్ పార్టీతోపాటు గాలి జనార్ధన్ రెడ్డి పార్టీ కళ్యాణ రాజ్యప్రగతి పక్ష, కర్ణాటక ప్రజ్ఞావంత జనతా పార్టీ స్వతంత్రులు కూడా కర్ణాటక శాసనసభ ఎన్నికలలో ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా మారబోతున్నారు. కర్ణాటక శాసనసభ ఎన్నికలు మూడు పార్టీలకు కీలకంగా మారబోతున్నాయి. కాబట్టిగెలుపు కోసం సర్వశక్తులొడ్డి పోరాడుతున్నాయి. శాసనసభ ఎన్నికలలో గెలిచి రాబోయే లోక్‌సభ ఎన్నికల నాటికి బలం నిలుపుకోవాలని బిజెపి,తన బలంపెంచుకోవాలని కాంగ్రెస్ వ్యూహాత్మకంగా ముందుకెళుతున్నాయి. కర్ణాటక శాసనసభ ఎన్నికలలో గెలుపు ఓటములు 2024 డిసెంబర్‌లో జరిగే తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలపై కూడా పడే అవకాశం లేకపోలేదు. కర్ణాటకలో గెలిచిన పార్టీకి తెలంగాణలో సానుకూలమైన రాజకీయ వాతావరణం ఏర్పడుతుంది. భారత రాష్ట్రసమితి కర్ణాటక ఎన్నికలలో పాల్గొనాలని తొలుత భావించినా పోటీ కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంటుందని ఎన్నికలలో పాల్గొంటే ప్రతికూల ఫలితాలు వస్తే ఆ ప్రభావం తెలంగాణ ఎన్నికలపై కూడా పడుతుందని భావించిన భారత రాష్ట్రసమితి ఎన్నికలలో పోటీపై వెనుకడుగు వేసింది. జెడిఎస్‌కి మద్దతు ఇచ్చే విషయంపై కూడా ఎటూ తేల్చలేదు. బహుశా భారతరాష్ట్ర సమితి జెడిఎస్‌కి అంతర్గతంగా సహాయసహకారాలు అందించే అవకాశాలున్నాయని వార్తలు వస్తున్నాయి. కర్ణాటక శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి గెలుపు అవకాశాలు ఉన్నాయని అనేక జాతీయ ఎన్నికల సర్వే సంస్థలు ప్రకటిస్తున్నాయి. కానీ పొలిటికల్ సోషల్ ఇంజినీరింగ్‌లో పోల్ మేనేజ్‌మెంట్‌లో దిట్ట అయిన బిజెపిని ఎదుర్కొని గెలవడం కాంగ్రెస్‌కి అంతతేలికైన విషయం కాదు. కాంగ్రెస్‌కి గెలుపు అవకాశాలున్నాయి. కానీ ప్రస్తుతం అధికారంలో ఉండి 26 లోక్‌సభస్థానాల మద్దతు ఉన్న కర్ణాటకలో ఓటమిని అంత సులభంగా భారతీయ జనతాపార్టీ స్వీకరించదు. కర్ణాటక శాసనసభ ఎన్నికలలో బిజెపికి ఓటమి ఎదురైతే దక్షిణాదిలో విస్తరించాలంటే తన ఎత్తుగడకి అవరోధమే కాదు. లోక్‌సభ ఎన్నికల నాటికి తన బలం కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. కాంగ్రెస్ గెలిస్తే తన ఖాతాలోకి మరోక రాష్ట్రం చేరటమేకాదు. తెలంగాణ మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్ ఎన్నికలను ఎదుర్కోవడానికి నైతిక బలంతో పాటు పార్టీ ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. కాబట్టి కర్ణాటక శాసన సభ ఎన్నికలు రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.●

# తప్పు ఎవరిది? శిక్ష ఎవరికి?

సభావట్ కళ్యాణ్

నీళ్లు, నిధులు, నియామకాలే ఎజెండాగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు మొదట్నుంచి మోసమే జరుగుతున్నది. ఉద్యోగాల భర్తీపై నాటి ఉద్యమ నాయకుడిగా కెసిఆర్ చెప్పిన ఒక్కమాటా అమలైతలేదు. రాష్ట్రం వస్తే ఉద్యోగ నోటిఫికేషన్లు వస్తాయని ఆశించి లక్షలమంది యువత ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ వచ్చాక అప్పులు చేసి కోచింగులు తీసుకుని, తినీ తినక ప్రిపేరవుతూ హైదరాబాద్‌లోనే ఉండిపోయారు. ఉద్యోగాలకోసం టిఎస్‌పిఎస్సీ వెబ్‌సైట్‌లో సుమారు 30లక్షల మంది నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 2014లో అధికారం చేపట్టిన కెసిఆర్ 2018 నాటికి కనీసం 40వేల ఉద్యోగాలను కూడా భర్తీ చేయలేదు. దీంతో తల్లిదండ్రులకు ఇంకా భారం కాలేక చాలామంది ప్రిపరేషన్ బంద్ పెట్టి చిన్నాచితకాప్రైవేట్ ఉద్యోగాల్లో చేరారు. నిరుద్యోగుల అసంతృప్తిని పసిగట్టిన సిఎం నిరుద్యోగులకు నెలకు రూ.3,016 చొప్పున భృతిఇస్తామని 2018 ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించారు. మళ్లీ అధికారంలోకి రాగానే ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ప్రతి ఉద్యోగాన్నీ భర్తీ చేస్తామని చెప్పుకొచ్చారు. కానీ తర్వాత కూడా నిరుద్యోగులను నిరాశకే గురిచేశారు. నిరుద్యోగ భృతి ఇచ్చేందుకు 2019నాటి ఓట్ ఆన్‌అకౌంట్ బడ్జెట్‌లో కేటాయింపులు చేసినా ఇప్పటిదాకా ఏ ఒక్కరికీ సాయం చేయలేదు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో ఇటీవల పేపర్ లీకేజీ వ్యవహారం వ్యవస్థ నిర్వాకమే. కమిషన్ రోజువారీ వ్యవహారాల బాధ్యత కార్యదర్శిదే. ఫుల్‌ప్రూఫ్ మెకానిజం ఏర్పాటులో పర్యవేక్షణా లోపం జరిగింది. 2014లో ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం కార్యదర్శి, ఛైర్మన్, సభ్యుల బాధ్యతలపై స్పష్టత ఉన్నది. నిర్ణయాలు తీసుకునేది కమిషన్ ఛైర్మన్. అయినా వాటి అమలు బాధ్యత మాత్రం కార్యదర్శిదే. కీలకమైన విషయాలు కార్యదర్శి, ఛైర్మన్‌కు మాత్రమే తెలుస్తాయి. కంప్యూటర్ పాస్‌వర్డ్, షేరింగ్, తదితరాలన్నీ వీరిద్దరి పర్యవేక్షణలోనే ఉంటాయి. థర్డ్ పర్సన్‌కు తెలియదు. కానీ ఇద్దరు ఉద్యోగుల దగ్గరకి ఈ వివరాలు వెళ్లడం వ్యవస్థ వైఫల్యం. ఐటి చట్టం ప్రకారం సైబర్ సెక్యూరిటీ వ్యవస్థ ఏర్పాటుకావాలి. ఒకవైపు కంప్యూటరీకరణ, డిజిటలైజేషన్, ఆన్‌లైన్ సర్వీసులు పెరుగుతున్నప్పుడు వాటిని పటిష్టంగా నిర్వహించడానికి సైబర్‌సెక్యూరిటీవ్యవస్థ అనివార్యం. కానీ చాలారాష్ట్రాలు దీన్ని పాటించడం లేదు. కమిషన్‌లోని సిబ్బంది చేతికిపాస్‌వర్డ్, ప్రశ్నపత్రాలు వెళ్లాయంటే సెక్రటరీ, ఛైర్మన్, పర్యవేక్షణ ఎంత లోపభూయిష్టంగా ఉన్నదో తెలుస్తున్నది. దీనికి ఆ ఇద్దరూ బాధ్యత వహించాలి. వీరిపైనప్రభుత్వానిదీ బాధ్యతఉన్నది. గత కమిషన్ పనిచేసిన ఆరేళ్లకాలంలో 120 పరీక్షలను నిర్వహించింది. ఒక్కటికూడా లీక్‌కాకుండా పకడ్బందీగా జరిగాయి. ఈ ఆరేళ్లకాలంలో కమిషన్‌పై ప్రజల్లో విశ్వసనీయత ఏర్పడింది. కానీ ఇప్పటి కమిషన్‌తో అది సన్నగిల్లింది. దాదాపు15 పరీక్షలు రద్దుపై అభ్యర్థుల్లో ఆందోళన నెలకొన్నది. ప్రతినోటిఫికేషన్ ఏదోరకంగా కోర్టు మెట్లుఎక్కడం వాయిదాలు పడడం, తర్వాత సవరించుకోవడం జరుగుతూనే ఉంది. దీనివల్ల ఎన్నో వ్యయప్రయాసలుపడి సన్నద్ధమయ్యే అభ్యర్థులు ఆర్థికంగాకూడా ఇబ్బందులుపడుతున్నారు. దీనినివారణకు పటిష్టవ్యవస్థఅవసరం. అవసరమైతే కొత్త సంస్కరణలు తీసుకురావాలి. నిరుద్యోగ సమాజంలో నెలకొన్న అపోహలు తొలగించాలి. అప్పుడే ప్రభుత్వం మీద, కమిషన్ మీద అనుమానపు తెరలు తొలగిపోతాయి. ●

# చేనేత వృత్తి మనుగడ ప్రశ్నార్థకం!

బొల్లిముంత సాంబశివరావు

చేనేత రంగం ఎడల గత పాలకులు, నేటి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, చేనేత వృత్తి దారులను, వృత్తిని తీవ్ర సంక్షోభానికి గురిచేసి, ఆ వృత్తి మనుగడనే ప్రశ్నార్థకం చేస్తున్నది. ఒకప్పుడు దేశీయ చేనేత హస్తకళాకారుల నైపుణ్యం ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచింది. మనదేశ చేనేత వస్త్రాలు అనేకదేశాల్లో పెద్దఎత్తున మార్కెట్లో కొనుగోళ్లు జరిగాయి. ఆయా దేశాల్లో ముఖ్యంగా ఇంగ్లాండ్‌లోని బట్టల మిల్లులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదాన్ని గ్రహించిన బ్రిటిష్ వలసపాలకులుమన దేశ చేనేత వృత్తిని సంక్షోభంలోకి నెట్టేందుకు అనేకఆంక్షలు, నిర్బంధాలు విధించారు. వలస పాలకుల నుంచి అధికారాన్ని చేతులు మార్చుకున్న దేశీయ పాలకులు చేనేత రంగంలో వలసపాలకుల విధానాలనే అనుసరించారు. 1980లో జాతీయ జౌళివిధానాన్ని ప్రవేశపెట్టింది. ఇది జౌళి రంగంలో అనేక మార్పులుతెచ్చింది. సంస్కరణలు మొదలయ్యాయి. ఈరంగంలో పవర్‌లూం రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. పైకిమాత్రం చేనేత రంగాన్ని ఆదుకుంటున్నట్లు నాటక మాడింది. అందులో భాగమే నూలుమిల్లులు 50 శాతం చిలవల నూలును ఉత్పత్తి చేయాలని, 22రకాలను కేవలం చేనేతరంగం లోనే ఉత్పత్తిచేయాలని 1985లోనే చట్టం చేయడం జరిగిందని పాలకులు చెప్పారు. చట్టాన్ని వ్యతిరేకిస్తూ మిల్లు యజమానులు కోర్టుకు వెళ్లగా 1993లో రిజర్వేషన్లకు కోర్టు ఆమోదం తెలిపింది. అయినా చేనేతరకాల రిజర్వేషన్లు, నూలు ఉత్పత్తి శాతం అమలు కాలేదు. చేనేతకు కేటాయించిన రిజర్వేషన్ల అమలుకు చర్యలు తీసుకోకుండా మిల్లు,పవర్‌లూం, లాబీల ఒత్తిడికి లొంగిన పాలకులు చేనేత వస్త్రాల కేటాయింపులపై తిరిగి 1996లో మీరాసేథీ కమిటీని నియమించింది. ఈ కమిటీ చేనేతకు కేటాయించిన 22 రకాలను 11కు తగ్గించింది. దీనికి వ్యతిరేకంగా చేనేత వృత్తిదారులు పెద్దఎత్తున ఆందోళన చేశారు. చేనేతకు కేటాయించిన రకాలను కూడా పవర్‌లూం యజమానులు ఉత్పత్తి చేసి చేనేత ముద్రవేసి విక్రయించడం, సహకార సంఘాలకు ఆప్కో బకాయిలు పెట్టడం, చేనేతకు ప్రభుత్వ సహాయం అందకపోవడంతో వృత్తిరక్షణ కోసం చేనేతలు పెద్దఎత్తున ఆందోళనలు ప్రారంభించారు. ఈ ఆందోళనల నేపథ్యంలోనే పవర్‌లూం యజమానుల ప్రయోజనాలు కాపాడేందుకు 2000సంవత్సరంలో ఎన్డీయే ప్రభుత్వం సత్యం కమిటీని నియమించింది. ఈ కమిటీ చేనేతకు కేటాయించిన రిజర్వేషన్లు రద్దు చేయాలని, మిల్లులకు కేటాయించిన చిలవల నూలుకోటాను రద్దు చేయాలని, చేనేత బడ్జెట్ యేటా తగ్గించాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. చేనేత రంగాన్ని నిర్వీర్యంచేసే సత్యం కమిటీ సిఫార్సులకు అనుగుణంగా నూతన జౌళి విధానాన్ని 2000 సంవత్సరంలో కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టింది. అపెరల్, టెక్స్‌టైల్ పార్కులను, పవర్‌లూంరంగం



అభివృద్ధికి పెద్దపీటవేసింది. చేనేత ఉనికికే ఎసరుపెట్టింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా 2004 ఆనాటి ఆర్థికమంత్రి రోశయ్య అధ్యక్ష తన కమిటీవేసింది. ఈ కమిటీ పవర్‌లూం పోటీకి చేనేతరంగం తట్టుకోలేదు. కాబట్టి చేనేత రంగంలో ఉన్నవారిని ఇతర రంగాలకు మళ్లించాలని చెప్పింది. 2006 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం చేనేత జాతీయ ముసాయిదాను ప్రవేశపెట్టింది. ఈ ముసాయిదా రూపకల్పన కోసం వేసిన కమిటీలో సభ్యులుగా అధికారులు, డిజైనరులు, పెద్ద ఉత్పత్తిదారులే తప్పచేనేత కార్మిక సంఘాల నాయకులు, కార్మికులకు ప్రాతినిధ్యంలేదంటే ఎవరి ప్రయోజనాలకోసమన్నది అర్థమవుతుంది. ముసాయిదాలో సత్యం కమిటీ సిఫార్సులను ప్రస్తావించడం జరిగింది. చేనేత వస్త్రాల ఉత్పత్తికి రంగులు, రసాయనాలు, నూలు తప్పనిసరి. 2002లో ఎన్డీయే ప్రభుత్వం నూలుపై 9.2శాతం ఎక్సైజ్ సుంకాన్ని విధించింది. ఇది చేనేత వృత్తిదారులకు హానికరమైంది. చేనేత వృత్తిని సంక్షోభంలోకి నెట్టే ఎక్సైజ్ డ్యూటీని రద్దుచేయాలని దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌లో గ్రామాల్లో సైకిల్ ర్యాలీలు చేశారు. 50రోజుల పాటు నిరాహారదీక్షలు చేశారు. ఆందోళన ఫలితంగా ఎక్సైజ్ డ్యూటీని కేంద్రం రద్దు చేసింది. అంతవరకు వసూలు చేసిన 400 కోట్ల రూపాయలు తిరిగి చెల్లించింది. వివిధ రూపాల్లో చేనేతవృత్తిని సంక్షోభంలోకి నెట్టే విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు జరుపుతూనే ఉన్నాయి. అందులో భాగమే రంగులు,రసాయనాలు, నూలు ధరల నియంత్రణ నుంచి కేంద్రప్రభుత్వం తప్పుకుంది. ఫలితంగా వాటి ధరలు విపరీతంగా పెరిగాయి. గత సంవత్సరం వీటి ధరలు30 నుంచి 40 శాతం పెరిగాయి. ఈ పెరుగుదల వలన చేనేత వస్త్రాల ధరలు పెరిగి ప్రజల కొనుగోళ్లు తగ్గినిల్వలు పేరుకుపోయాయి. యూపిఏ ప్రభుత్వాన్ని మించి ఎన్డీయే ప్రభుత్వం చేనేత రంగాన్ని సంక్షోభంలోకి నెడుతున్నది. నామమాత్రంగా ఉన్న బడ్జెట్ కేటాయింపుల్లో కోత విధిస్తున్నది. 2014-15 బడ్జెట్‌లో 621.57 కోట్లు కేటాయించగా 2020-21 బడ్జెట్‌లో 344.87 కోట్లకు తగ్గింది. 2023-24 వార్షిక బడ్జెట్ కేటాయింపుల్లో కూడా చేనేత రంగానికి మొండిచేయి చూపింది. అధికార మార్పిడి జరిగిన ప్రారంభ సంవత్సరాల్లో ఐదు కోట్ల కుటుంబాలు చేనేత వృత్తిపై జీవించగా నేడు 30.44 లక్షలకు తగ్గాయి. కుటుంబ ఆదాయం ఐదువేల రూపాయల కన్నా తక్కు వగా ఉంది. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణలో భాగంగా జులై 2021లోఅఖిలభారత చేనేత బోర్డును మోడీ ప్రభుత్వంరద్దు చేసింది. 2017 జిఎస్టీ 12 శాతం నూలుపై విధించింది. తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడంతో ఐదు శాతం తగ్గించింది. ఇప్పుడు మరలా 12 శాతం విధించి 2022 నుంచి అమలు చేస్తానని చెప్పి తీవ్ర వ్యతిరేకత రావడంతో అమలును వాయిదా వేసినా త్వరలోనే అమలు జరుపుతుందనటంలో ఎటువంటి సందేహం లేదు. జిఎస్టీ పెంచడం వలన నూలుధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. గత మూడు నెలల క్రితం మూడు నుంచి నాలుగు వేల మధ్య ఉన్న కిలో పట్టుధర నేడు ఆరువేల రూపాయలకు చేరింది. ఆ మేరకు చీరెల, పంచెల ధరల పెరుగుదల ఉంటుంది. ఫలితంగా ప్రజలచే వాటి కొనుగోలు తగ్గటంతో మాస్టర్ వీవర్స్ ఉత్పత్తిని తగ్గిస్తున్నారు. వృత్తిదారుల ఉపాధి తగ్గి ఆదాయం కోల్పోయి కుటుంబ పోషణ మరింత భారంగామారుతుంది. జిఎస్టీ పెంపును పూర్తిగా ఉపసంహరించాలని, చేనేత వృత్తిదారులు కోరుకుంటున్నారు. ●

# మోడీ సర్కార్ అధికార దుర్వినియోగం చేస్తోంది

## కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రధాని నరేంద్ర మోడీపై కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. ఓ జాతీయ మీడియాకు రాసిన వ్యాసంలో ఆమె మోడీ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. ప్రధాని తన అధికారాలను దుర్వినియోగపరుస్తున్నారని ఆరోపించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ నేతల అండతో దేశంలో పెరుగుతున్న ద్వేషం, హింసను ప్రధాని విస్మరిస్తున్నారని విమర్శించారు. మోడీ హయాంలో మతపరమైన పండుగలు బెదిరింపులకు ఆనవాళ్లుగా మారాయి. ప్రజలు ఆనందానికి బదులుగా మతం, ఆహారం, కులం, లింగం, భాష పేరుతో వివక్షకు గురవుతున్నారు. ప్రభుత్వం అవలంభిస్తున్న తీరు భారత ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలైన శాసన, కార్య నిర్వాహక, న్యాయవ్యవస్థలను నిర్వీర్యం చేస్తోంది. ప్రతిపక్షాలపై ప్రధాని నేరుగా తన అధికారాన్ని ప్రదర్శించకపోయినా ప్రభుత్వం తీసుకునే చర్యలు విపక్షాలపై పాల్పడుతున్న దౌర్జన్యాలను ప్రతిబింబిస్తున్నాయి. పార్లమెంటులో ప్రసంగాలను బహిష్కరించి, చర్చలను అడ్డుకుని, చివరకు మెరుపు వేగంతో ఒక కాంగ్రెస్ ఎంపిని అనర్హుడిగా ప్రకటించారు. ఎలాంటి చర్చ లేకుండానే బడ్జెట్‌ను ఆమో దించారు అని సోనియా గాంధీ విమ ర్శించారు. మోడీ సర్కార్ విపక్ష నేతలపై సిబిఐ, ఇడిలను పురిగొల్పుతోందని సోనియాగాంధీ విమర్శించారు. ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా 95 శాతం కేసులు నమోదయ్యాయి. కానీ బిజెపిలో చేరే వారిపై ఉన్న కేసులు మాత్రం ఆవిరై పోతున్నాయి. ప్రభుత్వం నిబంధనలను సవరించి తమకు నచ్చని వార్తలపై చర్యలు తీసుకునేలా చట్టపరమైన అధికారాలను సొంతం చేసుకుంది. ప్రభుత్వంపై విమర్శలు చేయడం శిక్షార్హమైన చర్య కాదని భారత సర్వోన్నత న్యాయస్థానం ఇటీవల స్పష్టం చేసింది. కానీ ప్రభుత్వం వాటిని పెడచెవిన పెట్టింది. చైనా చొరబాటు యత్నాలపై పార్లమెంటులో చర్చ జరగకుండా అడ్డుకుంది. ఈ విషయంలో విదేశాంగ మంత్రి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సోనియా ఆరోపించారు. రాబోయే నెలలు భారత ప్రజాస్వామ్యానికి చాలా కీలకం. పలు రాష్ట్రాల్లో ఎన్నికలు సమీపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ తమ ప్రతి సందేశాన్ని ప్రజలకు నేరుగా చేరవేస్తుంది. భారత్ జోడో యాత్రలో కూడా అదే చేసింది. రాజ్యాంగ పరిరక్షణ కోసం భావసారూప్యత కలిగిన పార్టీలతో కాంగ్రెస్ ముందుకు సాగుతుంది అని సోనియాగాంధీ స్పష్టం చేశారు.

# పైలట్ వర్సెస్ గెహ్లాట్

## రాజస్థాన్‌లో సచిన్ పైలట్ నిరసన దీక్ష




**జైపూర్, ఏప్రిల్ 11:** అవినీతిపై పోరాటంచేస్తానని, గత ప్రభుత్వ హయాంలోజరిగిన అవినీతిపై విచారణకు ఆదేశించడంలో ముఖ్యమంత్రిఅశోక్‌గెహ్లోత్ తాత్సారంచేస్తున్నారని ఆరోపించిన కాంగ్రెస్ రెబెల్‌నేత సచిన్‌పైలట్ జైపూర్‌లో మంగళవారం ఒకరోజు నిరసన దీక్షను నిర్వహించారు. పార్టీ శ్రేణులు మాత్రం ఆయన చర్యను పార్టీ వ్యతిరేక కార్యక్రమంగా పేర్కొంటున్నారు. కాంగ్రెస్ పార్టీపేరు, గుర్తును వినియోగించకుండా సచిన్‌పైలట్ షహీద్ స్మారక్‌స్థల్‌వద్ద ఆయన మద్దతుదారులతో కలిసి నిరసనదీక్ష నిర్వహించారు. పార్టీలో ఆయనకు ప్రత్యర్థి ప్రస్తుతముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్‌పై ఆయన తీవ్ర వ్యాఖ్యలుచేసారు. గత ప్రభుత్వ ముఖ్యమంత్రి వసుంధరరాజే సింధియా హయాంలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలపై స్పందించడంలేదని ఆయన పేర్కొన్నారు. ఆయననిర్వహిస్తున్న దీక్షపై కాంగ్రెస్ బ్రాండింగ్ పడకుండా తన ఉద్యమాన్ని పెంచాలనిచూస్తున్నారు. ఈ వివాదాలతోపార్టీ ఆయన్ను బయటికి పంపిస్తుందన్న ప్రచారం కూడా జరుగుతోంది. నిరసనదీక్షకు జవాబుగా ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ ఒక విడియోను పోస్టుచేసారు. ఆయన ప్రభుత్వంచేపట్టిన సంక్షేమపథకాలు వివరించారు. పైలట్ ఆరోపిస్తున్న అవినీతి నినాదానికి వ్యతిరేకంగా తమ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమప్రభుత్వమని, ముఖ్యమంత్రి సామాన్యమానవుని ముఖ్యమంత్రి అని పేర్కొంటూ విడియో విడుదలచేసారు. 2029నాటికి రాజస్థాన్ నంబర్‌వన్ రాష్ట్రంగా నిలుస్తుందన్నారు. ధరల పెరుగుదలను ఎన్నికల్లో ప్రత్యేక అంశంగా తెరపైకి తెస్తామన్నారు. ఇద్దరునేతలమధ్య కొట్లాట చివరకు హైకమాండ్‌కు తలనొప్పిగా మారుతోంది. కాంగ్రెస్ పాలిత రెండో రాష్ట్రం అయిన రాజస్థాన్ త్వరలోనే ఎన్నికలకు వస్తోంది. పార్టీ ఇప్పటివరకూ పైలట్ ఉల్లంఘన ధోరణిపై స్పందించలేదు. గత రాత్రి మాత్రం పైలట్‌కు నిరసనదీక్షపై తీవ్రస్థాయి హెచ్చరికలుచేసింది. పార్టీ విధానాలు విరుద్ధంగా పైలట్ దీక్షను నిర్వహించి పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తంచేసారు. కాంగ్రెస్ రాజస్థాన్ ఇన్‌ఛార్జి సుఖ్జీందర్‌సింగ్ రణదావా మాట్లాడుతూ పైలట్, గెహ్లోత్‌లమధ్య వివాదాలను తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఈతరుణంలో నిరసనదీక్ష పార్టీ వ్యతిరేకచర్య అని విమర్శించారు. గడచిన ఐదు నెలలుగా రాష్ట్రానికి ఎఐసిసి ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నానని, ఈ అంశాన్ని పైలట్ తనతో ఎప్పుడూ చర్చించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఆయన అత్యంత కీలకమైన నేత అని ఇప్పటికైనాఈ వివాదాన్ని సర్దుబాటుచేసేందుకు యత్నిస్తున్నామని, దీక్షను చేపట్టవద్దంటూ వారించారు. అయితే పైలట్ తన దీక్షతో హైకమాండ్‌పై ఒత్తిడిపెంచుతున్నారు.

రెండున్నరేళ్లకు ఒకరు సిఎం అన్న ఆదేశాలుపోయినందున ఇపుడు రాజస్థాన్‌లో పార్టీకి కీలక వ్యక్తి ఎవరన్నది తేల్చాలని పట్టుబడుతున్నారు. గతప్రభుత్వ అవినీతిపై గెహ్లోత్‌ప్రభుత్వం ఇప్పటివరకూ చర్యలుచేపట్టలేదని, 45వేల కోట్ల గనుల కుంభకోణంపై దర్యాప్తుజరిపిస్తామని హామీ ఇచ్చామని ఇప్పటివరకూ జరగలేదన్నారు. గెహ్లోత్‌కు రెండుసార్లు లేఖలు రాసానని స్పందన లేదని, అందువల్లనే తాను నిరసన దీక్ష నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు పైలట్ తెలిపారు.

# ఫ్యాక్ట్‌చెక్ పేరుతో మీడియా స్వేచ్ఛను అణచివేయొద్దు

## కేంద్రాన్ని తప్పు పట్టిన ఎన్‌బిడిఎ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** నకిలీ వార్తల కట్టడి కోసమంటూ కేంద్రం తీసుకొస్తున్న ఫ్యాక్ట్‌చెక్ విధానంపై న్యూస్ బ్రాడ్‌కాస్టర్స్ అండ్ డిజిటల్ అసోసియేషన్(ఎన్‌బిడిఎ) అభ్యంతరం వ్యక్తం చేసింది. అందుకోసం సమాచార సాంకేతికత(ఐటి) చట్టంలోని నిబంధనలను సవరించడాన్ని తప్పుపట్టింది. ప్రభుత్వ విధాన నిర్ణయాలను, చర్యలను విమర్శించే గొంతులను నొక్కడం కోసమే ఈ నిబంధనలు తీసుకొచ్చారని విమర్శించింది. ఐటి నిబంధనలను మార్చడం రాజ్యాంగంలోని అధికరణం 19(1)(ఎ) కింద మీడియాకుండే భావ ప్రకటనా స్వేచ్ఛను అణచివేయడం కిందకే వస్తుందని ఎన్‌బిడిఎ పేర్కొంది. సవరించిన నిబంధనల వల్ల డిజిటల్ వేదికలపై ఏదైనా వార్త లేదా సమాచారం విశ్వసనీయతను నిగ్గుతేల్చే అధికారం కేంద్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసే నిజనిర్ధారణ విభాగానికి దఖలు పడనున్నది. దాంతో, ఆ విభాగం సహజ న్యాయ సూత్రాలు పాటించకుండా ఏదైనా వార్తను తప్పుడు, నకిలీ సమాచారం పేరుతో తొలగిస్తే..దాని ప్రభావం న్యూస్ మీడియాపై పడుతుందని ఎన్‌బిడిఎ పేర్కొంది. అది ప్రభుత్వాన్ని విమర్శించే వైఖరిని అణచివేయడం కిందకే వస్తుందని అభిప్రాయ పడింది. భావ ప్రకటనా స్వేచ్ఛను నియంత్రించేందుకు ఈ సవరణ తీసుకొచ్చినట్లు అర్థమవుతోందని పేర్కొంది. ఇప్పటికే పలు మీడియా సంస్థలు సవరించిన నిబంధనలను వ్యతిరేకించాయని గుర్తు చేసింది.

# వచ్చే ఎన్నికల్లో 300కిపైగా స్థానాలు బిజెపికే!

## అస్సోం దిబ్రూఘర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



**దిబ్రూఘర్, ఏప్రిల్ 11:** వచ్చే ఏడాదిజరిగే సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ 300కుపైగ ఆలోక్‌సభ స్థానాలు గెలిచి ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరిస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వెల్లడించారు. మళ్లీ అధికారంలోకి మేమే వస్తామని ప్రకటించారు. ప్రధానిగా మళ్లీ నరేంద్రమోడీయే బాధ్యతలుచేఉపడతారని ఆయన జోస్యం చెప్పారు. దిబ్రూఘర్‌లోజరిగిన ర్యాలీలో షా మాట్లాడుతూ తమ పార్టీ ఈశాన్యంలో 14 స్థానాల్లో 12 స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తంచేసారు. మూడోసారి నరేంద్రమోడీ ప్రధాని బాధ్యతలుచేపడతారని ఈసారి 300 సీట్లకుపైగా తాము సాధిస్తామంటూ చెప్పుకొచ్చింది. రాహుల్ గాంధీ భారత్‌జోడో యాత్ర చేపట్టిపూర్తిచేసినా మూడు రాష్ట్రాల్లోజరిగిన అసెంబ్లీఎన్నికల్లో ఘోరంగా విఫలం అయిందని ఆయన చెప్పారు. మేఘాలయ, త్రిపుర, నాగాలాండ్లలో ఇటీవలే ఎన్నికలు జరిగాయని, బిజెపి త్రిపురలో ప్రభుత్వం ఏర్పాటుచేసిందని, మిగిలిన రెండురాష్ట్రాల్లోను పొత్తులతో సంకీర్ణ ప్రభుత్వాలు వచ్చాయన్న అంశాన్ని గుర్తుచేసారు. బ్రిటన్‌లో రాహుల్ తనపర్యటనలో చేసిన వ్యాఖ్యలపై షా స్పందించారు. అరుణాచల్‌ప్రదేశ్‌ను పర్యటించిన షా అస్సాంలోని గౌహాతికి వచ్చి అక్కడ చర్చలుజరిపారు. విదేశీ గడ్డపై భారత సార్వభౌమత్వంపైప్రశ్నలు గుప్పించి భారత్‌ను కించపరిచారని ఆరోపించారు. దేశం మొత్తంగా కాంగ్రెస్ తుడిచిపెట్టుకునిపోవడం ఖాయమని ఇప్పటికే ఈశాన్యరాష్ట్రాల్లో బయటకు వెళ్లాలని ప్రజలు తలుపులు చూపించారన్నారు. నరేంద్ర మోడీపై వారు ఎన్నివిమర్శలుచేస్తే అది బిజెపి మరింత వృద్ధికి దోహదంచేస్తాయన్నారు. అంతకుముందు అస్సాం అంటేనే ఆందోళనల రాష్ట్రం అని ఉగ్రవాదులున్న రాష్ట్రంగాపేరు పొందిందని, ఇపుడు ఈరాష్ట్రంలో ప్రజలు శాంతియుతంగా జీవిస్తున్నారన్నారు. బిహు సంగీతానికి నృత్యాలుచేస్తున్నారని షా పేర్కొన్నారు. గువాహతిలో ఈనెల 14న 11 వేలమందితో కలిపి నృత్యాలుచేసే ప్రదర్శనను ఏర్పాటుచేసారని, ప్రధాని నరేంద్రమోడీ సమక్షంలోనే ఈ నృత్యాలు జరుగుతాయని షా పేర్కొన్నారు.

# 13న ప్రధాని మోడీ 71వేల మందికి నియామకపత్రాలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈనెల 13వ తేదీ సుమారు 71 వేలమందికి ఉద్యోగ నియామకపత్రాలు అందచేయనున్నారు. విడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. రోజ్‌గార్‌మేళా జాతాలోభాగంగానే పదిలక్షలమందికి ఉపాధి కల్పించే లక్ష్యంతో ఇప్పటికే విడతల వారీగా ఉద్యోగనియామకపత్రాలను అందిస్తున్నట్లు ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటించింది. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనఅనేది ప్రధానిమోడీ అత్యంత కీలకప్రాధాన్యతల్లో ఒకటని వివరించింది. వీటిలో ఎక్కువగా ట్రైన్‌మేనేజర్, స్టేషన్ మాస్టర్,సీనియర్ కమర్షియల్‌కమ్ టికెట్‌క్లర్క్, ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్లు, కానిస్టేబుల్, స్టెనోగ్రాఫర్, జూనియర్‌అకౌంటెంట్, పోస్టల్ అసిస్టెంట్, ఆదాయపు పన్ను ఇన్‌స్పెక్టర్, టాక్స్ అసిస్టెంట్, సీనియర్‌డ్రాఫ్ట్స్‌మాన్, జూనియర్ ఇంజనీర్, అసిస్టెంట్‌ప్రొఫెసర్, టీచర్, లైబ్రేరియన్, నర్సు, ప్రొబేషనరీ అధికారులు, పిఎ, ఎంటిఎస్ వంటి ఉద్యోగాల్లో వీరికి నియామకపత్రాలు అందచేయనున్నారు. కర్మయోగిప్రారంభ్ ద్వారా వీరందరికీ తొలుత శిక్షణ ఇచ్చి పోస్టుల్లో చేరుస్తారని వివరించింది. కర్మయోగి ప్రారంభ కార్యక్రమంలో కొత్త ఉద్యోగుల్లోనైపుణ్యం మెరుగుపరిచేందుకు దోహదంచేస్తుందన్నారు. రోజ్‌గార్‌మేళ అనే వ్యవస్థనుప్రధానిమోడీ ప్రారంభించారు. ఈ స్కీంను గత ఏడాది అక్టోబరు 22న ప్రారంభించారు. వివిధ ప్రభుత్వశాఖల్లో పదిలక్షల ఉద్యోగాలను భర్తీచేసే లక్ష్యంతో ఈ వ్యవస్థను కొనసాగిస్తున్నారని పిఎంఒ వెల్లడించింది.

# 68.50 కోట్లకుపెరిగిన వైరస్‌కేసులు

## 68.38 లక్షలకు చేరుకున్న వైరస్ మృతులు

**జెనీవా, ఏప్రిల్ 11:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. మంగళవారం నాటికిప్రపంచ వ్యాప్తంగా 68.50 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.38 లక్షలమంది చనిపోయారు. మరో 39,652 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.78కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.03 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.81 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.33 లక్షలమంది చనిపోయారు. మరో 6401 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.19 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.58 కోట్లమందికిపైగా కరోనాసోకి వారిలో 16.24 లక్షలమంది చనిపోయారు. మరో 6945 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27.17 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.57 కోట్లకుపైగా కరోనా కేసులునమోదయి 15.42 మరణాలు సంభవించాయి. మరో 15,15 కేసులు ఆందోళనకరంగా ఉన్నాయి. రికవరీలు 20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.41 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు విడుదలచేసాయి. ఇక దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.84 కోట్లమందికిపైగ ఆకరోనా సోకి వారిలో 13.53 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగామరో 6.29 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనాసోకి వారిలో 2,58,672 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,73,703 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.40 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 26,824 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా 1,50,408 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు నివేదికలు ప్రకటించాయి.

# రైతు కొడుకును పెళ్లి చేసుకుంటే వధువుకు రూ.2 లక్షలు!

## కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వింత హామీ

**బెంగళూరు, ఏప్రిల్ 11:** రైతు కొడుకులను వివాహం చేసుకునే మహిళలకు రూ. 2లక్షలు ఇస్తానని జెడి నేత హెచ్‌డి కుమారస్వామి హామీ ఇచ్చారు. కోలార్‌లో జరిగిన పంచరత్న ర్యాలీలో ఆయన ప్రసంగిస్తూ ఈ మేరకు వింత ప్రకటన చేశారు. ఈ యేడాది జరగనున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల 2023ల నేపథ్యంలో అక్కడ రాజకీయాలు రసవత్తరంగా మారనున్నాయి. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఓటర్లను ఆకర్షించేందుకు తమదైన శైలిలో ఆయా పార్టీల నేతలు హామీలు ఇస్తున్నారు. ఈ సందర్భంగా కోలారోలో జరిగిన ర్యాలీలో కుమారస్వామి మాట్లాడుతూ రైతు బిడ్డలను వివాహం చేసుకునేందుకు ఆడపిల్లలు సిద్ధంగా లేని పేర్కొంటూ నాకు వినతి పత్రం అందింది. రైతు బిడ్డల పెళ్లిళ్లను ప్రోత్సహించేందుకు యువతులకు రెండు లక్షల రూపాయలు నజరానా ఇస్తాం. మన అబ్బాయిల ఆత్మగౌరవం కాపాడేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టనున్నాం అని అన్నారు. ఇదిలా ఉండగా కర్ణాటకలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థుల రెండో జాబితాను త్వరలో ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటికే 93 మంది అభ్యర్థులను ప్రకటించిన జెడిఎస్ టికెట్ల పంపిణీపై అంతర్గతంగా నెలకొన్ని కలహాలకు ముగింపు పలకాలని భావిస్తోంది. మాజీ ప్రధాని హెచ్‌డి దేవేగౌడ కోడలు భవానీ రేవణ్ణకు హాసన్ నుంచి పోటీ చేసేందుకు టిక్కెట్ ఇవ్వడంపై వివాదం నెలకొంది. అయితే ఆమెకు టిక్కెట్లు ఇచ్చేందుకు మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి సుముఖంగా లేరు. దేవెగౌడ కుటుంబసభ్యులతో సమావేశం ఏర్పాటు చేయగా, సమావేశం ప్రారంభమైన 15 నిమిషాలకే భవాని రేవణ్ణ వాకౌట్ చేశారు. హాసన్ టిక్కెట్‌పై ఇరువర్గాలు పట్టుదలతో ఉన్నట్లు సమాచారం. మరోవైపు బిజెపి ఇప్పటి వరకు జాబితా విడుదల చేయనేలేదు. కాంగ్రెస్ ఇప్పటికే రెండు జాబితాలను విడుదల చేసింది. కర్ణాటకలో ఎన్నికల కమిషన్ నిర్దేశించి షెడ్యూల్ ప్రకారం మే 10వ తేదీన ఒకేవిడతలో కర్ణాటక రాష్ట్రం మొత్తం పోలింగ్ జరగనుంది. ఫలితాలను మే 13న ప్రకటించనున్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 5670, మృతులు 15

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,68,172

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్11:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 5670కేసులు నమోదయ్యాయి. మృతి 15 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,68,172కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,00,079మంది కోలుకోగా 37,093మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,000కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.73 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,50,257కి చేరగా,79,97,130మంది వరకు కోలుకున్నారు. 1,48,460మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,52,134కి చేరింది.అందులో 67,66,734మంది కోలుకున్నారు.71,655మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,79,967కి చేరింది. అందులో 40,37,962 మంది కోలుకున్నారు.40,332మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,99,404కి చేరింది.అందులో 35,59,254 మంది కోలుకున్నారు. 38,051 మంది మరణించారు.

# స్టాలిన్‌కు షాక్..ఆర్ఎస్ఎస్ ర్యాలీకి సుప్రీం లైన్ క్లియర్



**చెన్నై, ఏప్రిల్ 11:** తమిళనాడు ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఆస్) ర్యాలీలపై మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ స్టాలిన్ సర్కారు దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. దీంతో తమిళనాట ఆర్ఎస్ఎస్ ర్యాలీలను నిర్వహించుకునేందుకు మార్గం సుగమమైంది. స్వాతంత్ర్యం వచ్చి 75యేళ్లు పూర్తయిన సందర్భంగా తమిళనాడు వ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించాలని ఆర్ఎస్ఎస్ గతేడాది అక్టోబరులో భావించింది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతి కోరగా, భద్రతా కారణాల రీత్యా స్టాలిన్ ప్రభుత్వం అందుకు నిరాకరించింది. దీంతో ఆర్ఎస్ఎస్ మద్రాసు హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై గతేడాది నవంబరులో విచారణ చేపట్టిన హైకోర్టు, ఆర్ఎస్ఎస్ ర్యాలీలకు అనుమతినిచ్చింది. అయితే ఇందుకు కొన్ని షరతులు విధించింది. 60 ప్రతిపాదిత ప్రాంతాల్లో నుంచి 44 చోట్ల మాత్రమే ర్యాలీలు నిర్వహించుకోవాలని, అది కూడా ఇండోర్ స్టేడియాలు, హాళ్లలోనే సభలు ఏర్పాటు చేసుకోవాలని సింగిల్ బెంచ్ ఉత్తర్వులు జారీచేసింది. అయితే దీనిపై ఆర్ఎస్ఎస్ డివిజన్ బెంచ్‌కు వెళ్లగా, నవంబరు నాటి ఉత్తర్వులను కోర్టు పక్కనబెట్టింది. ఎలాంటి షరతులు లేకుండా ర్యాలీలు నిర్వహించేందుకునేందుకు అనుమతినిస్తూ ఈ యేడాది ఫిబ్రవరి 10న డివిజన్ బెంచ్ తీర్పు వెలువరించింది. దీంతో తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. మద్రాసు హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేసింది. ఆర్ఎస్ఎస్ ర్యాలీలను తాము పూర్తిగా వ్యతిరేకించట్లేదని, అయితే నిఘా వర్గాల హెచ్చరికల దృష్ట్యా ప్రతి వీధిలో ర్యాలీలు నిర్వహజంచుకునేందుకు తాము అనుమతినివ్వలేదని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం, స్టాలిన్ సర్కారు పిటిషన్‌ను కొట్టేసింది. ఆరోగ్యకర ప్రజాస్వామ్యానికి ఇలాంటి ర్యాలీలు, ఆందోళనలు ముఖ్యమని పేర్కొంటూ మద్రాసు హైకోర్టు తీర్పును సమర్థించింది. తమిళనాడులో ఆర్ఎస్ఎస్ ర్యాలీలు నిర్వహించుకోవచ్చని తెలిపింది.

# డ్రోన్లద్వారా అక్రమాయుధాలు సరఫరా ప్రపంచ శాంతికి ముప్ప

## భద్రతా మండలి సమావేశంలో శాశ్వతప్రతినిధి రుచిరా కాంబోజ్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** భారత్‌కు పొరుగుదేశాలనుంచి డ్రోన్లసాయంతో అక్రమ ఆయుధాలు సరఫరా అవుతున్నాయని, ఇవి ఉగ్రవాదులకు చేరవేస్తున్నాయని ఐక్యరాజ్యసమితిలోని శాశ్వతప్రతినిధి రుచిరాకాంబోజ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ శాంతి భద్రతలకు ఈ చర్యలు విఘాతం కలిగిస్తాయని అన్నారు. కొన్ని దేశాలు అక్రమ స్వార్థపూరిత ప్రయోజనాలకోసం ఉగ్రవాదాన్ని పెంచపోషిస్తున్నాయని, ఉగ్రవాదులతో కుమ్మక్కయి సరిహద్దుదేశాలకు డ్రోన్లసాయంతో ఆయుధాలను చేరవేస్తున్నాయని, ఈచర్యలు ఎంతోప్రమాదకరమని పేర్కొన్నారు. ప్రభుత్వాల మద్దతులేకుండా ఇలా అక్రమరవాణాకు వీలుండదని ఆమె చెప్పారు. పాకిస్థాన్‌ను పరోక్షంగా ఆమెప్రస్తావించారు. ఐక్యరాజ్యసమితిభద్రతా మండలికి ఇపుడు రష్యా అధ్యక్షస్థానంలో ఉంది. భద్రతామండలి సమావేశంలోనే కాంబోజ్ ఈ వ్యాఖ్యలుచేసారు. అంతేకాకుండా ఆయుధాల ఎగుమతులు,మిలిటరీ సామగ్రి ఎగుమతులపై ఆయా దేశాల్లోజరిగిన అంతర్జాతీయ ఒప్పందాలనుసైతం ఉల్లంగిస్తున్నాయని ఆమె ధ్వజమెత్తారు. ఈ చర్యలకు ఆదేశాలు, అవికుమ్మక్కవుతున్న ఉగ్రవాద సంస్థలే మూల్యం చెల్లించుకుంటాయన్నారు. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమే ఈచర్యలని వీటిల్ల భౌగోళిక ఉద్రిక్తతలు మరింతగాపెరుగుతాయని వీటినిఅలక్ష్యంచేయకూడదని అన్నారు. ఇలాంటి హెచ్చరికలుఅనేకసార్లు ఎదురయినా సరే భారత్ ధీటుగా ఎదుర్కొన్నదన్నారు. ఉగ్రవాదసంస్థలు చిన్నమొత్తంలోకొనుగోలుచేస్తున్న ఆయుధాలే ఇందుకు ఉదాహారణ అని అయితే వీటికిప్రభుత్వ మద్దతులేకుండా ఎలా అందుతాయన్నారు. ప్రస్తుతం భారత్‌కు సరిహద్దులనుంచి అక్రమంగా ఆయుధాలు సరఫరా అవుతున్నాయని, డ్రోన్లను వినియోగించి వీటిని చేరవేస్తున్నట్లు తెలిపారు. అధికార యంత్రాంగం మద్దతులేకుండా ఇలాంటివి ఎప్పటికీ జరగవని ఆమె స్పష్టంచేసారు. భారత సరిహద్దుల్లో పాకిస్తాన్‌వైపునుంచి వస్తున్న డ్రోన్లను సరిహద్దుభద్రతాదళం సిబ్బంది ఇటీవల కూల్చివేసి ఆయుధాలు, మత్తు పదార్థాలను స్వాధీనంచేసుకున్న సంగతి తెలిసిందే. ఇలాంటి చర్యలను అంతర్జాతీయ వేదికలు నిస్సందేహంగా ఖండించాల్సిందేనని రష్యా ప్రతినిది వాస్సిలీ నెబెన్‌జియా భద్రతా మండలిలో చెప్పారు. ఇలాంటి ఆయుధాలు ఇపుడుయుద్ధభూమిలో రష్యా స్వాధీనంచేసుకున్నవేనని రష్యా లేదా రష్యాసానుకూల సంస్థలనుంచే సరఫరా అవుతున్నట్లు అమెరికా రాయబారి రాబర్ట్ వుడ్ ప్రత్యారోపణలుచేసారు. రష్యా తాము స్వాధీనంచేసున్న ఆయుధాలను వేర్పాటువాదులకు తూర్పు ఉక్రెయిన్‌లో సరఫరాచేస్తోందని ఇలాంటివి ఎంతోప్రమాదకరమని పేర్కొన్నారు. ఇరాన్‌కూడా రష్యాకు మానవరహిత వాహనాలుసరఫరాచేసిందని, ఉత్తరకొరియానుంచి కూడా రష్యాకు ఇదే తరహాలో ఆయుధాలు అందుతున్నాయని ఉక్రెయిన్‌పై ఈ అక్రమ ఆయుధాలతోనే రష్యా దాడులుచేస్తోందన్నారు.

# క్షీణిస్తోన్న పుతిన్ ఆరోగ్యం



**మాస్కో, ఏప్రిల్ 11:** ఉక్రెయిన్‌పై గత ఏడాది యుద్ధంప్రారంభించినప్పటినుంచి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ ఆరోగ్యంపై రకరకాల ప్రచారం వ్యాప్తిలోకి వచ్చింది. పుతిన్ ఆరోగ్య సమస్యలపై ఇపుడు ప్రపంచదేశాలుసైతం చర్చించుకునే స్థాయికి ఆయన ఆరోగ్యం చేరింది. రష్యా అధ్యక్షుడికి విపరీతమైన తలనొప్పి వస్తుంటుందని, చూపు మందగించిందని, నాలుగ కూడా మందకొడితనంతో ఉన్నట్లు వైద్యులు తెలిపినట్లు మెట్రో వార్తాసంస్థప్రకటించింది. రష్యా అధ్యక్షుడు ఆరోగ్యం క్షీణిస్తోందన్న వార్తలపై ఇపుడు తాజా అప్‌డేట్ వెలువడంతో ఈ చర్చలకు తెరపడింది. పుతిన్‌కు రంగురుచి వాసన కూడా తెలియడంలేదని, ఆయన కుడి మోచేయి, కాళ్లకు స్పర్శ తెలియడంలేదని అందువల్ల ఆయనకు అత్యవసరంగా వైద్యచికిత్సలు అవసరమని తెలిపారు. అంతేకాకుండా ఆయనకు స్పర్శజ్ఞానం పాక్షికంగానే ఉందని ఆయన కుడిమోచేయి, కుడికాలువద్ద ఈ పరిస్థితి కనిపిస్తోందని వెంటనే చికిత్స అవసరం అవుతుందని వైద్యుల బృందం ఇప్పటికే ప్రాథమిక చికిత్సచేసారని, వెంటనే మరింత చికిత్సలకోసం సుదీర్ఘకాలం విశ్రాంతికూడా అవసరమని వైద్యులు చెప్పినట్లు సమాచారం. అయితే పుతిన్ విశ్రాంతి తీసుకోడానికి నిరాకరించారని, ఉక్రెయిన్‌పై దండయాత్ర పూర్తి అయ్యేంత వరకూ తనకు విశ్రాంతి ఉండదని చెపుతున్నట్లు తెలుస్తోంది. పుతిన్ ఆరోగ్యంపై ఆయన బంధువులు మరింత ఆందోళన చెందుతున్నారు. గత ఫిబ్రవరిలోనే పుతిన్ అసహజంగానే కాళ్లను కదిలిస్తుండటం కనిపించింది. బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకోను కలిసిన సమయంలో పుతిన్ కాళ్లు తరచూ కదుపుతుండటాన్ని వైద్యులు గుర్తించారు. స్పానిస్ న్యూస్ ఏజెన్సీ అయితే పుతిన్ పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్నారని, కేన్సర్ కూడా ఆయనకు సోకిందని వెల్లడించింది. క్రెమ్లిన్‌నుంచే రహస్య సమాచారం తమకు అందిందని కూడా ఉటంకించింది. పార్కిన్‌సన్ వ్యాధి ఆరంభదశలో ఉందని, క్రమేపీ పెరుగుతూ పోతోందని కూడా పత్రిక కథనం ప్రచురించింది. అయితే రష్యా పుతిన్ విదేయులు మాత్రం పుతిన్ ఆరోగ్యపరంగా పటిష్టంగా ఉన్నారంటూ చెపుతున్నారు.

# యుద్ధానికి మేం సిద్ధం : చైనా - తైవాన్‌పై దూకుడు పెంచిన డ్రాగన్



**బీజింగ్,ఏప్రిల్ 11:** తైవాన్ విషయంలో చైనా దూకుడు పెంచింది. చైనా ఇటీవల చేపట్టిన యుద్ధ విన్యాసాలతో ఆ ప్రాంతం మరోసారి ఉద్రిక్తంగా మారింది.' ఆపరేషన్ జాయింట్ స్వర్డ్ పేరుతో తైవాన్ చుట్టూ మూడు రోజులపాటు భారీస్థాయిలో చేపట్టిన సైనిక విన్యాసాలను సోమవారంతో ముగించిన చైనా..తాము యుద్ధానికి సిద్ధమని ప్రకటించింది.' యుద్ధం ఏ క్షణంలో మొదలైనా పోరాడేందుకు మా బలగాలు సర్వసన్నద్ధంగా ఉన్నాయి. తైవాన్ స్వాతంత్ర్యం కోసం జరిగే ప్రయత్నాలతోపాటు, అందుకు మద్దతు ఇచ్చే విదేశాల జోక్యాన్ని తుత్తునియలు చేస్తాం అని చైనా సైన్యం ఓ ప్రకటనలో హెచ్చరించింది. తాజా సైనిక విన్యాసాల్లో చైనా ప్రధానంగా గగనతల పోరాట సామర్థ్యాలపై దృష్టి సారించింది. తొలిసారి జె 15 యుద్ధ విమానాలు అందులో పాల్గొన్నాయి. అవి చైనా నౌకాదళానికి చెందిన విమాన వాహకనౌకల నుంచి ఎగిరి తైవాన్ గగనతలంలోకి ప్రవేశించాయి. తైవాన్‌ను చుట్టుముట్టి దాడి చేసే సన్నాహాల్లో భాగంగానే వాటిని విన్యాసాల్లో చైనా వినియోగించిందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 24 గంటల వ్యవధిలో ఏకంగా 35 యుద్ధ విమానాలు తైవాన్ జలసంధిలోని మీడియన్ లైన్‌ను దాటినట్లు తెలుస్తోంది. వాటిలో జె 16, జె 1, సు 30 తదితర లోహ విహంగాలు ఉన్నట్లు సమాచారం. తాజా విన్యాసాల్లో షాండాంగ్ విమాన వాహకనౌకను కూడా పసిఫిక్ మహాసముద్రంలో చైనా ఉపయోగించింది. యుద్ధం జరిగితే తైవాన్‌కు సాయం చేయడానికి విదేశీ సైన్యాలేవీ రాకుండా అడ్డుకునే ప్రణాళికల్లో భాగంగానే షాండాంగ్ సన్నద్ధతను చైనా పరీక్షించినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. తాజా పరిణామాలపై తైవాన్ రక్షణశాఖ స్పందించింది. వివాదాలు తలెత్తకుండా, పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారకుండా ఉండేందుకే తాము ఓర్పుతో వ్యవహరించినట్లు పేర్కొంది.

# ల్యాండ్ ఫర్ జాబ్స్ కేసులో ఇడి ముందు హాజరైన తేజస్వియాదవ్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** ఆర్‌జెడి అధినేత లాలూప్రసాద్‌యాదవ్ కుమారుడు, బీహార్ డిప్యూటీ సిఎం తేజస్వీయాదవ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఎదుట మంగళవారం హాజరయ్యారు. ల్యాండ్ ఫర్ జాబ్స్ స్కాంకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆయణ్ని ఇడి అధికారులు ప్రశ్నించారు. ఉదయం 10..45 సమయంలో తేజస్వీ ఢిల్లీలోని ఇడి కార్యాలయానికి వెళ్లారు. ఈ కేసుకు సంబంధించి సిబిఐ కూడా గత నెలలోనే తేజస్వీని ప్రశ్నించింది. తనను అరెస్ట్ చేయబోమని సిబిఐ ఢిల్లీ కోర్టుకు చెప్పిన తర్వాత తేజస్వీ విచారణకు హాజరయ్యారు. ఇప్పుడు ఇడి అధికారుల ముందు విచారణకు హాజరయ్యారు. మార్చి 25న తేజస్వీ సోదరి, ఎంపి మీసాభారతిని కూడా ఇడి ప్రశ్నించింది. లాలూప్రసాద్ యాదవ్ రైల్వేమంత్రిగా ఉన్నపుడు కొందరు అభ్యర్థుల వద్ద భూములు తీసుకొని రైల్వే ఉద్యోగాలు ఇప్పించారనే ఆరోపణలొచ్చాయి. దీనినే ల్యాండ్ ఫర్ జాబ్స్‌స్కాంగా పిలుస్తున్నారు. ఈ స్కాం ద్వారా పొందిన ఆస్తుల విలువ రూ.600 కోట్లుగా ఇడి అంచనా వేసింది.

## ప్రపంచంతో తెలంగాణ విద్యార్థులు పోటీ పడేలా

# ఉన్నత విద్యావకాశాల కల్పన

### విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

### ఒయులో నూతన హాస్టల్ భవనానికి శంకుస్థాపన చేసిన మంత్రులు


ఒయులో నూతన హాస్టల్ భవనానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మహమూద్‌అలి, వైస్‌చాన్స్‌లర్ ప్రొ.రవీందర్‌యాదవ్ తదితరులు

**హైదరాబాద్ (తార్నాక), ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యార్థులు ప్రపంచంతో పోటి పడేలా ఉన్నత విద్యా అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల వద్ద రూ. 39.50 కోట్ల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేయనున్న హాస్టల్ భవనానికి హోంమంత్రి మహమూద్ అలి, ఎమ్మెల్సీ సురభి వాణి దేవి, వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్‌తో కలిసివారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు. విభిన్న రంగాల్లో ఆణి ముత్యాలను అందించిన ఓ.యూ అభివృద్ధికి అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అనంతరం హోంమంత్రి మహమూద్ అలి మాట్లాడుతూ కేవలం ఆరు నెలల వ్యవదిలోనే ఓ.యూలో మౌలిక వసతుల కోసం రూ.113 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులను ప్రభుత్వం ప్రారంభించిందని అందులో వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ కృషి ఎంతో ఉందన్నారు. వందేళ్ల చరిత్ర కల్గిన ఓ.యూ లో గతంలో ఎన్నడు లేనివిధంగా పెద్ద ఎత్తున మౌలిక వసతుల కల్పన జరుగుతోందని వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో సుముచిత స్థానం కల్పిస్తుందన్నారు. త్వరలో రూ.40 కోట్లతో మరో హాస్టల్‌ను ప్రారంభించుకోబుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఈడబ్ల్యూ ఐడిసీ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. లింబాద్రి, రిజిస్ట్రార్ ప్రొ.పి.లక్ష్మినారాయణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరాం వెంకటేశ్, ప్రొ.జి.మల్లేశం, ప్రొ.మంగునాయక్, డా. చలమల్ల వెంకటేశ్వర్లు, ప్రొ.ప్యాట్రిక్‌తో పాటు ఆయా విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.


విడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న డిజిపి అంజనీకుమార్

## జాతీయ ఉత్తమ పోలీసుస్టేషన్ల అవార్డులకు కృషి చేయాలి

### కమిషనర్లు, ఎస్‌పిలకు డిజిపి ఆదేశం

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** కేంద్ర హోం శాఖ 2024 సంవత్సరంలో ఇచ్చే ఉత్తమ పోలీసు స్టేషన్ల అవార్డు పొందేందుకు రాష్ట్రంలోని అన్ని పోలీసు స్టేషన్ల అధికారులు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని డిజిపి అంజనీ కుమార్ కోరారు. ఇందుకు సంబంధించి కార్యాచరణను రూపొందించుకుని కచ్చితంగా అ మలు చేసి ఫలితాలు అందుకోవాలని ఆయన కోరారు. మంగళవారం నాడు ఆయన రాష్ట్రంలోని పోలీసు కమిషనర్లు, ఎస్‌పిలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇదే అంశం పై మాట్లాడారు. గతంలో తెలంగాణ నుంచి పంజాగుట్ట, నారాయణ్‌పూర్, చొప్పదండి, జమ్మికుంట, ఆలేరు పోలీసు స్టేషన్లకు జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు అందాయని ఆయన తెలిపారు. ఈ ఏడాదిలో మొదటి నాలుగు నెలల్లో రాష్ట్రంలో మెరుగైన పోలీసింగ్ విధానాలను అనుసరించి 30 పోలీసు స్టేషన్లను ఎంపిక చేశామని, వీటితో పాటు ఇతర పోలీసు స్టేషన్లు కూడా జాతీయ అవార్డుల కోసం పోటీ పడాలని డిజిపి కోరారు. సిసిటిఎన్ఎస్ డాటా ప్రాతిపదికన 80 మార్కులు కేటాయిస్తారని, మిగతా 20 మార్కులు మౌలిక వసతుల, పౌరుల ఫీడ్ బ్యాక్ నుంచి వుంటాయని ఆయన తెలిపారు. ఈ విషయంలో కమిషనర్లతో పాటు ఎస్‌పిలు, డిఎస్‌పిలు చురు కైన పాత్ర వహించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మహిళా భద్రతా విభాగం అదనపు డిజి శిఖా గోయల్, సిఐడి చీఫ్ మహేష్ భగవత్, రాచకొండ కొత్వాల్ డిఎస్ చౌహాన్, హైదరాబాద్ రేంజి ఐజి షా నవాజ్ ఖాసీం, పర్సనల్ విభాగం ఐజి కమలాసన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### చెరువులోపడి

## ఇద్దరు మహిళా కూలీలు మృతి

**చండూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు చెరువులో పడి ఇద్దరు మహిళా కూలీలు మరణించిన సంఘటన చండూరు మండలం దోనిపాముల గ్రామంలో మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఉపాధి హామి వందరోజుల పనులకు వెళ్లిన సూర లక్ష్మమ్మ(65), చిలకరాజు లింగమ్మ (65) ఇద్దరు మహిళలు పని ముగిసిన తరువాత చేతులు ,కాళ్లు కడుక్కుందామని పక్కనే ఉన్న చెరువులోని వెళ్లారు.ప్రమాదవశాత్తు కాలుజారి చెరువు గుంతలో పడి మృతి చెందారు.సంఘటనా స్థలానికి ఎమ్మార్వో అర్చనరెడ్డి ,పోలీసులు చేరుకున్నారు.సూర లక్ష్మమ్మకు ఇద్దరు కుమారులు ఉండగా, చిలకరాజు లింగమ్మ ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

## నేటి నుంచి 1-9 తరగతి విద్యార్థులకు ఎస్‌ఏ-2 పరీక్షలు

### 19న ఆప్షనల్ హాలీడే అయితే 18న పరీక్ష నిర్వహించాలి

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఉన్న విద్యార్థులకు నేటి(బుధవారం) నుంచి సమ్మేటీవ్ అసెస్‌మెంట్(ఎస్ఏ)-2 పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్షలు 20 వరకు కొనసాగుతాయి. 23న ఎస్ఏ-2 ఫలితాలను విద్యార్థులకు వెల్లడిస్తారు. ఈ ఏడాది 2022-23 విద్యా సంవత్సరంకు సంబంధించి ఏప్రిల్ 24 చివరి పనిదినంగా పాఠశాల విద్య శాఖ ప్రకటించింది. ఈ నెల 25 నుంచి వేసవి సెలవులుగా ఇప్పటికే ప్రకటించారు. అయితే నేటి నుంచి ప్రారంభమయ్యే ఏఎస్-2 పరీక్షలకు సంబంధించి గతంలో ప్రకటించిన షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చేశారు. గత షెడ్యూల్‌లో 8, 9 తరగతులకు సంబంధించిన భౌతికశాస్త్రం, జీవశాస్త్రం పరీక్షలను వేర్వేరు రోజుల్లో నిర్వహించాలని నిర్ణయించారు. అయితే మారిన షెడ్యూల్ ప్రకారం రెండు పరీక్షలను ఒకే రోజు నిర్వహించనున్నట్టు ఎస్‌సీఈఆర్‌టీ ప్రకటిచింది. ఈ నెల 19న ఆప్షనల్ హాలీడే కనుక ఉంటే ఆ రోజు నిర్వహించాల్సిన పరీక్షను ఒక రోజు ముందుగానే అంటే ఈ నెల 18నే నిర్వహించాలని సూచించింది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 1 నుంచి 9వ తరగతి వరకు చదివే విద్యార్థులు సుమారు 55 లక్షల మంది విద్యార్థులు ఉంటారు.

### ధర్మపురి 'స్ట్రాంగ్ రూం' తాళాలు మాయంపై

## సిఇసికి లేఖ రాసిన నిరంజన్

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** ధర్మపురి అసెంబ్లీ ఎన్నికలు 2018లో కొన్ని పత్రాలను సమర్పించాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని, అయితే ఈవిఎం స్ట్రాంగ్ రూం తాళాలు మాయం అయ్యాయని, వీటిని ఎవరు పట్టించుకోవడం లేదని కేంద్రం పేర్కొంటూ కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారి రాజీవ్‌కుమార్‌కు టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ లేఖ రాసారు. 2018 లక్ష్మణ్‌కుమార్ కాంగ్రెస్ పార్టీ తరుపున, బిఆర్ఎస్ అభ్యర్తి కొప్పులు ఈశ్వర్‌పై పోటీచేశారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా 441 ఓట్ల తేడా ఉన్నందున రీ కౌంటింగ్ కోసంన డిమాండ్ చేశారు. కానీ రిటర్నింగ్ అధికారి అవేవి పట్టించుకోకుండా టిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు అనుకూలంగా ప్రకటించారన్నారు. రీకౌంటింగ్ చేయాలని కోరుతూ హైకోర్టును లక్ష్మణ్ ఆశ్రయించాడని, అయితే ఏప్రిల్ 11, 2023లోగా సిసిటిపి ఫుటేజీలు, ఎన్నికల ప్రక్రియలతో పాటు 17ఏ,17సిలకు సంబందించి పత్రాలను సమర్పించాలని కోర్టు ఆశ్రయించిందన్నారు. జగిత్యాల జిల్లా మల్యాల మండలం విఆర్‌కె కళాశాలలో మూడు స్ట్రాంగ్ రూంలలో ఈవిఎంలను, ఎన్నికల పత్రాలను భద్రపరిచారన్నారు.

### నేటి నుంచి గురుకుల పోస్టులకు

# ఒటిఆర్ నమోదు ప్రారంభం

### తద్వారా అర్హత కలిగిన పోస్టులకు దరఖాస్తు సులువు

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ గురుకుల సొసైటీల్లోని బోధన, బోధనేతర పోస్టుల భర్తీ కోసం నిర్వహించే పరీక్షలకు దరఖాస్తు చేసుకోవాలంటే.. ప్రతి ఒక్కరూ కూడా వన్ టైమ్ రిజిస్ట్రేషన్(ఓటీఆర్) నమోదు చేసుకోవాలి. ఇందుకు సంబంధించిన ఓటీఆర్ నమోదును నేటి(బుధవారం) నుంచి గురుకుల రిక్రూట్‌మెంట్ బోర్డు ప్రారంభించనుంది. ఓటీఆర్ నమోదు ఎటువంటి రుసుం వసూలు చేయడం లేదు. ఓటీఆర్ ద్వారా వచ్చే నంబర్‌తో గురుకుల బోర్డు ప్రకటించిన నోటిఫికేషన్ల వారీగా అర్హత కలిగిన పోస్టులకు నేరుగా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నారు. ఓటీఆర్‌కు సంబంధించిన టెస్టింగ్ ప్రక్రియను గురుకుల రిక్రూట్‌మెంట్ బోర్డు ఇప్పటికే పూర్తి చేసినట్టు తెలిసింది. ఎటువంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు రిక్రూట్‌మెంట్ బోర్డుకు సంబంధించిన అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలోని వివిధ గురుకులాల్లో 9231 పోస్టుల భర్తీ కోసం 9 నోటిఫికేషన్లను జారీ చేసిన విషయం తెలిసిందే. కేటగిరీల వారీగా ఆయా పోస్టులకు ఈ నెల 17 నుంచే ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. అయితే పోస్టులకు దరఖాస్తు చేయాలంటే ఓటీఆర్ తప్పనిసరి. ఓటీఆర్ నంబర్ ఉంటేనే పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అభ్యర్థులకు అర్హత లభిస్తుంది. ఓటీఆర్ లేకుండా నేరుగా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం లేదు. కాబట్టి గురుకుల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు ప్రతిఒక్కరూ కూడా ఓటీఆర్‌ను నమోదు చేసుకోవాల్సిందేనని రిక్రూట్‌మెంట్ బోర్డు అధికారులు స్పష్టం చేశారు. ఓటీఆర్ నమోదు చేసుకున్న తరువాత అభ్యర్థికి ఒక యూనిక్ ఐడీ నంబర్‌ను కేటాయిస్తారు. ఆ నంబర్ ద్వారా అభ్యర్థి తాను .. తన విద్యార్హతల మేరకు ఎన్ని పోస్టులకు అర్హత కలిగి ఉంటాడో.. దానిని బట్టి ఆయా నోటిఫికేషన్లకు దరఖాస్తు చేసుకోవడానికి సులువు అవుతుంది. ఇప్పటికే తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) కూడా ఓటీఆర్ కేటాయిస్తోంది. ఓటీఆర్ ద్వారా అభ్యర్థి అర్హతల మేరకు కమిషన్ జారీ చేసే నోటిఫికేషన్లకు నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవడం జరుగుతుంది. ఇప్పుడు గురుకుల రిక్రూట్‌మెంట్ బోర్డు కూడా అదే పద్ధతిలో ఓటీఆర్‌ను అమలు చేస్తోంది. ఇప్పుడు జారీ చేసిన నోటిఫికేషన్లతోపాటు భవిష్యత్‌లో జారీచేసే నోటిఫికేషన్లకు కూడా ఇదే నంబర్‌తో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.

### మంచిర్యాలలో 14న జరిగే బహిరంగసభను

## విజయవంతం చేయాలి

### ఎఐసిసి కార్యదర్శి రోహిత్‌చౌదరి

**నస్పూర్, ప్రభాతవార్త:** దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నిరంతరం పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీకి మద్దతుగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర మంచిర్యాల చేరుకున్న సందర్భంగా ఈ నెల 14న అంబేద్కర్ జయంతి రోజున మంచిర్యాల జిల్లా నస్పూర్ పట్టణంలోని నిర్వహించే భారీ బహిరంగ సభకు పెద్దఎత్తున ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు, ప్రజాస్వామ్య వాదులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డిలు పిలుపునిచ్చారు. మంగళవారం సభాప్రాంగణం ఏర్పాట్లను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాటాడారు. దేశ సంపదను కార్పొరేట్‌వ్యక్తులకు దోచిపుడుతున్న ప్రధాని మోడిని ప్రశ్నిస్తున్న రాహుల్‌గాంధీ పట్ల బిజేపి కక్షపూరితంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. అదానీ ఆస్తులపై జేపీసీ వేయాలని కోరిన రాహుల్ గాంధీని సభలో లేకుండా చేసే కుట్రలో భాగమే ఈ అనర్హతవేటు అని పేర్కొన్నారు. కేంద్రంలో మోడి ప్రభుత్వం సాగిస్తున్న కుట్రలను వ్యతిరేకిస్తూ రాహుల్ గాంధీకి మద్దతుగా నిర్వహించే ఈ భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే హాజరవుతున్నట్లు వెల్లడించారు. భట్టి పాదయాత్ర చేసిన గ్రామాలను పరిశీలిస్తే ఈ జిల్లా అభివృద్ధి పట్ల ఈ ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లుగా కనిపించిందన్నారు. పోడు భూముల సమస్య, సింగరేణి ప్రవేటీకరణ, ప్రాణహిత ప్రాజెక్టును చంపేయడంతో బీడు భూములుగా మారిన పంట పొలాలు, కాళేశ్వరం ప్రాజెక్టుతో నీట మునుగుతున్న పంట పొలాల సమస్యలు అనేకం వెలుగు చూశాయాన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గాలి అనిల్ కుమార్, పీసీసీ జనరల్ సెక్రటరీ నెమిండ్ల శ్రీనివాస్, భూపాలపల్లి డిసిసి అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, జగిత్యాల డిసిసి అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, హనుమకొండ డిసిసి అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి జి లోకేష్ యాదవ్, టీపీసీసీ సెక్రటరీ కొత్త కురువ శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిట్‌కు మంత్రి కెటిఆర్ చైర్మన్‌లా ఉంది

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి



**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ అంశంపై బిఆర్ఎస్, బిజెపి మధ్య రాజకీయా డ్రామా నడుస్తున్నదని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. టిఎస్‌పిఎస్‌సి చైర్మన్, సెక్రటరీలపై చర్యలు తీసుకోకుండా కింది స్థాయి ఉద్యోగుల వరకే పరిమితం చేసే ప్రయత్నం జరుగు తుందన్నారు. సిట్ మంత్రి కెటిఆర్ చెప్పినట్లే పనిచేస్తుందని, సిట్‌కు చైర్మన్ కెటిఆర్‌లా ఉందన్నారు. సిరిసిల్లాలో ఎంత మంది రాసారో, ఎన్ని మార్కులు వచ్చాయో ఎలా తెలుసునన్నారు. సిట్ విచారణ చేసిన రిపోర్టు సిఎంకు లేకపోతే కోర్టుకు ఇవ్వాలన్నారు. కేబినెట్ సమావేశం నిర్వహించి సిఎం చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశామని, ఈనెల 18న ఇందిరాపార్కు వద్ద నిరసన దీక్ష చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. రాష్ట్రంలో రాజకీయ పునరేకరణ జరుగుతుందని, విద్యార్థి సంఘాలు, నిరుద్యోగ సంఘాలు పాల్గొనాలన్నారు. టిఎస్‌పిఎస్ పేపర్ లీకేజీపై హైకోర్టులో మంగళవారం విచారణ జరిగిందని, సీల్డ్ కవర్‌లో వివరాలు హైకోర్టుకు అందించామన్నారు. తదుపరి విచారణ 24కు వాయిదాపడిందన్నారు. నిరుద్యోగుల ఇందిరాపార్కు వద్ద నిర్వహించే దీక్షలో పాల్గొనాలన్నారు.

## మూడు డిమాండ్లతో నిరుద్యోగ మార్చ్ నిర్వహిస్తున్నాం

### వరంగల్‌లో 15న నిరుద్యోగ మార్చ్‌కి శ్రీకారం: మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా మూడు డిమాండ్‌లో నిరుద్యోగ మార్చ్‌కి శ్రీకారం చుడుతున్నామని బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. మంగళవారం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. వరంగల్‌లో ఈనల 15న నిరుద్యోగ మార్చ్‌కి శ్రీకారంచుడుతున్నామని తెలిపారు. సిట్ మీద ప్రజలకు విశ్వాసం లేదని, అందుకే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరుతున్నట్లు తెలిపారు. నష్టపోయిన ప్రతి నిరుద్యోగికి రూ.లక్ష రూపాయలు బ్యాంకు ఖాతాల్లో వేయాలన్నారు. ఉమ్మడి పది జిల్లాలో నిరుద్యోగల మార్చ్‌లను నిర్వహిస్తామని స్పష్టం చేశారు. 18న మహబూబ్‌నగర్‌లో ఉంటుందన్నారు.నియామకాలు పూర్తయితే జీతాలు ఇవ్వాల్సి వస్తుందని అందుకే ఉద్యోగ ప్రకటనలు జాప్యం చేసిందన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో ఆరునెలల నుంచి పాలన పడకేసిందని, 1200 ఫైళ్లు ముఖ్యమంత్రి ఫాంహౌజ్‌లో సంతకం కోసం పడిగాపులు కాస్తున్నాయన్నారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఉన్నారా? లేదా అన్నది సందేహం కలుగుతుందన్నారు. లిక్కర్ రాణిని ఎలా కాపాడాలి, లీక్ వీరుడు ఎలా వెనకేసుకు రావాలనే కెసిఆర్ ఆలోచన అన్నారు. ఆత్మీయ సమ్మేళనాలు ఉద్యమకారులు, విద్యార్థులు, ఉద్యోగ సంఘాలతో పెట్టే దమ్ముందా అంటూ కెసిఆర్‌కు సవాల్ విసిరారు. ముసుగు కోవర్టు రాజకీయాలపై ప్రజలు లోతుగా ఆలోచన చేస్తున్నారని, త్వరలో కెసిఆర్ సర్కార్‌ను తరిమి కొడతారన్నారు.

## 16న మోడల్ స్కూళ్ల అడ్మిషన్ టెస్ట్

### 70,041 మంది విద్యార్థులు దరఖాస్తు

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మోడల్ స్కూల్స్‌లో ప్రవేశాల కోసం ఈ నెల 16న ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు 6వ తరతిలో ప్రవేశాల కోసం పరీక్షను నిర్వహిస్తుండగా.. మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మిగిలిపోయిన సీట్ల కోసం పరీక్షను నిర్వహించనున్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 70,041 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 6 నుంచే తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులందరూ కూడా తప్పకుండా మాస్కులను ధరించాలని అధికారులు సూచించారు. కొవిడ్-19 నేపథ్యంలో సోషల్ డిస్టెన్స్‌ను పాటించాలని సూచించారు. ఇప్పటి వరకు హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోని విద్యార్థులు.. వెంటనే డౌన్‌లోడ్ చేసుకోవాలని అధికారులు సూచించారు. ఎటువంటి టెన్షన్ లేకుండా విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షకు హాజరు కావాలని సూచించారు.


సమావేశంలో మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్

## పేపరు లీక్‌పై ఆధారాలతో వస్తా

### అమరుల స్తూపం వద్దకు రండి

### సిఎం దోషి: ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దమ్ముంటే అమరవీరుల స్తూపం వద్దకు రావాలని టీఎస్‌పిఎస్‌సి పేపర్ లీకులకు సంబంధించిన ఆధారాలతో నేను అక్కడికి వస్తానని బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సవాల్ విసిరారు. నిరుద్యోగ భరోసా కార్యక్రమం మంగళవారం దిల్‌సుక్‌నగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పేపర్ లీక్‌పై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రి దోషి అని ఆరోపించారు. పేపర్ లీక్‌పై సుప్రీంకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పరీక్ష పేపర్లను రాష్ట్ర ప్రబుత్వం వ్యాపారంగా మార్చి అమ్ముకుంటుందని ఆరోపించారు. గ్రూప్ 1కు సంబంధించిన అన్ని పరీక్షలను వెంటనే రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. సిట్ ద్వారా నిరుద్యోగులకు న్యాయం జరగదన్నారు. టిఎస్‌పిఎస్‌సి బోర్డును పూర్తిగా ప్రక్షాళన చేయకుండా పరీక్షలు నిర్వహించడం సాధ్యం కాదన్నారు. రాష్ట్ర ప్రబుత్వం నిరుద్యోగులను మళ్లీమళ్లీ మోసం చేస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు, నిరుద్యోగులు మరో పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కేసును సిబిఐతో విచారణ చేయించాలని లేకుంటే సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. పేపరు లీకేజీ కేసుకు సంబంధించి నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకూ తమ పోరాటం కొనసాగుతుందని ప్రబుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

# పాలమూరులో బిఆర్ఎస్‌ను ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తాం

- పార్టీ సస్పెన్షన్‌తో నా కిరీటం పడిపోదు...

### నా స్థాయి మరింత పెరిగింది: మాజీ మంత్రి జూపల్లి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** ఉమ్మడి పాలమూరు జిల్లాలోని బీఆర్ఎస్ పార్టీని ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తామని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు హెచ్చరించారు. తెలంగాణ వాదులు ఐక్యతతో పోరాడి రాబోవు ఎన్నికల్లో 13 స్థానాలను సాధిస్తామని జూపల్లి కృష్ణారావు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం కొల్లాపూర్ పట్టణంలోని ఎస్ఎం గార్డెన్‌లో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ జెడ్పీటీసీ హన్మంత్‌నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లాలో 13 స్థానాలు గెలవడంలో తన కృషి ఉన్నదని, అలాంటి వ్యక్తులను బీఆర్ఎస్ పార్టీ దూరంగా ఉంచడం, తెలంగాణ వ్యతిరేక వాదులను పార్టీలో ఉంచుకొని పబ్బం గడుపుతున్నారని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ పాలన, అధికారుల తీరుపై విమర్శిస్తే... వాటికి సమాధానాలివ్వకుండా వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తన ఇష్టమొచ్చినట్లుగా తనపై విమర్శలు చేయడం తగదన్నారు. అడిగిన ప్రశ్నలకు సమాధానమివ్వకుండా తనను పార్టీ నుంచి సస్పెండ్ చేశామని చెప్పడంతో తన కిరీటం క్రింద పడలేదని, తన స్థాయిని పెంచారని జూపల్లి కృష్ణారావు అన్నారు. భూములను కబ్జా చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోకుండా ప్రభుత్వ యంత్రాంగం వారిని వెనకేసుకోస్తుందని దుయ్యబట్టారు. తెలంగాణ వాదులను కేసుల్లో ఇరికించి బూటు కాళ్లతో తొక్కారని, బెల్టులతో కొట్టారని, ఈ విషయంపై ఎస్ఐలు, సీఐలు చేసిన దుర్మార్గాన్ని ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన చివరకు డిజిపి స్థాయికి వెళ్లిన పట్టించుకోలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జరిగిన తప్పులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోతే ఎలా అని ప్రశ్నించారు. తనకు జరిగిన అవమానాలను ట్రస్ట్ భవన్ కేటీఆర్, ఇతర మంత్రుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయిందని, అందుకే తెలంగాణ వాదులంతా బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేక వర్గాలను, సంస్థలను ఐక్యం చేసి రానున్న ఎన్నికల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాలో పోటీ చేసి 13 స్థానాలను తామే దక్కించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కేసీఆర్ కుడి భుజమని, గతంలో తాను పార్టీని నడిపిన రోజు ఎంత మంది ఎమ్మెల్యేలను, ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలను గెలిపించారని ఆయన ప్రశ్నించారు. కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి తన తండ్రి కాంట్రాక్ట్ చేసిన పనికి గతంలో బ్రిడ్జికి సంబంధించి రూ.70లక్షలు ప్రభుత్వం నుంచి నిధులు తీసుకున్నారని, మిగిలిన రూ.5లక్షల కోసం కోర్టులో కేసు శారని, రాష్ట్ర ప్రభుత్వం ఆ కేసును వృధా చేయించి బయట మాట్లాడుకుంటామని చెప్పి ప్రభుత్వ పరంగా ధనాన్ని రూ.26 కోట్ల 36లక్షలకు హర్షవర్ధన్‌రెడ్డి తండ్రికి నిధులు ఇచ్చారని కృష్ణారావు ఆరోపించారు. నేను మంత్రిగా ఉన్నప్పుడు కొల్లాపూర్ నియోజకవర్గంలో మాజీ సంస్థానదీశులు రాజా ఆదిత్య లక్ష్మణ్‌రావు గైరాన్ భూములుగా తమకు చెందినవి కావని, 1600 ఎకరాల భూమి ప్రభుత్వానికి అప్పచెప్పారని, అయితే ఇటీవల ఆ భూముల కోసం తిరిగి తమ భూములను తప్పకు అప్పగించాలని రాజా ఆదిత్య లక్ష్మరావు ధరఖాస్తు పెట్టుకొని అధికారులను కోరితే ఆర్డీఓ జిల్లా కలెక్టర్లు 1600 ఎకరాల భూమిని వారికి చేశారని కృష్ణారావు ఆరోపించారు. ఈ విషయంపై కూడా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించారని ఆయన పేర్కొన్నారు. నిరంజన్‌రెడ్డి తెలంగాణ వ్యతిరేక వర్గాలను వెంటవేసుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. రానున్న ఎన్నికలోల తెలంగాణ వాదుల ఐక్యతతో బీఆర్ఎస్ పార్టీని ఉమ్మడి పాలమూరు జిల్లాలో వారికి స్థానం లేకుండా చేస్తామని జూపల్లి కృష్ణారావు ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో కొల్లాపూర్ కౌన్సిలర్లు, ఎంపీపీ, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, నియోజకవర్గ స్థాయి నాయకులు తదితరులు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జూపల్లి కృష్ణారావు

# స్ట్రాంగ్ రూమ్ తాళంచెవి లేదు.. ఏం చేయాలో చెప్పండి

## హైకోర్టును కోరిన జగిత్యాల కలెక్టర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 11:** ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తాళం చెవి లేనందున తెరవలేకపోయామని... తదుపరి ఏం చర్యలు తీసుకోవాలో తగిన ఆదేశాలు ఇవ్వాలని జగిత్యాల కలెక్టర్ హైకోర్టును కోరారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎన్నిక చెల్లదంటూ కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్ వేసిన పిటీషన్‌పై హైకోర్టులో మంగళవారం మరోసారి విచారణ జరిగింది. ఎన్నికకు సంబంధించిన వీవీ ప్యాట్‌ల రిజిస్టర్లు, సీసీ ఫుటేజీలు రిటర్నింగ్ అధికారికి ఇవ్వాలని ఇటీవల ఎన్నికల కమిషన్‌ను హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల మేరకు వాటిని అప్పగించేందుకు సోమవారం స్ట్రాంగ్ రూమ్‌లను తెరిచేందుకు ప్రయత్నించారు.

తాళం చెవి సరిపోకపోవడంతో ఒక స్ట్రాంగ్ రూమ్ తెరవలేకపోయినట్లు జగిత్యాల కలెక్టర్ యస్మీన్ భాషా హైకోర్టుకు నివేదించారు. తాళం పగులగొట్టాలని భావించినప్పటికీ... కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్ అభ్యంతరం వ్యక్తం చేసినట్లు వివరించారు. తాను రెండు నెలల క్రితమే కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టానని, లోపం ఎక్కడ జరిగిందో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అయితే స్ట్రాంగ్ రూమ్ కు సంబంధించి ఇప్పుడు ఏం చేయాలో తగిన ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టు ను కోరారు. కలెక్టర్ నివేదికపై తమ అభ్యంతరాలను వినాలని లక్ష్మణ్ తరఫు న్యాయవాది కోరడంతో విచారణ బుధవారం నాటికి వాయిదా పడింది.

# పువ్వాడకు మంత్రి కెటిఆర్ పరామర్శ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 11:** సిపిఐ జాతీయ నాయకులు,మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తండ్రి పువ్వాడ నాగేశ్వరరావును ఐటీ,మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పరామర్శించారు. గత రెండు వారాలుగా అస్వస్థతకు గురై హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో నాగేశ్వరరావు చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మంత్రి కెటిఆర్ మంగళవారం ఆయన్ను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మంత్రి కెటిఆర్‌ను చూసి పువ్వాడ నాగేశ్వరరావు భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# తగ్గనున్న చక్కెర ఉత్పత్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:**ఈ ఏడాది దేశంలో చక్కెర ఉత్పత్తి తగ్గే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీంతో గత మూడు వారాలుగ. దేశంలో చక్కర ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ముమ్మందు వీటి ధరలు గరిష్టానికి చేరే వీలుందని అంచనా. వేసవి సీజనులో వినియోగదారుల డిమాండ్ పెరుగుతుండగా, మరోపక్క ఉత్పత్తి తగ్గుతోంది. చక్కెర క్వింటాలుకు కనీసం 200 నుండి 300 రూపాయల వరకూ ఎక్స్‌మిలన చక్కెర ధరలు పెరిగాయి. ఆల్ ఇండియా షుగర్ ట్రేడ్ అసోసియేషన్ 2022-23 మార్కెటింగ్ సంవత్సరానికి గాను అక్టోబరు నుండి సెప్టెంబర్ వరకూ జరిగే చక్కెర ఉత్పత్తి ముందస్తు అంచనా ప్రకారం 34.5 మిలియన్ టన్నులు కాగా దీన్ని మరోసారి 33.5 మిలియన్ టన్నులకు సవరించింది. దీనికి తగినట్లుగా ఇథనాల్‌ను ఉత్పత్తి చేయడానికి చక్కెరను మళ్లించడంతో కొరత ఏర్పడనుంది.

# కొత్తగా 240 వ్యవసాయ కోర్సుల సీట్ల పెంపు

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** తెలంగాణలో వ్యవసాయ కోర్సులకు యువత అసక్తి చూపుతోంది. దీతో వాటికి సంబంధించిన సీట్లను పెంచుతూ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా బిసి సంక్షేమ శాఖకు చెందిన రెండు కళాశాలల్లో కొత్తగా మరో 240 సీట్లను ఏర్పాటు చేసింది. కొత్తగా మంజూరురైన సీట్లతో కలిపి ప్రస్తుతం రాష్ట్రంలో వ్యవసాయ విశ్వ విద్యాలయం, దాని అనుబంధ కళాశాలల్లో 1,480 సీట్లకు పెరిగినట్లయింది.

# మంత్రి హారీశ్‌రావు చొరవతో మొగిలయ్యకు నిమ్స్‌లో చికిత్స

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 11:** వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హారీశ్‌రావు చొరవతో బలగం సినిమా మొగిలయ్యకు నిమ్స్‌లో చికిత్స అందిస్తున్నారు. నిమ్స్ వైద్య బృందం అత్యున్నత వైద్యం అందిస్తున్నారు. రెండు కిడ్నీలు ఫెయిల్యూర్‌తో పాటు,బీపీ,షుగర్‌తో మొగిలయ్య బాధపడుతున్నారు. మంత్రి హారీశ్‌రావు ఆదేశాలతో మెరుగైన వైద్య కోసం వరంగల్ నుంచి నిమ్స్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని నిమ్స్ వైద్యులు తెలిపారు.

# 'విద్యార్థి నిరుద్యోగ మహాదీక్ష'

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకులు ఆర్ఎల్.మూర్తి, టి.నాగరాజు, కోట రమేశ్, ఆనగంటి వెంకటేశ్ ఆధ్వర్యంలో 'విద్యార్థి నిరుద్యోగ మహాదీక్ష' కార్యక్రమం మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కు వద్ద జరిగింది.కోట రమేశ్ అధ్యక్షత జరిగిన ఈ ఆందోళనలో పలు డిమాండ్‌లైన టిఎస్‌పిఎస్‌సి పేప్ లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జ్‌తో సమగ్రమైన విచారణ జరిపించాలని, నష్టపోయిన నిరుద్యోగులకు నెలకు రూ.20వేల నష్టపరిహారం ఇవ్వాలని, తక్షణమే సిఎం స్పందించి నిరుద్యోగులకు భరోసా ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందించాలనని, టిఎస్‌పిఎస్‌సిని తక్షణమే ప్రక్షాళన చేయాలని, 10వ తరగతి హిందీ పేపర్‌బయటకు రావడంపై బండసంజయ్ పాత్రపై సమగ్రమైన విచారణ జరిపించాలని నినాదాలు చేశారు.

# ఎస్ఎస్‌సి పరీక్షల్లో ముగ్గురు సర్వీస్ నుంచి తొలగింపు

## ఆరుగురు సస్పెన్షన్.. 9 మంది విధుల నుంచి తొలగింపు

## 16 మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 3 నుంచి ప్రారంభమైన ఎస్ఎస్‌సీ పరీక్షలు సోమవారంతో ముగిశాయి. మొత్తం 6 పరీక్షల్లో కలిపి 16 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. ఎస్ఎస్‌సీ పరీక్షల్లో రాష్ట్ర వ్యాప్తంగా ముగ్గురు ఇన్విజిలేటర్లను సర్వీస్ నుంచి తొలగించినట్టు ప్రభుత్వ పరీక్షల ఇన్‌ఛార్జ్ డైరక్టర్ లింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 3 నుంచి రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షలు ప్రారంభమైన విషయం తెలిసిందే. సోమవారంతో పరీక్షలు ముగియగా.. చివరి పరీక్ష అయిన సాంఘీకశాస్త్రం పరీక్షకు 99.63 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. చివరి రోజు పరీక్షలో 3 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. ఎస్ఎస్‌సీ పరీక్షల సందర్భంగా ముగ్గురు ఇన్విజిలేటర్లను సర్వీస్ నుంచి తొలగించగా.. ఇద్దరు సీఎస్‌లను, ఇద్దరు డీవోలను, ఇద్దరు ఇన్విజిలేటర్లను సస్పెండ్ చేశారు. మరో ముగ్గురు సీఎస్‌లను, ముగ్గురు డీవోలను, ముగ్గురు ఇన్విజిలేటర్లను పరీక్షల విధుల నుంచి తొలగించినట్టు అధికారులు ప్రకటించారు.

# గట్టు పంచాయతీ ఉందా?

≫ వందల మంది వస్తుంటారు అని రంగనాథ్ వివరించారు. ఎంపీ సంజయ్‌కి వీలుంటే రేపు గ్రీవెన్స్ సెల్‌కు రావాలి అంటూ హితవు పలికారు. ఈ కేసు పేపర్ లీకేజీ కాదు ఇది మాల్ ప్రాక్టీస్ మాత్రమే. నిందితులుగా ఉన్న వారి నుంచి మాల్ ప్రాక్టీస్‌కు ముందు విషయాలు సేకరిస్తున్నామని కమిషనర్ తెలిపారు. కేసులో ఉన్నవాళ్లు దర్యాప్తును తప్పుపట్టడం కామన్. అరెస్టు అవ్వగానే బీజేపీ నేతలు నాపై ఆరోపణలు చేస్తున్నారు. గతంలో చేయని ఆరోపణలు ఇప్పుడే ఎందుకు చేస్తున్నారు. కేసులో ఇరుక్కున్నామని అక్కసుతోనే ఈ ఆరోపణలు చేస్తున్నా రంటూ విమర్శించారు. ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీని బెదిరించడం సరి అయింది కాదు. మేము మా ఉద్యోగ ధర్మాన్ని నిర్వహిస్తున్నాం. బీజేపీని ఇబ్బంది పెట్టే ఆలోచన మాకు లేదు. బండి సంజయ్ వ్యాఖ్యలు ఒక రకంగా బెదిరించడంగా భావిస్తున్నామని సీపీ చెప్పారు. నేను ఖమ్మంలో చేసినా, నల్లగొండలో చేసినా, ఇక్కడ నా పని విధానం, నా గురించి బీజేపీ కార్యకర్తలను అడగండి. బెదిరింపులకు లొంగేది ఎక్కడ ఉండదంటూ సీపీ రంగనాథ్ తెలిచ్చ చెప్పారు.

# పూలే ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం కృషి

- బిసి సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్
- బిసిల విద్య అభ్యున్నతికి మూలకారకుడు : మంత్రి శ్రీనివాస్‌గౌడ్



జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలవేసి ఘననివాళులర్పిస్తున్న మంత్రులు కమలాకర్, శ్రీనివాస్‌గౌడ్‌లు, ప్రకాష్, కృష్ణమోహన్‌రావు, వెంకటేశం, అంజి, శ్రీనివాస్, పాండు, మురళీకృష్ణ, జాజుల తదితర అతిథులు, బిసి నాయకులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** మహాత్మ జ్యోతిబాపూలే సిద్ధాంతాలు, ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం ఆచరణాత్మకంగా పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమశాఖ, పౌరసరఫరాలు-వినియోగదారుల వ్యవహారాలశాఖల మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వపరంగా మహాత్మ జ్యోతిబాపూలే రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవ కమిటీ-2023 ఆధ్వర్యంలో ఛైర్మన్లు జిల్లపల్లి ఆంజనేయులు (అంజి), కుల్కచర్ల శ్రీనివాస్, చిందం పాండు వంశరాజ్, కె.పి.మురళీకృష్ణల నిర్వహణలో మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతి వేడుకలు మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు రవీంద్రభారతి ప్రధాన మందిరంలో వైభవోపేతంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి గంగుల కమలాకర్, విశిష్ట అతిథులు తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, ఆబ్కారీశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్, బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, రాష్ట్ర బిసి సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, ఎమ్మెలే ముఠా గోపాల్, జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, ఉత్సవ కమిటీ వైస్‌ఛైర్మన్లు, కన్వీనర్లు, రామలింగం తదితర బిసి నేతలతో కలిసి మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ప్రసంగిస్తూ పేద సాధారణ బిసి కుటుంబంలో పుట్టి పూలు అమ్ముకునే తన కులవృత్తినే ఇంటిపేరుగా మార్చుకొన్న జ్యోతిబాపూలే స్ఫూర్తి సూర్య చంద్రులున్నంత వరకు వెల్లివిరుస్తూనే ఉంటాయని, ఆయన ఆశయసాధనలో ప్రతీఒక్కరూ కలిసిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వం బిసిల సర్వతోముఖాభివృద్ధి, అభ్యున్నతికి చేస్తున్న కృషి, ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఎన్నో పథకాల గురించి గుర్తుచేశారు. తెలంగాణలో ప్రతీయేటా బిసి బడ్జెట్‌ను పెంచుకుంటూ మొన్న 6300 కోట్లు కేటాయిస్తే బిసి ప్రధానమంత్రిగా ఉన్న కేంద్రంలో కనీసం బిసి మంత్రిత్వశాఖ లేదని, బడ్జెట్‌లో బిసి నికరంగా 2వేలకోట్లను కూడా కేటాయించకపోవడం ధారుణమని, బిసిపట్ల వివక్ష తగదని హితవుపలికారు. బిసిలను రాజకీయం, ఆర్థికం, సామాజికంగా వెనుకకు నెట్టేస్తున్న కేంద్రం, రాజ్యాంగబద్ధ వాటాసాధన కోసం కులగణనను సైతం చేయడంలేదని ఆవేదన వ్యక్తచేస్తూ కేంద్ర వివక్షలపై పోరాడాలని బిసిలకు మంత్రి కమలాకర్ పిలుపునిచ్చారు.

మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ నేటి బిసిలు ఉన్నత చదువులు, అంతో ఇంతో వివిధ హోదాల్లో ఉండడానికి, అభ్యున్నతికి మూలకారణం జ్యోతిబాపూలే అన్నారు. పూలే ఆదర్శాలతోనే బాబాసాహెబ్ అంబేద్కర్, సాహుమహరాజ్‌లు బిసిలకు రిజర్వేషన్లు తీసుకువచ్చారన్నారు. బండప్రకాష్ మాట్లాడుతూ నేటి రానున్న తరాల్లో పూలే స్ఫూర్తిని నింపడానికి పాఠశాల విద్యార్థులకు పూలే జయంతి, వర్ధంతులలో ఆయనపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలని సూచించారు. జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే జీవితమే ఒక పోరాటమని, అణగారిన, వెనుకబడిన, బడుగువర్గాల కోసం అక్షరాన్నే ఆయుధంగా చేసుకొని పోరాడారని, బిసిలంతా ఆయన వారసులుగా గర్వించి, ఆయన ఆశయాలకు అనుగుణంగా పయనిస్తూ స్ఫూర్తితో ముందుకుసాగాలని పిలుపునిచ్చారు.

## కర్ణాటక అసెంబ్లీకి 189 మంది అభ్యర్థులతో

# బిజెపి తొలి జాబితా, 52మంది కొత్తవారికి స్థానం

## షిగ్గావ్ నుంచి బసవరాజ్‌బొమ్మై, షికారిపుర నుంచి బివై విజయేంద్ర



**బెంగళూర్, ఏప్రిల్ 11:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే తమ పార్టీ అభ్యర్థుల తొలి జాబితాను బిజెపి మంగళవారం వెల్లడించింది. 189మంది అభ్యర్థుల పేర్లను తొలి జాబితాలో ప్రకటించింది. ఈ జాబితాలో 52మంది కొత్తవారికి అవకాశం కల్పించింది. జాబితాను విడుదల చేసిన సందర్భంగా కేంద్రమంత్రి, ఆ రాష్ట్ర బిజెపి ఎన్నికల ఇంచార్జ్ ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ అభ్యర్థుల ఎంపికలో యువ నాయకత్వానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. కొత్తవారికి ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు 32మంది ఒబిసిలు, 30మంది ఎస్‌సిలు, 16మంది ఎస్‌టిలు, 8మంది మహిళల్ని తొలి జాబితాలో ఎంపిక చేశామని బిజెపి సీనియర్ నేత అరుణ్‌సింగ్ పేర్కొన్నారు. ఢిల్లీలో బిజెపి కేంద్ర ఎన్నికల కమిటీ నాలుగురోజులపాటు కసరత్తు చేసి ఈ జాబితాను రూపొందించింది. జాబితా తయారీకి ముందు సీనియర్లను పోటీ నుంచి తప్పుకోవాలని కోరినట్లు తెలుస్తోంది. పోటీ నుంచి తప్పుకునేందుకు కొందరు సీనియర్లు ఒప్పుకోకపోవడంతో హైడ్రామా నడిచింది. దాంతో, జాబితా విడుదల అనుకున్నదానికన్నా రెండు రోజులు ఆలస్యమైంది.

తొలి జాబితా ప్రకారం షిగ్గావ్ నుంచి ముఖ్యమంత్రి బసవరాజ్‌బొమ్మై, మాజీ సిఎం యెడియూరప్ప తనయుడు బివై విజయేంద్ర షికారిపుర నుంచి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి సిటి రవి చికమగళూర్ నుంచి, మంత్రి బి.శ్రీరాములు బెల్లారి(రూరల్) నుంచి, రమేశ్ జర్కిహోలి గోటక్ నుంచి, గోవింద్ ఎం కర్జోల్ ముథోల్ నుంచి, వి.సోమన్న వరుణ నుంచి పోటీ చేయనున్నారు. వరుణ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ సిఎం సిద్ధరామయ్య పోటీ చేయనున్నారన్నది తెలిసిందే. మొత్తం 224 స్థానాలున్న కర్నాటక అసెంబ్లీకి కాంగ్రెస్ ఇప్పటికే 165 మంది అభ్యర్థులను, జెడిఎస్ 97మంది అభ్యర్థులను ప్రకటించింది. కర్నాటక అసెంబ్లీకి మే 10న ఎన్నికలు జరగనున్నాయి. మే 13న ఫలితాలు వెల్లడవుతాయి.

# చివరి బంతితో ముంబయి ఇండియన్స్ విజయం


## ఆరు వికెట్ల తేడాతో ఢిల్లీ కేపిటల్స్ ఓటమి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 :** హోరాహోరీగాజరిగిన ఐపిఎల్ 2023 సీజన్ 16వ మ్యా చ్‌లో చివరి బంతి విజేతను నిర్ణయించింది చిట్టచివరి బంతివరకూ ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ ఆరు వికెట్ల తేడాతో గెలిచింది. చివరి నాలుగు బంతుల్లో నాలుగు పరుగులు అవసరమైన సమయంలో రెండు జట్లమధ్య తీవ్రమైన ఒత్తిడి నెలకొంది. ఈ దశలోనే ముంబయి ఇండియన్స్ అత్యంత జాగ్రత్తగా ఆడుతూ ఢిల్లీకేపిటల్స్ విధించిన 172 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియంలోజరిగిన ఈ మ్యా చ్‌లో అక్షర్‌పటేల్ 54 పరుగులుచేసి మెరుపులు మెరిసాడు. 25 బంతుల్లో నాలుగు బౌండరీలు, ఐదు సిక్స్‌లతో చెలరేగాడు. అయినా కూడా మిగిలిన బ్యాటర్లు నిరాశపరచడంతో ఢిల్లీ కేపిటల్స్ 19.4 ఓవర్లలో 172 పరుగులకి కుప్పకూలిపోయింది. అక్షర్‌తోపాటు కెప్టెన్ డేవిడ్ వార్నర్ కూడా 51పరుగులుచేసి అర్ధసెంచరీచేసాడు. 47 బంతుల్లో ఆరు బౌండరీలుసాధించాడు. అయితే వార్నర్ నెమ్మది బ్యాటింగ్‌తోనే తక్కువ స్కోరుకే పరిమితం అయింది. ముంబయి ఇండియన్స్ బౌలర్లలో బెరండ్రాఫ్ పియూస్‌చావ్లా మూడేసి వికెట్లు తీయగా మెరాడిత్‌రెండు హృతిక్ ఒక వికెట్ చొప్పున తీసాడు. ముందు టాస్ గెలిచిన ముంబయి కెప్టెన్ రోహిత్‌శర్మ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. దాంతో డేవిడ్ వార్నర్‌తోకలిసి ఢిల్లీ ఇన్నింగ్స్‌ని ప్రారంభించిన పృథ్వీషా 15 పరుగులతోనే విఫలం అయ్యాడు. అనంతరం వచ్చిన మనీశ్‌పాండే 26, యశ్‌ధూల్ రెండు, రోవ్‌మెన్‌పోవెల్ రెండు పరుగులతో ఔట్ అయ్యారు. ఒక ఎండ్‌లో వికెట్లు పడుతున్నా డేవిడ్ వార్నర్ వికెట్‌కాపాడుకుంటూ స్కోరు బోర్డుని నడిపించాడు. ఈ క్రమంలో మిడిల్ ఓవర్లలో ఆతనితో జతకట్టిన అక్షర్‌పటేల్ భారీ సిక్సర్లు బాదాడు. దాంతో ఆరోవికెట్‌కి 67 పరుగులు భాగస్వామ్యం వచ్చింది. కానీ టీమ్‌స్కోరు 165 పరుగులవద్ద అక్షర్ ఔట్ అయ్యాడు. తర్వాత వచ్చిన అభిషేక్ ఒకటి, కుల్దీప్‌యాదవ్, అన్రిచ్‌నోకియా ఐదు పరుగులకే వరుసగా క్రీజును వీడారు. దాంతో ఢిల్లీ 172 పరుగులతో ఇన్నింగ్స్‌ముగించింది. ఈ సీజన్‌లో ఒక్క మ్యాచ్‌లో కూడా ఢిల్లీకేపిటల్స్ గెలవలేదు. అటుముంబయి ఇండియన్స్ గెలవడంతో ఇపుడు ఐపిఎల్ సీజన్‌లో తొలిమ్యాచ్‌ను ముంబయి సాధించుకున్నట్లు అయింది. పాయింట్లపట్టికలో కొంతమేర మెరుగుపడింది. ఈమ్యాచ్‌లో పీల్డింగ్‌చేస్తూ సూర్యకుమార్ గాయపడ్డాడు. అక్షర్‌పటేల్ ఆడిన భారీ షాట్‌ను క్యాచ్ పట్టే యత్నంలో బౌండరీ లైన్‌దగ్గర గాయపడ్డాడు. పటేల్ బంతి సూర్యకుమార్‌యాదవ్ చేతుల్లో బౌన్స్ అయి నేరుగా ఎడమకన్నును తాకింది. కాసేపు సూర్య మైదానంలో కూర్చుండిపోయాడు. ఫిజియోలు వచ్చి ఆతడిని తీసుకువెళ్లారు. తర్వాత డగౌట్‌లో సూర్య నార్మల్‌గానే కనిపించాడు. ముంబయి జట్టులో రోహిత్‌శర్మ 65 పరుగులుచేసాడు. 45 బంతుల్లో ఆరుఫోర్లు నాలుగు సిక్స్‌లుసాధించిన తర్వాత తిలక్‌వర్మ 41 పరుగులుచేసి రాణించాడు. ఇషాన్‌కిషన్ 31 పరుగులతో పర్వాలేదనిపించాడు. రోహిత్, తిలక్‌వర్మ, సూర్యకుమార్‌లు స్వల్పవ్యవధిలో ఔట్ కావడంతోమ్యాచ్ ఉత్కంఠగా సాగింది. టిమ్‌డేవిడ్13, కామెరూన్‌గ్రీన్ 17 నాటౌట్‌తో జట్టును విజయాన్ని తెచ్చిపెట్టారు. కాగా ఢిల్లీ జట్టుకు ఇది వరుసగా నాలుగో ఓటమి. ఈమ్యాచ్‌లో నాలుగు వికెట్లు కోల్పోయి చిట్టచివరిబంతికి ముంబయి ఇండియన్స్ గెలిచింది.

# స్టాక్స్ పడిపోయిన తర్వాత కూడా..

## అదానీ గ్రూప్‌లోకి ఎల్ఐసి పెట్టుబడులు : కాంగ్రెస్ విమర్శ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** అదానీ గ్రూప్‌ను నష్టాల నుంచి బయట పడేసేందుకు ఎల్ఐసిలోని పాలసీదారుల సొమ్మును బలవంతంగా వినియోగిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది.

అదానీ గ్రూప్ షేర్లు పడిపోయినా..ఎల్ఐసి పెట్టుబడులు ఆ సంస్థలోకి పెరగడం వెనుక కేంద్ర ప్రభుత్వ పెద్దల ప్రోద్బలం ఉందని కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్‌రమేశ్ ఆరోపించారు. దీనిపై వెంటనే జెపిసితో దర్యాప్తు జరిపించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.

అదానీ గ్రూప్‌నకు చెందిన అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లో 2021నాటికి ఎల్ఐసి పెట్టుబడులు 1.32 శాతం ఉన్నాయని రమేశ్ తెలిపారు. 2022 డిసెంబర్‌నాటికి ఆ మొత్తం 4.23 శాతానికి పెరిగిందన్నారు. ఈ యేడాది జనవరిలో అదానీ గ్రూప్ సంస్థలపై తీవ్రమైన ఆరోపణలు(హిండెన్‌బర్గ్ నివేదిక) వచ్చాయని, అయినాగానీ అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లో ఆ తర్వాత కూడా ఎల్ఐసి పెట్టుబడులు పెరిగాయని రమేశ్ తెలిపారు.

2023 మార్చినాటికి ఆ కంపెనీలో ఎల్ఐసి వాటా 4.26 శాతానికి పెరిగిందని ఆయన పేర్కొన్నారు. అదానీ గ్రూప్ స్టాక్స్ 60 శాతంమేర పడిపోయినా..జనవరి..మార్చి త్రైమాసికంలో అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లో 3.75 లక్షల షేర్లను ఎల్ఐసి కొనుగోలు చేసిందని జైరామ్‌రమేశ్ తెలిపారు. మోడీ ప్రియమైన వ్యాపారికి చెందిన సంస్థలను బెయిలవుట్ నుంచి బయటపడేసేందుకు ఎల్ఐసి నిధులను బలవంతంగా వినియోగిస్తున్నారు. అందుకే జెపిసి ఏర్పాటుకు డిమాండ్ చేస్తున్నాం. వీలైనంత త్వరగా జెపిసి ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. అప్పుడే ప్రధాని..అదానీ స్కామ్ బయటపడుతుంద్ధి అని జైరామ్‌రమేశ్ అన్నారు.

### జెపిసికి అంగీకరించిన పవార్

అదానీ..మోడీ సంబంధాలపై సుప్రీంకోర్టు కమిటీ ఉండగా జెపిసి ఎందుకని ప్రశ్నించిన ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్ తన వైఖరి మార్చుకున్నారు. ప్రతిపక్షాల ఐక్యత కోసం తాను జెపిసికి అంగీకారం తెలుపుతున్నానన్నారు. పార్లమెంట్‌లో బిజెపికి సంఖ్యాబలం ఉన్నందున జెపిసిలో ఆ పార్టీ సభ్యులే ఛైర్మన్‌గా నియమితులవుతారని, అందువల్ల ప్రయోజనముండదని పవార్ ఇటీవల అన్న విషయం తెలిసిందే.

అంతేగాక, హిండెన్‌బర్గ్ నివేదికలో అదానీని టార్గెట్ చేశారంటూ పవార్ చేసిన వ్యాఖ్యలు ప్రతిపక్షాల మధ్య చీలికను సృష్టించేదాకా వెళ్లాయి. ప్రతిపక్షాల మధ్య ఐక్యత లేదన్న విషయాన్ని పవార్ వ్యాఖ్యలు బహిర్గతం చేశాయి. దాంతో, పవార్ తన వైఖరిని మార్చుకున్నట్లుగా అర్థమవుతోంది.

# ఎమ్మెల్సీ కవిత కాలుకు గాయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 11:** బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కాలికి గాయమైంది. ఈ విషయాన్ని ఆమె స్వయంగా వెల్లడించారు. కాలు ఫ్రాక్చర్ కావడంతో మూడు వారాల పాటు ఇంట్లోనే విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించినట్లు కవిత తెలిపారు. ట్విట్టర్ వేదికగా ఈ విషయాన్ని తెలియజేస్తూ... ఏదైనా సహాయం లేదా సమాచారం కోసం తన కార్యాలయం మాత్రం అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కవిత త్వరగా కోలుకోవాలని ఆమె అభిమానులు కోరుకుంటున్నారు.

# బండి కస్టడీ పిటిషన్ డిస్మిస్

**వరంగల్ క్రైం, ప్రభాతవార్త :** వరంగల్‌లో పదవ తరగతి పరీక్ష పేపర్ల లీకేజీ కేసులో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కస్టడీ కోరుతూ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌ను హన్మకొండ కోర్టు మంగళవారం డిస్మిస్ చేసింది కోర్టు. ఏప్రిల్ 11వ తేదీ ఈ పిటిషన్‌పై కోర్టులో విచారణ జరిగింది. కస్టడీ అవసరం లేదని, ఇప్పటికే పోలీసుల విచారణ పూర్తయిందంటూ బండి సంజయ్ తరుపు లాయర్ల వాదనలతో కోర్టు ఏకీభవించింది. దీంతో పోలీసులు దాఖలు చేసిన కస్టడీ పిటిషన్ కొట్టి వేసింది. కేసులో కుట్ర కోణం లేదని, కస్టడీలోకి తీసుకొని విచారించాల్సిన అవసరం లేదని బండి సంజయ్ తరుపు లాయర్లు వాదనలు వినిపించారు.

# పేపర్ లీకేజిలో ఇద్దరే కీలకం

≫ విచారణ తాలూకు సమ్మరి రిపోర్టు కూడా వుంది. ఈ కే సులో టిఎస్‌పిఎస్‌సి కార్యదర్శి అనితా రామచంద్రన్ వద్ద పిఎగా వున్న ప్రవీణ్, సిస్టం అడ్మినిస్ట్రేటర్‌గా వున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్‌లో కీలక నిందితులు గా తేలిందని సిట్ అధికారులు తమ నివేదికలో తెలిపారు. వీరిద్దరి ఏఈ పరీక్ష ప్రశ్నా పత్రంతో పాటు గ్రూప్ వన్ ప్రిలిమ్స్, డిఎఓ పరీక్ష ప్రశ్నా పత్రం లీక్ చేశారని, మరో 13 పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలను తమ పెన్ డ్రైవ్‌లో వుంచుకున్నారని సిట్ నివేదికలో వుంది. ఈ కేసులో ప్రవీణ్, రాజశేఖర్‌తో పాటు మహబూ బ్‌నగర్ జిల్లా గురుకుల పాఠశాలలో హిందీ టీచర్‌గా వున్న రేణుక, వికారాబాద్ జిల్లా డిఆర్‌డిఎ ఉద్యోగిగా వున్న ఆమె భర్త డాక్యా నాయక్‌లు కూడా కీలకంగా వ్యవ హరించారని, ఈ మొత్తం వ్యవహారంలో 40 లక్షల రూపాయలు చేతులు మారాయని తేలిందని సిట్ అధికారులు కోర్టుకు తెలిపారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాం పై మొదట బేగంబజార్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు కాగా అనంతరం దీనిని సిట్‌కు బదలాయించారని, గతంలో అనేక క్లిష్టమైన కేసులను విచారించి, నిందితుల ను అరెస్టు చేసిన ఘనత సిట్‌కు వుందని, ఈ క్రమంలోనే టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంను కూడా ఎక్కడా తేడా రాకుండా నిస్పక్షపాతంగా విచారిస్తున్నామని సిట్ అ ధికారులు కోర్టుకు తెలిపారు. ఈ కేసులో సిబిఐ విచారణ అవసరం లేదని సిట్ అధికారులు కోర్టుకు తెలిపారు. ఈ కేసులో 17 మందిని అరెస్టు చేయగా 15 మందిని కస్టడీలోకి తీసుకుని విచారించామని, ఈ సందర్భంగా నిందితుల నుంచి కీలక విషయాలు రాబట్టామని సిట్ అధికారులు వెల్లడించారు. ఇదే సమయంలో టిఎస్‌పిఎస్‌సి బోర్డు ఛైర్మన్ జనార్ధన్ రెడ్డి, కార్యదర్శి అనితా రామచంద్రన్, సభ్యుడు ప్రొఫెసర్ లింగారెడ్డిలను విచారించి వారి వాంగ్మూలం నమోదు చేశామని సిట్ అధికారులు వె ల్లడించారు. ఈ కేసులో టిఎస్‌పిఎస్‌సి సెక్షన్ ఆఫీసర్ శంకరలక్ష్మిని సాక్షిగా పరిగణించామని ఆ నివేదికలో అధికారులు తెలిపారు. ఈ కేసులో కీలక నిందితులుగా వున్న ప్రవీణ్, రాజశేఖర్, రేణుక, డాక్యా నాయక్‌ల సెల్‌ఫోన్లు, కంప్యూటర్లకు సంబంధించి ఎఫ్ఎస్ఎల్ నివేదిక ఇంకా రాలేదని, ఈ నివేదిక అందితే మరిన్ని విషయాలు వె లుగుచూసే వీలుందని సిట్ అధికా రులు తెలిపారు. ఇదే కేసులో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన రాజకీయ నాయకులకు నోటీసులు ఇచ్చి వారిని విచారించామని, అయి తే వారి నుంచి ఎలాంటి నమ్మదగ్గ ఆధారాలు లభించలేదని సిట్ అధికారులు కోర్టుకు తెలిపారు.

టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంలో వ్యవస్థాపరమైన లోపాలు వెలుగు చూసినట్లు సిట్ తన నివేదికలో వెల్లడించినట్లుగా తెలిసింది. ముఖ్యంగా టిఎస్‌పిఎస్‌సిలో పనిచేసే సిబ్బందిపై అధికారుల అజమాయిషీ కొరవడిందని, అవుట్ సోర్సిం గ్ ఉద్యోగులకు కీలక బాధ్యతలు అప్పగించడం సరైంది కాదని సిట్ అభిప్రాయపడినట్లుగా తెలిసింది. టిఎస్‌పిఎస్‌సిలో పనిచేస్తున్న కొందరు అధికారులకు ముందుగా స మాచారం ఇవ్వకుండానే గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్ష రాయడం కూడా వ్యవస్థాపరమైన లోపాలలో ఒకటిగా సిట్ అధికారులు తమ నివేదికలో వెల్లడించినట్లు సమాచా రం. దీంతో పాటు టిఎస్‌పిఎస్‌సి సెక్షన్ ఆఫీసర్‌గా వుంటూ కాపీ కొట్టి గ్రూప్ వన్ ప్రిలిమ్స్ రాసీ మంచి మార్కులు సాధించిన షమీం ఉదంతాన్ని కూడా సిట్ అధికా రులు ప్రస్తావించారని తెలిసింది. టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నా పత్రాల తయారీ, వాటి భద్రత అంతా గోల్‌మాల్ వ్యవహారంగా మారిందనేదానికి విమర్శలు రావడానికి ఇవి ఊ తం ఇచ్చాయని సిట్ తెలిపినట్లు సమాచారం. టిఎస్‌పిఎస్‌సిలో వ్యవస్థాపరంగా వున్న లోపాటను వెంటనే సరిదిద్దాలని సిట్ కోరినట్లు సమాచారం. కాగా ఇదే స్కాంపై సిబిఐ చేత విచారించాలని కాంగ్రెస్ నేతలు దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన కోర్టు దీనిపై వివరణ ఇవ్వాలని సర్కారుకు నోటీసులు ఇచ్చింది.

### రంగంలో ఇడి..ప్రవీణ్, రాజశేఖర్ విచారణకు కోర్టులో పిటిషన్

ఇదిలావుండగా టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంపై ఈడీ రంగంలో దిగింది. ఈ కేసులో అరెస్టయిన ప్రవీణ్, రాజశేఖర్‌లను విచారించేందుకు అనుమతించాలని ఈడీ అధికారులు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో మనీలాండరింగ్ జరిగిందని ఈడీ భావిస్తుండడం తెలిసిందే. ఇందులో భాగంగా ఇప్పటికే ఈడీ అ ధికారులు కేసు నమోదు చేయడం విదితమే. పిఎంఎల్ఎ సెక్షన్ 48, 49, 50 సెక్షన్ కింద నిందితులను విచారించాల్సి వుందని ఈడీ అధికారులు కోర్టును కోరారు. వీరిద్దరు ప్రస్తుతం చంచల్‌గూడ జైల్లో వుండడంతో అక్కడే వారిని విచారించేందుకు అనుమతించాలని ఈడీ అధికారులు కోర్టును కోరారు. విచారణ కోసం జైలు అధికా రులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించాలని ఈడీ అధికారులు నాంపల్లి కోర్టును కోరారు. అవసరం అయితే వీరిద్దరితో పాటు రేణుక, డాక్యానాయక్‌లను కూడా ఈడీ అధి కారులు విచారించే వీలుంది. దీంతో పాటు ఈ కేసుకు సంబంధించిన అన్ని పత్రాలు తమకు ఇవ్వాలని సిట్ అధికారులను ఈడీ అధికారులు కోరారు. ఈ మేరకు సిట్ అధికారులకు ఈడీ అధికారులు లేఖ రాశారని తెలిసింది.

# రెబల్‌స్టార్ ప్రభాస్ 'ప్రాజెక్టు కె'



రెబల్‌స్టార్ భ్రాస్ ఫ్యూచరిస్టిక్ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ప్రాజెక్టు కె'. క్రియేటివ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో అత్యధిక బడ్జెట్‌తో రూపొందున్న ఇండియన్ మూవీ ప్రస్తుతం సినిమా నిర్మాణ దశలో ఉంది.. యూనిట్ ప్రమోషనల్ కాంపెయిన్‌ను ప్రారంభించింది. ఇందులో భాగంగా ఫ్రమ్ స్క్రాచ్ పేరుతో ఓ ప్రొడక్షన్ పనుల వీడియోను విడుదల చేస్తున్నారు. ఎపిసోడ్1 ప్రత్యేకకంగా రూపొందించ న చక్రం తయారీని చూపించింది. తాజాగా ఎపిసోడ్ 2 అసెంబ్లింగ్ ది రైడర్స్‌ను విడుదల చేసింది.. రైడర్స్ ఎవరు? చర్చల తర్వాత అది విలన్ ఆర్మీ యూనిఫాం సైన్ అని రివీల్ అవుతుంది.. ఇది సినిమా లో అత్యంత ఖరీదైన భాగమని నిర్మాత తెలిపారు. . దర్శకుడు నాగ్ అశ్విన్ స్క్రిప్టుపై శ్రద్ధ తీసుకున్నారు. ప్రపంచస్థాయి నిర్మాణ ప్రమాణాలతో చిత్రాన్ని రూపొందిస్తున్నారు. టెక్నికల్‌గా ఈసినిమా మరో లెవల్‌గా ఉండబోతోంది. 50 మెమరబుల్స్ ఇయర్స్ జరుపుకుంటున్న టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ ఈ గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోందని నిర్మాత అశ్వినీదత్ తెలిపారు..బాలీవుడ్ నటి దీపికా పడుకొనే హీరోయిన్‌గా నటిస్తోంది.. బిగ్‌బి అమితాబ్ బచ్చన్ కీలక పాత్రలో కన్పించనున్నారు. ప్రాజెక్టు కె చిత్రం2024 జనవరి 12 సంక్రాంతి కానుకగా విడుదల కానుంది.

# 'విడుదల పార్ట్ 1' చాలా గొప్ప సినిమా: అల్లు అరవింద్

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా తమిల చిత్రం విడుతలై పార్ట్ 1 తెలుగువెర్షన్ 'విడుదల పార్ట్ 1'గా ఈనెల 15న విడుదల కానుంది.. ఇందులో మీడియా ప్రతినిధులకు ఈచిత్రాన్ని ప్రదర్శించారు.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాటాడింది.. నిర్మాత ఎల్రెడ్ కుమార్ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని తమిళంలో అరవింద్‌గారు చూసి



అప్రీషియేట్ చేశారని ఈసినిమాను తెలుగు ప్రేక్షకులకు అందించినందుకు ధన్యవాదాలు అన్నారు, ఇంత అద్భుతమైన సినిమాను వెట్రిమారన్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు అన్నారు. కుమరేశన్ పాత్ర కోసం సూరి ఈసినిమాలో చాలా బాగా కష్టపడ్డారాన్నరు. అది మీకు సినిమా చూస్తే అర్థమవుతుందన్నారు. పాప క్యారెక్టర్‌లో భవాని అద్భుతంగా ఒదిగిపోయిందని, మాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు అన్నారు. కార్యక్రమంలో భవానీ శ్రీ, హీరో సూరి, దర్శకుడు వెట్రిమారన్, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తదితరులు మాట్లాడారు.

# 'అదిరిపోయే ఓపెనింగ్స్ వస్తాయని అన్పిస్తోంది'

సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా నటిస్తున్న పాన్‌ఇండియా మిస్టిక్ థ్రిల్లర్ విరూపాక్ష... సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. కార్తీక్ దండు దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై బాపినీడు బి. సమర్పణలో ప్రముఖ నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నారు.. స్టార్ డైరెక్టర్ సుకుమార్ ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే



అందిస్తున్నారు. పాన్‌ఇండియా స్థాయిలో తెలుగు, తమిళ, మలయాల, కన్నడ, హిందీ భాషల్లో ఏప్రిల్ 21న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. తాజాగా ట్రైలర్‌ను స్టార్ ప్రొడ్యూసర్స్ అల్లు అరవింద్, దిల్ రాజు చేతులమీదుగా విడుదల చేశారు. దిల్ రాజు మాట్లాడుతూ, ట్రైలర్ చాలా బాగుందన్నారు. ఈనెల 21న విడుదల అవుతుందన్నారు. ఈచిత్రం కచ్చితంగా పెద్ద సక్సెస్ అవుతుందన్నారు. కార్యక్రమంలో సినిమాటోగ్రాఫర్ శ్యామ్ దత్, చిత్ర నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్, సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తదితరులు మాట్లాడారు.

# ఓటిటిలో రాబోతున్న 'సేవ్ ద టైగర్స్'



డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ నుంచి మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు రాబోతోంది,, గత రెండేళ్లుగా పరంపర , యాంగర్ టిల్స్, ఝాన్సీ అవర్స్ వంటి విభిన్నమైన కంటెంట్‌తో తెలుగు ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేస్తున్న డిస్నీ ప్లస్ ఇపుడు సేవ్ ది టైగర్స్ వంటి మరో మంచి కథతో రాబోతోంది.. ప్రియదర్శి, అభినవ్ గోమటం, చైతన్యకృష్ణ, పావని, జోర్దార్ సుజాత, దేవయాని ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ వెబ్‌సిరీస్ అంతరించిపోతున్న పులులను ,మొసళ్లను కాపాడుకుందాం అనేది ఉపశీర్షిక. నటుడిగా మంచి గురించి తెచ్చుకున్న తేజా కాకుమాను ఈచిత్రానికి దర్శకుడు. అనందో బ్రహ్మ, యాత్ర చిత్రాల ఫేం మహి.వి.రాఘవ , ప్రదీప్ అద్వైతం పార్టనర్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ వెబ్‌సిరీస్ డిస్నీ ప్లాస్ హాట్ స్టార్‌లో స్ట్రీమ్ కానుంది.. ఈసిరీస్‌కు సంబంధించిన విశేషాలను యూనిట్ మీడియాతో పంచుకుంది. జోర్దాన్ సుజాత మాట్లాడుతూ, ఇది నా మోస్ట్ వెబ్‌సిరీస్ అన్నారు. ఇప్పటి వరకు యాంకరింగ్ చేశానని, యాక్టింగ్ చేయటం తొలిసారి అని తెలిపారు. నటి పావని మాట్లాడుతూ, ఈ సిరీస్ తర్వాత చాలా విషయాలు నేర్చుకున్నానని అన్నారు. నటుడు అభినవ్ గోమఠం, చైతన్య కృష్ణ, షోరన్నర్ మహి.వి.రాఘవ తదితరులు మాట్లాడారు..

# ధోనీచే 'ఎల్‌జీఎం' మూవీ ఫస్ట్‌లుక్ రిలీజ్



లెజెండరీ ఇండియన్ క్రికెటర్ ఎంఎస్ ధోని, సాక్షి ధోని నిర్మాణ సంస్థ ధోనీఎంటర్‌టైన్‌మెంట్ తొలి ప్రాజెక్టు 'ఎల్‌జిఎం'.. ప్రారంభమైనప్పటి నుంచి సినీ అభిమానులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.. రమేష్ తమిళ్ మణి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రంలోని ఫస్ట్‌లుక్‌ను ప్రముఖ క్రికెటర్ ధోని చేతుల మీదుగా మేకర్స్ విడుదల చేశారు. రమేష్ తమిళ్ మణి దర్శకత్వం వహిస్తున్నారు. చిత్ర నిర్మాత వికాస్ హసిజీ హర్షం వ్యక్తం చేస్తూ ఎల్‌జిఎం చిత్రం అద్భుతంగా రూపొందుతోంది.. షూటింగ్ చివరి షెడ్యూల్‌లో ఉన్నామన్నారు. త్వరలో పోస్ట్ ప్రొడక్షన్‌కి వెళ్తామ న్నారు.. ఇది గ్రేట్ జర్నీ అన్నారు.. క్రియేటివ్ ప్రొడ్యూసర్ ప్రియాంషు చోప్రా మాట్లాడుతూ, సినిమాలో చాలా సర్‌ప్రైజింగ్ ఎలిమెంట్స్ ఉంటాయన్నారు. మొత్తం నటీనటులు సిబ్బంది చాలా ప్రతిభావంతులు చాలా ఫ్రెష్ కాన్సెప్ట్‌తో సినిమా రాబోతోందన్నారు.

# 'అన్‌స్టాపబుల్' అన్‌లిమిటెడ్ ఎంటర్‌టైనర్



రచయితగా తనదైన ముద్ర వేసుకున్న డైమండ్ రత్నబాబు దర్శకత్వంలో రూపొందుతున్న హిలే రియస్ ఎంటర్‌టైనర్ అన్‌స్టాపబుల్.. బిగ్‌బాస్ విన్నర్ విజె సన్నీ, సప్తగిరి హీరోలుగా నటిస్తున్న ఈచిత్రంలో నక్షత్ర, అక్సా ఖాన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.. ఎ2 బి ఇండియా ప్రొడక్షన్ లో రేజిత్‌రాజు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. టీజర్, ఫస్ట్‌సింగిల్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది. తాజాగా ఈచిత్రం నుంచి బేబీ బేబీ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ స్పెషల్ సాంగ్‌ను ధమాకా కంపోజర్ భీమ్స్ సిసిరోలియో ఫుల్ మాస్ ఎనర్జీతో కంపోజ్ చేశారు. కాశర్ల శ్యామ్ లిరిక్స్ అందించారు. పుష్ప ఫేం ఇంద్రావతి చౌహాన్ హుషారుగా ఆలపించారు. ఈసందర్భంగా విజె సన్నీ మాట్లాడుతూ, ఇది చాలా మంచి కథ అన్నారు. ఈసినిమాతో నిర్మాతకు చాలా మంచి పేరు వస్తుందన్నారు. డైమండ్ రత్నబాబుగారు చాలా కష్టపడ్డారాన్నరు. తప్పకుండా తగిన ఫలితం దక్కుతుందన్నారు.. నటుడు సప్తగిరి, అక్సా ఖాన్, నిర్మాత రజత్ రావు, దర్శకుడు డైమండ్ రత్నబాబు, విక్రమ్, భీమ్స్, సురేష్ కొండేటి, బిత్తిరి సత్తి తదితరులు మాట్లాడారు.

# నాగచైతన్య 'కస్టడీ' సింగిల్ హెడ్


అక్కినేని నాగచైతనర్య , వెంకట్ ప్రభు క్రేజీ కాంబినేషన్‌లో రూపొందుతున్న తెలుగు, తమిళ ద్విభాషా చిత్రం కస్టడీ.. ఈ ఏడాది విడుదలవుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీస్‌లో ఇదొకటి.. ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఇపుడు సినిమా మ్యూజిక్ జర్నీని ప్రారంభించారు. ఫస్ట్ సింగిల్ హెడ్ అప్ హై లిరికల్ వీడియో ఇపుడు విడుదలైంది.. లెజెండరీ కంపోజర్ ఇళయారాజ ఆయన కుమారడు యువన్ శంకర్ రాజా ఈ చిత్రానికి సంగీతం



అందిస్తున్నారు.. హెడ్ ఆఫ్ హై థంపింగ్ బీట్‌లు, పవర్‌ఫుల్ లిరిక్స్ మాస్ కాంబో ..ఈ పాట పోలీసులకు ఘనమై ట్రిబ్యూట్‌గా ఉంటుందని తెలిపారు. అరుణ్ కౌండిన్య , అనల్ కోలార్‌లతో పాటు యువన్ శంకర్ రాజా స్వయంగా పాడిన ఈ పాటకు సరస్వతి పుత్రుడు రామజోగయ్యశాస్త్రి సాహిత్యం అందించారు. నాగచైతన్య తన గ్రేస్‌ఫుల్ డ్యాన్‌మూవ్స్‌తో పాటలోని ఎనర్జీని మ్యాచ్ చేశారు. జానీ మాస్టర్ కొరియో గ్రఫీ అందించారు.. శ్రీనివాస సిల్వర్ స్కీన్ బ్యానర్‌పై భారీ నిర్మాణ విలువలు, సాంకేతి ప్రమానాలతో భారీ ఎత్తున తెరకెక్కుతున్న ఈచిత్రంలో నాగచైతన్య సరసన కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.. పవన్‌కుమార్ ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు..

# నేటితరం అమ్మాయిలకు కనెక్ట్ అవుతుంది: సమంత

ఫ్యాషనేట్ ఎపిక్ ఫిల్మ్ మేకర్ గుణశేఖర్ దర్శకత్వంలో రూపొందిన పౌరాణిక ప్రేమకథా చిత్రం శాకుంతలం.. ఈ ఎపిక్ లవ్ స్టోరీలో సమంత, దేవ్ మోహన్ జంటగా నటించారు. ఈ విజువల్ వండర్ ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 14న విడుదల కానుంది.. కాళిదాసు రచించిన అభిజ్ఞాన శాకుంతలం ఆధారంగా శాకుంతలం చిత్రాన్ని రూపొందించారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ దిల్ రాజు సమర్పణలో గుణ టీమ్ వర్క్స్ బ్యానర్లపై నీలిమ గుణ ఈ పాన్ ఇండియా మూవీని నిర్మించారు. 3డి టెక్నాలజీ విజువల్ వండర్‌గా తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ఈచిత్రం విడుదల కానుంది.. ఇప్పటికే విడుదలైన పాటలు,టీజర్‌కు మంచి స్పందనవచ్చింది.. తాజాగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. ఈసందర్భంగా దిల్‌రాజు, సమంత మీడియాతో మాట్లాడారు. సమంత మాట్లాడుతూ, శాకుంతలం కథ గురించి చిన్నప్పుడు కొంచెంద తెలుసు అన్నారు. ఇది 5వ శతాబ్దంలో రాసిన కథ అన్నారు. అయితే ఇప్పటి మోడ్రన్ అమ్మాయి అయిన తాను ఆ క్యారెక్టర్‌తో రిలేట్ అవుతున్నానని అన్నారు. శకుంతల పాత్ర నేటి అమ్మాయిలకు కనెక్ట్ అవుతుందన్నారు..తాను ప్రతి సినిమాకు నటిగా నా బెస్ట్ ఇస్తున్నానని అన్నారు. ఈ శకుంతల రోల్ చేయటం అనేది నటిగా నాకు ఓ పెద్ద బాధ్యత అన్నారు. దాంతో ముందు భయపడ్డానని, అందుకనే గుణశేఖర్‌గారు అడగ్గానే నో చెప్పానని అన్నారు.. నేను అపుడే రాజీ పాత్ర చేసి వచ్చానని, ఇపుడు చేసే శకుంతల పాత్రలో చాలా అందంగా కన్పించాలని, ప్రతి ఫ్రేమ్‌లో అందంతో పాత్రలో ఓ డిగ్నిటీ, గ్రేస్ కనపడాలన్నారు. నేను



ఆపాత్రకు న్యాయం చేశాననే అనుకుంటున్నాని అన్నారు. అందుకు కారణం నా దర్శకుడు, నిర్మాత నా నటపై సంతృప్తిగా ఉన్నారన్నారు. నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, తాను నిర్మాతగా 50 సినిమాలు చేశానని, ప్రొడ్యూసర్‌గా 70శాతం సక్సెస్ రేట్ ఉందన్నారు. ఇన్ని సినిమాలు చేసిన తాను ఇలాంటి డిఫరెంట్ సినిమా చేయాలనే ఉద్దేశ్యంతో ఇందులో పార్ట్ అయ్యా నని అన్నారు. గుణశేఖర్‌గారు మంచి సినిమాను ఆడియెన్స్‌కు అందించాలనకున్నారని, అందులో నేను భాగమయ్యానని అన్నారు. ఈ క్రమంలో నేను ఫైనాన్సియల్‌గా ఏమవుతుందని ఆలోచించలేదన్నారు.

# 'పారిజాత పర్వం' టైటిల్ లుక్

సునీల్, శ్రద్ధాదాస్, చైతన్యరావు, మాళవిక సతీశన్ ప్రధాన పాత్రల్లో వనమాలి క్రియేషన్స్ బ్యానర్‌పై సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో మహేధర్ రెడ్డి, దేవేష్ నిర్మిస్తున్న కొత్త చిత్రానికి టైటిల్ ఖారారైంది.. ఈచిత్రానికి 'పారిజాత పర్వం' అనే టైటిల్‌ను ఫిక్స్‌చేశారు.. టైటిల్



పోస్టర్ చాలా ఆసక్తికరంగా ఉంది. ఓ అమ్మాయికి ముసుగు వేసి చైర్‌లో బంధించినట్టు విడుదల చేసిన టైటిల్ లుక్ పోస్టర్ క్యూరియాసిటీని పెంచింది.. త్వరలోనే మేకర్స్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయనున్నారు. ఈచిత్రంలో వైవా హర్ష, శ్రీకాంత్ అయ్యంగార్, సురేఖవాణి, సమీర్, గుండు సుదర్శన్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.

# 'రుద్రుడు' అందరినీ అలరిస్తుంది: రాఘవ లారెన్స్

యాక్టర్ ,కొరియోగ్రాఫర్,ఫిల్మ్ మేకర్ రాఘవ లారెన్స్ హీరోగా కతిరేసన్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ ఎంటర్‌టైనర్ రుద్రుడు. తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానుంది. లారెన్స్ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఫైవ్‌స్టార్ క్రియేషన్స్, ఎల్ఎల్‌పి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. కతిరేశన్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు.. పిక్సెల్ స్టూడియోస్



ప్రొడ్యూసర్ ఠాగూర్ మధు ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నారు. ఈచిత్రం ఈనెల 14న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. రాఘవ లారెన్స్ మాట్లాడుతూ, రుద్రడు కథను దర్శకుడు కతిరేశన్ చాలా అద్భుతంగా చెప్పారన్నారు. అందులో మదర్ సెంటిమెంట్ నా మనసుని చాలా ఆకట్టుకుందన్నారు. నా ప్రతిసినిమాలో ఫ్యామిలీ ఎమోషన్స్ ఉండేలా చూసుకుంటానని అన్నారు. అదే సమయంలో మాస్, యాక్షన్ మిస్ కాకుండా చూసుకుంటానని అన్నారు. రుద్రుడులో ఫ్యామిలీ, మాస్, యాక్షన్ డ్యాన్స్ అన్నీ ఉంటాయన్నారు. ఏప్రిల్ 14న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోందని అన్నారు. కార్యక్రమంలో ప్రియా భవానీ శంకర్, బివిఎస్ఎన్ ప్రసాద్, పుస్కూర్ రామ్మోహన్‌రావు, దామోదర ప్రసాద్, సోహెల్ తదితరులు మాట్లాడారు.

# సుహాస్ 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్'



ప్రతిష్టాత్మ నిర్మాణ సంస్థ జిఎ2 పిక్చర్‌న బ్యానర్‌పై తెరకెక్కుతున్న చిత్రం 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్'. నిర్మాత బన్నీవాసు , దర్శకుడు వెంకటేష్ మహా ఈ సినిమాను ప్రజెంట్ చేస్తున్నారు. జిఎ2 పిక్చర్స్ బ్యానర్‌లో వస్తున్న సినిమా ఇది. షార్ట్ ఫిల్మ్‌తో కెరీర్ మొదలు కలర్‌ఫొటో సినిమాతోసాలిడ్ హిట్ అందుకున్న సుహాస్ , యూత్ కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలు మాత్రమే కాకుండా, రీసెంట్‌గా రైటర్ పద్మభూషణ్ వంటి సినిమా చసి ఫ్యామిలీ ఆడియెన్స్‌కు కూడ ఆయన దగ్గరయ్యారు.. ప్రస్తుతం సుహాస్ చేస్తున్న అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ మూవీ ఇపుడు షూటింగ్ పనులను ముగించుకుని ప్రేక్షకుల ముందుకు రాబోతోంది, ఈచిత్రాన్ని ధీరజ్ మొగిలినేని నిర్మించారు.

# గ్రామీణుల నీటి కష్టాలను తీరుస్తూ..



గుక్కెడు నీళ్ల కోసం.. మైళ్ల దూరం ప్రయాణించే పల్లెలెన్నో. తడారిన గొంతులు తడుపుకోవడానికి పడే తిప్పలెన్నో. ఈ బాధల్ని కళ్లారా చూసిన విభ.. గ్రామీణుల జల ఆర్తిని తీర్చాలనుకున్నారు. వాటర్ ఏటిఎంలతో దేశవ్యాప్తంగా వందల గ్రామాల దాహాన్ని తీరుస్తున్నారు. ఆమె గూర్చి తెలుసుకుందాం..

ఆలోచనల్లో స్పష్టత. చేసే పనిమీద నమ్మకం ఉంటే చాలు. ఆకాశానికి నిచ్చెనలు వేయొచ్చు. సముద్రాల లోతూ కొలవచ్చు అంటారు. విభా త్రిపాఠి. ఉత్తర్‌ప్రదేశ్‌లోని హర్దోయ్ అనే చిన్నపల్లెలో పుట్టి పెరిగారు. ఐఐటి కాన్పూర్‌లో చదివారు. అక్కడే ప్రొఫెసర్‌గా కెరియర్ ప్రారంభించాడు. ఎంతో ఇష్టంగా చేరిన ఉద్యోగమే అయినా.. ఫ్లెక్సిబుల్ ఆర్గానిక్ సోలార్ సెల్స్ అనే అంశంపై కలిగిన ఇష్టం ఆవిడ గమ్యాన్ని మార్చేసింది. ఉద్యోగానికి రాజీనామా చేసి సౌర్య ఎనర్‌టెక్ స్థాపించారు. ఈ సంస్థ ద్వారా అప్పటికి కొత్త విషయమైన సౌరశక్తి వినియోగంపై వర్క్‌షాపులూ, శిక్షణ, సెమినార్‌లు నిర్వహించేవారు. ఈ క్రమంలో ఎక్కడికెళ్లినా.. నీళ్లకోసం మైళ్లదూరం నడిచే మహిళలు కనిపించేవారు. సాంకేతికత, సౌరశక్తితో.. వాళ్ల నీటి కష్టాలను తీర్చాలనుకున్నారు. ప్రపంచ జనాభాలో 18 శాతం మనదేశంలో ఉన్నారు. మంచినీటి వనరులేమో నాలుగు శాతం మాత్రమే మనకి అందుబాటులో ఉన్నాయని అర్థం చేసుకున్నాకే ముందడుగు వేశా అంటారు విభ.

**మురికి వాడల్లో...** అది 2011. యూఎన్‌డిపి దేశవ్యాప్తంగా సౌరశక్తి ఆధారిత నీటి శుద్ధి వ్యవస్థల్ని ఏర్పాటు చేయాలనుకుంది. ఇందుకోసం దరఖాస్తు చేసుకున్న విభ ప్రతిపాదనలు ఆ సంస్థకు నచ్చి ఎంపిక చేయడమే కాదు. ప్రాజెక్ట్ కోసం నిధుల్నీ అందించింది. రెండేళ్లకు ఈ లక్ష్యం పూర్తయినా విభ మాత్రం సాంకేతికతతో దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలనుకున్నారు. రెన్యువబుల్ ఎనర్జీస్ అండ్ ఎనర్జీ ఎఫిషియన్సీ భాగస్వామ్యంతో రూ.కోటి గ్రాంట్ అందుకున్నారు. ఆ మొత్తంతో ఐఓటీ, ఏఐ సాంకేతికతో ఆరు నెలల్లో వాటర్ ఎటిఎంలను తయారు చేసి 'స్వజల్' పేరిట గుడ్‌గావ్‌లోని ఐదు మురికివాడల్లో అమర్చారు. వాళ్లబ్బాయి అద్వైత్ కూడా విభకు తోడయ్యారు.

**రూపాయికే..** అల్ట్రా ఫిల్ట్రేషన్ రివర్స్ ఓస్మోసిస్ టెక్నాలజీతో శుద్ధి చేసిన నీటిని వాటర్ ఎటిఎంల ద్వారా పంపిణీ చేస్తారు.



గ్రామీణ ప్రాంతాల్లో లీటర్ 75 పైసలకు, పట్టణ ప్రాంతాల్లో రూపాయికి అందిస్తున్నారు. క్యూఆర్ కోడ్, స్మార్ట్ కార్డ్స్ సదుపాయాలు కల్పిస్తున్నారు. దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లోని సుమారు 500 గ్రామాల్లో ఈ వాటర్ ఎటిఎమ్‌లను ఏర్పాటు చేసింది సంస్థ. హైదరాబాద్, ముల్హాహెరా, గుడ్‌గావ్‌లోని రైల్వే స్టేషన్‌లతో పాటూ వివిధ పాఠశాలల్లో ఈ ఎటిఎంలున్నాయి. దీన్ని వ్యాపార మార్గంగానూ మలచుకున్నారు విభ. సింగపూర్ ప్రధాన కేంద్రంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖ హోటళ్లు, ఆసుపత్రులు, ఎంఎన్‌సిలకు సేవలందిస్తున్నారు. గతేడాది సంస్థ పేరును 'బూన్'గా మార్చారు. స్వచ్ఛమైన నీళ్ల ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు. ఏ సాంకేతిక ఫలమైనా.. సామాన్యులకు చేరువైనప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందనే నమ్మకమే నన్ను ముందుకు నడిపించింది అంటారు విభ. ❑

# ఈ కాలంలో అలసిపోకుండా..



మామూలుగానే ఈ కాలంలో త్వరగా అలసిపోతుంటాం. అందనంగా డైటింగ్ కూడా చేస్తోంటే నీరసం ఆవరించ చేయదూ? మరెలా గంటారా! ఈ చిట్కాలు పాటిం చేయండి. అలసి పోరు.. బరువుపై బెంగా ఉండదంటున్నారు నిపుణులు.

- మూడు పూటలా భోజనం తినే విధానాన్ని అనుసరించొద్దు. చాలా తక్కువ మొత్తంలో 5-6 సార్లు ఆహారం తీసుకునేలా ప్లాన్ చేసుకోండి. రక్తంలో చక్కెర స్థాయులు పడిపోవు. నీరసమూ దరిచేరదు.
- ప్రోటీన్ ఎక్కువగా అందే నట్స్, పాలు, పెరుగు, పనీర్ వంటివి స్నాక్స్‌లో భాగం చేసుకోండి. శక్తి తరిగిపోతుందన్న బెంగ ఉండదు. పైగా రోజంతా ఉల్లాసంగా ఉండేలా చేస్తాయివి. నీళ్లు, మజ్జిగ, పండ్ల రసాలు, కొబ్బరినీళ్లు.. ఏదో రూపంలో తగినంత నీరు శరీరానికి అందేలా చూసుకోవడమూ తప్పనిసరే! తగినన్ని నీరు తీసుకోకపోయినా కళ్లు తిరగడం, నీరసం వంటివి కనిపిస్తాయి.
- వేయించిన, నూనెతో చేసిన పదార్థాలకు దూరంగా ఉండండి. ఇవి అరగడానికి ఎక్కువ సమయం తీసుకొంటాయి. శరీరానికి బద్ధకపు భావన తెచ్చి పెడతాయి. తీపి తినాలనిపిస్తే బెల్లం తేనెతో చేసినవాటిని ఎంచుకుంటే మేలు.
- మిగతా కాలాలతో పోలిస్తే వేసవిలో ఎక్కువ పోషకాలూ అవసరమవుతాయి. తాజా కూరగాయలు, పండ్లు భర్తీ చేయగలవు. కాబట్టి ఆహారంలో ఎక్కువ ప్రాధాన్యమివ్వాలి. ❑

# రక్తపోటుకు స్ట్రాబెర్రీ !




పుల్లపుల్లగా, కాస్త వగరుగా ఉండే ఎర్రటి స్ట్రాబెర్రీ పండ్లను ఇష్టపడని వారుండరు. కేవలం రంగు, రుచే కాదు ఆరోగ్యపరంగానూ ఎన్నో ప్రయోజనాలనిస్తాయివి. కప్పు స్ట్రాబెర్రీ పండ్ల నుంచి 11 గ్రాముల పిండిపదార్థాలు, 3 గ్రా. ప్రొటీన్ అందుతాయి. కొవ్వులు చాలా తక్కువ వీటి నుంచి 49 కెలోరీలు లభిస్తాయి. ఇందులోని విటమిన్-సి ఇమ్యూనిటీని పెంచడమే కాకుండా యాంటి ఆక్సిడెంట్‌లా పనిచేసి వృద్ధాప్య ఛాయలను రాకుండా చూస్తుంది. అలాగే రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఈ పండ్లలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. కాబట్టి వీటిని తరచూ తీసుకుంటే రక్తపోటు అదుపులో ఉంటుంది. అలాగే, జలుబు, ఫ్లూ లాంటి సమస్యలు కూడా తగ్గు ముఖం పడతాయి. గుండెకు మేలు చేస్తాయి. కొవ్వును తగ్గించడంలో సాయపడతాయి. వీటిలోని విటమిన్-ఎ కంటి ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. స్ట్రాబెర్రీలను సలాడ్ రూపంలో తీసుకోవచ్చు. వీటిలోని పీచు జీర్ణక్రియ చక్కగా సాగేలా చేస్తుంది. మలబద్ధకం సమస్య ఉండదు. పిల్లలు, పెద్దలు, గర్భిణులు అందరూ తినొచ్చు. నేరుగా తింటే ప్రయోజనాలన్నీ అందుతాయి. ఎర్రగా నిగనిగలాడే ఈ పండ్లు తింటే చర్మం కాంతిమతంగా మారుతుంది. ఈ పండులోని ఫ్లేవనాయిడ్స్ మెదడులో వాపులను తగ్గిస్తాయి. అలాగే వయసు రీత్యా వచ్చే మతిమరుపును తొందరగా రానీయవు. దీంట్లోని ఫోలేట్, విటమిన్-సి ఫ్లేవనాయిడ్ కేన్సర్ రాకుండా అడ్డుకుంటాయి. ఇన్ని ప్రయోజనాలున్న దీన్ని తింటే సరి. ❑

# పరీక్షలవేళ అమ్మలకు అగ్నిపరీక్ష

**ఏడాదంతా చదవడం ఒక ఎత్తయితే. పరీక్ష రాయడం ఇంకో ఎత్తు. భయంతో చదివింది మర్చిపోవడం, సమర్థంగా రాయలేకపోవడం కద్దు. ఈ సమయం పిల్లలకే కాదు అమ్మలకీ గుబులు పెట్టించేదే! అన్నింటినీ అందరినీ దూరం పెట్టేసి ధ్యాసంతా చదివించడం మీదే. ఈ నేపథ్యంలో మానసిక నిపుణులు ఏమంటున్నారంటే..**

ఇవాళ్టి రోజున బాగా చదివితేనే స్థిరమైన జీవితం అనుకుంటున్నారంతా. దీంతో చదువూ వ్యాపార ధోరణిలోకి మారింది. ఆ పోటీలో నెగ్గుకురావాలనే ఆశతో తల్లిదండ్రులు. 'నీ కోసం మేమింత కష్టపడుతున్నాం, నువ్వు దానికి తగ్గట్టు చదివి బాగా స్థిరపడాలి అంటారు. తండ్రుల కంటే తల్లులు సున్నితం కనుక బాగా చదవ మని ఒత్తిడి చేస్తారు. ప్రోత్సహించడం మంచిదే. కానీ తమ పిల్లల సామర్థ్యం గురించి ఆలోచించడం లేదు. ఎక్కువసేపు చదివితే ఎక్కువ మార్కులొస్తాయని, బొత్తిగా సేదతీర నివ్వడంలేదు. బాగా చదవమని పోరు పెడతారు. అనుక్షణం సలహాలిస్తూ, భయపెడతారు.

చదువుకున్న అమ్మలూ ఇందుకు మినహాయింపు కాదు. పోటీ తట్టుకోవాలంటే చాలా శ్రమించాలనుకుంటారు. స్కూల్లో, ట్యూషన్లో ఎటూ చదివిస్తారు. ఇంట్లోనూ క్షణం వృథా చేయొద్దంటే అది మామూలు ఒత్తిడి కాదు. మీ పిల్లలకూ మంచి మార్కులే రావచ్చు. కానీ ముందుగానే అంచనా లొద్దు. వాళ్లకు చదువు ప్రాధాన్యత గురించి చెప్పి ఇక వదిలేయండి. వాళ్ల బాధ్యతగానే ఉంటారు. మార్కులు, ర్యాంకులు అంటూ ప్రమాణాలూ ఉద్వేగాలూ సరికాదు. వీటి వల్ల అమ్మలకూ, పిల్లలకూ కూడా ఆందోళనే. నిజానికి వాళ్లకీ బోలెడు సందేహాలు, అనుమానాలుంటాయి. అంచనాలు భయపెడుతుంటాయి. అమ్మానాన్నల ఆశలు, టీచర్లకిచ్చిన మాట నిలబెట్టుకోవాలి. వీటన్నింటి మధ్య తమను నిరంతరం అమ్మ గమనిస్తూ సలహాలిస్తోంటే ఆందోళన చెందుతారు. అసలే చదవగలమా అనే



సందేహం.. అన్నింటా స్నేహితులు మెరుగ్గా ఉంటే ఆందోళన.. చదివిన ప్రశ్నలు పరీక్షల్లో వస్తాయా, భవిష్యత్తు ఏమవు తుందన్న కంగారు. పరీక్ష సరిగ్గా రాయకపోతే అంతా అవమానిస్తారన్న భయం. ఇన్ని దిగుళ్లతో పుస్తకాల ముందు కూర్చున్నా చదవలేరు. రోజులలా గడిచి పరీక్షలు వచ్చేసరికి కంగారు మరీ ఎక్కువౌతుంది. ఆ టెన్షన్‌తో చదివినవీ గుర్తురావు. ఫెయిలైపోతానని బెంబేలుపడతారు.

**పరిష్కారం ఏమిటంటే...** పిల్లల్ని మంచి విద్యాసంస్థలో చేర్పించాం. ఏడాదంతా చదివారు. నెలవారీ పరీక్షలన్నిటిలో ఉత్తీర్ణులయ్యారు. ముందే అనేక ఆందోళనలతో సతమతమౌతున్న పిల్లల్ని మనం ఇంకా ఒత్తిడిపెట్టకూడదు. ఇంత పోటీ ఉన్నందున మన పిల్లలకు ర్యాంకు వచ్చినా, రాకపోయినా అర్థంచేసుకుని అంగీకరించాలి. జీవితంలో స్థిరపడటమే ముఖ్యం కానీ ఈ లక్ష్యాలు కాదు అనుకోవాలి. వాళ్ల ఒత్తిడి తగ్గించాలేగానీ పెంచకూడదు. అందుకోసం ఆశావహంగా ఉండాలి. నువ్వు కష్టపడి చదివావు కదా! చక్కగానే రాస్తావు. ఫలితం గురించి ఆలోచించక నిశ్చింతగా ఉండు అంటూ అనునయించాలి. కొందరు పిల్లలు పరీక్షల కంగారులో అర్థంకాలేదు, మర్చిపోతున్నామంటారు. అలాంటప్పుడు విడమరిచి చెప్పండి. లేదా చెప్పించండి. విన్నది గుర్తుంచుకోమని, సుదీర్ఘమైనవి తేలిగ్గా రాయమని చెప్పి నిబ్బరం కలిగించండి. అంతేకానీ మాటిమాటికీ సలహాలివ్వొద్దు. వాళ్లంతట వాళ్లు చదువుకునేలా చేయండి. అడిగితేనే ఆసరా ఇవ్వండి. అవసరమైతేనే సాయం చేయండి. పక్కనే ఉండి డిపెండెన్సీ పెంచొద్దు. ఆందోళనకూ గురిచేయొద్దు. ఇంటి వాతావరణాన్ని ఆహ్లాదంగా ఉంచండి. బిగ్గరగా మాట్లాడటం, టివి హోరూ వద్దు. ఇష్టమైనవారితో మాటలు, నచ్చిన వ్యాపకం.. అలా మధ్యలో సేద తీరుతుంటే ఒత్తిడి ఉండదు. కొందరు ముందంతా ఒత్తిడి చేసి చివర్లో పరీక్ష తప్పినా ఫర్లేదనేస్తారు. ఇలాంటి ధోరణి కూడదు. కంట్రోల్, కరక్షన్, కంపేరింగ్, కమిట్‌మెంట్-ఈ నాలుగూ వద్దు. పిల్లలను విచ్చిన్నమయ్యే స్థితికి తీసుకెళ్లక స్థిమితంగా ఉంచండి. సత్ఫలితాలు తప్పకుండా వస్తాయి. ❑

# మీల్‌మేకర్ చికెన్ బాల్స్



**కావలసినవి :** మీల్‌మేకర్-1 కప్పు (నానబెట్టి, కడిగి తురుములా చేసుకోవాలి), బోన్‌లెస్ చికెన్-పావు కప్పు (మసాలా, ఉప్పు జోడించి కుకర్‌లో మెత్తగా ఉడికించుకోవాలి), ఉల్లిపాయ ముక్కలు-1 టేబుల్ స్పూన్ (చిన్నగా తరిగినవి). కొత్తిమీర తురుము - కొద్దిగా, శనగపిండి- ఒకటిన్నర టేబుల్ స్పూన్లు, బియ్య పిండి, మొక్క జొన్నపిండి, గరం మసాలా, కారం-1 టేబుల్ స్పూన్ చొప్పున, ఉప్పు తగినంత . ఉల్లికాడ ముక్కలు-కొన్ని, జీలకర్ర- 1 టీ స్పూన్, పచ్చిమిర్చి-2, అల్లంముక్క-చిన్నది, పాలు - 2 టేబుల్ స్పూన్లు, నీళ్లు-తగినన్ని, నూనె-డీప్ ఫ్రైకి సరిపడా.

**తయారీ :** ముందుగా మీల్ మేకర్ తురుము, ఉడికిన చికెన్, పచ్చిమిర్చి, కొత్తిమీర తురుము, ఉల్లికాడ ముక్కలు, అల్లం ముక్క అన్నీ మిక్సీలో వేసి కచ్చాబిచ్చా మిక్సీ చేసుకోవాలి. ఆ మిశ్రమాన్ని ఒక బౌల్లోకి తీసుకోవాలి. ఇందులో ఉల్లిపాయ ముక్కలు, శనగపిండి, బియ్యపిండి, మొక్కజొన్నపిండి, గరం మసాలా, కారం, తగినంత ఉప్పు, జీలకర్ర వేసుకుని బాగా కలుగుకోవాలి. అందులో పాలు.. అవసరం అయితే నీళ్లు పోసుకుని ముద్దలా చేసుకోవాలి. అనంతరం చిన్న చిన్న బాల్స్‌లా తయారుచేసుకుని.. నూనెలో దోరగా వేయించుకోవాలి. వేడి వేడిగా ఉన్నప్పుడే కొత్తిమీర తురుముతో గార్నిష్ చేసుకుని.. టొమాటో సాస్‌లో ముంచుకుని తింటే భలే రుచిగా ఉంటాయి. ❑

# ల్యాప్‌టాప్‌కు రక్షణ కేసులు !

ఫోను కిందపడినా పగిలిపోకుండా ఉండేందుకు తెరమీద స్క్రీన్‌గార్డ్‌తోపాటు వెనకాల పౌచో, ఫోన్ కేసో పెట్టుకుంటాం. ఫోన్ మొత్తాన్ని కిప్పి ఉంచే ఆ కేస్ మామూలుగా ఉండటం ఎందుకని.. అందులోనే మనకు నచ్చిన ప్రింట్ల ఫొటోలవీ వాడేస్తుంటాం. అయితే ఫోన్లకే కాదు, ల్యాప్‌టాప్‌లకూ ఇలాంటి కేసులు



దొరుకుతున్నాయి. పూలూ, గీతలూ, ఆకులూ, మార్బుల్‌లాంటి ప్రింట్లతో చాలా రకాల్లోనే అందుబాటులో ఉన్నాయివి. ఇదివరకు అందంగా కనిపించడానికి వచ్చిన ల్యాప్‌టాప్ స్టిక్కర్లకు భిన్నంగా కనిపిస్తాయి. ఫోన్ కేసుల్లాగే వీటినీ ల్యాపీలకి తగిలించుకున్నామంటే చూడ్డానికి వెరైటీగా ఉండటంతో పాటూ వాటికి రక్షణగానూ ఉంటాయి. ఏమంటారు. ❑

# కొత్తరకం ఫ్యాషన్స్

**పండుగకైనా, వెళ్లబోయే పార్టీకైనా ప్రత్యేకంగా రెడీ అవ్వాలా.. అయితే మార్కెట్లోకి వచ్చిన ఈ కొత్తరకం ఫ్యాషన్లపైన ఆ లుక్కేయండి. లెహంగా.. కోట్‌తో వచ్చింది బ్లౌజు. . లాంగ్ స్లీవ్స్ ఎంబ్రాయిడరీతో మెరిసిపోతోంది, డ్రెస్సు.. చీరగా మారింది.**

**కోట్ లెహంగా బాగుందా!....** ఏ ఫ్యాషన్ అయినా సరే, కాలానికి తగ్గట్టు మారితేనే కదా.. అది మార్కెట్లో నిలబడుతుంది. ప్రతి ఒక్కరికీ చేరువవుతుంది. అది తెలిసిన డిజైనర్లు కూడ ఆఎప్పటికప్పుడు ఎన్నెన్నె ట్రెండ్స్ తీసుకొస్తుంటారు. ఆ ఆలోచనల్లో భాగంగానే సంప్రదాయ దుస్తుల్లో అమ్మాయిల్ని ఎంతగానో మెప్పించిన లంగాఓణీకి.. కాస్త నయా లుక్కు తెప్పిస్తూ ఇదివరకు క్రాప్ టాప్‌ను తెచ్చారు. ఇప్పుడు ఇంకో అడుగు ముందుకేస్తూ దాన్నే కోట్ లెహంగాలా రూపొందించేశారు. బ్లౌజూ, లెహంగా ఉంటూనే వాటి మీద.. పై నుంచి కింద వరకూ పొడవైన కోట్ కూడా వస్తుంది. క్రేప్, జార్జెట్, నెట్ టస్సర్. ఇలా అన్ని రకాల రెడీమేడ్‌గానూ కొనుక్కోవచ్చు. లేదంటే ఎవరికివారు మెచ్చిన రంగుల కాంబేనేషన్లతో సొంతంగానూ డిజైన్ చేయించుకోవచ్చు.



ట్రెడిషనల్‌గా కనిపిస్తూనే అటు ఈ తరం ఫ్యాషన్లు ఫాలో అయి పోవాలనుకునేవారి మనసును కచ్చితంగా దోచయేస్తాయివి.

**డ్రెస్సు.. చీరగా మారితే...** ఆ చీర ముస్తాబు అంత సులువేం కాదుగా, దానికి నేర్పుతో పాటు కాస్త సమయమూ కావాల్సిందే. మరైతే దీనికి పరిష్కారమే లేదా అని అడిగితే.. కచ్చితంగా ఉంది అంటూ బదులిస్తున్నారు నేటి ఫ్యాషన్ డిజైనర్లు. చిటికెలో చీరకట్టు తెచ్చే రెడీమేడ్ చీరలే కాదు, ఇప్పుడు డ్రెస్సులాంటి ఈరలూ మీకోసం.. అంటూ కొత్త డిజైన్లు తీసుకొచ్చారు. ఇన్‌స్టా శారీ పేరుతో వచ్చిన ఈ శారీడ్రెస్సు.. లాంగ్ ఫ్రాక్‌లానే ఉంటుంది. కానీ దానికి అదనంగా పైటకొంగూ, కుచ్చిళ్లూ కుట్టేసి ఉంటాయి. ఆ రెండింటినీ అందంగా కలిపి ఉంచుతూ బెల్టూ వస్తుంది. లాంగ్‌ఫ్రాక్‌లోనే చీర అందాల్ని కలుపుతూ తయారు చేసిన ఈ ఫ్యూజన్ డ్రెస్సు ఇప్పుడు మార్కెట్లో హల్‌చల్ చేస్తోంది.



**ఎంబ్రాయిడరీ చేతులదే హవా !** బ్లౌజుల్లో ఎన్ని రకాల డిజైన్లు వచ్చినా ఆడవాళ్లకు అస్సలు సంతృప్తి ఉండదు. వేడుకకో చీర కొన్నట్లే.. దానికి మ్యాచింగ్‌గా వేసుకునే జాకెట్లూ కొత్తగానే ఉండాలను కుంటారు. అందుకే బ్లౌజు మీద చేసే ఎంబ్రాయిడరీ వర్కు దగ్గర్నుంచి దానికి కుట్టే స్లీవ్స్ వరకూ మార్పులు చేసుకుంటుంటారు. ఒకప్పుడు కుందన్లూ, అద్దాలూ జాకెట్లపైన చేరితే.. ఆ తర్వాత కాసుల బిళ్లలూ, నగల నగిషీలూ మెరిసిపోయాయి. వీటితోపాటే బుగ్గల చేతులూ, రఫుల్ స్లీవ్సూ లాంటివెన్నో హడావుడి చేశాయి. కొత్తగా ఎంబ్రాయిడరీ వర్క్ చేసిన లాంగ్ స్లీవ్స్ ఆకట్టుకుంటున్నాయి.






ఇటు చేయి పొడవునా ఎంబ్రాయిడరీ ఉండి మధ్యలో మాత్రం సింపుల్ వర్కుతో వస్తున్న ఈ జాకెట్లు.. ప్రతి ఒక్కరినీ మెప్పిస్తున్నాయి. పట్టు చీరలతో పాటు నెట్, జార్జెట్‌లాంటి ఫ్యాన్సీ శారీలపైకీ ఇవి చక్కగా నప్పుతున్నాయి. సాదా చీర మీదకు ఇష్టమైన ఎంబ్రాయిడరీ చేయించుకున్న ఈ పొడవైన హ్యాండ్స్ బ్లౌజు వేశారంటే.. హుందాతనం వచ్చి తీరుతుందంతే ! ❑

# ప్రతిశాపం

ఆధ్యాత్మికం

నారద మహర్షి తన మేనల్లుడు పర్వతుడితో కలిసి భూలోకంలో పర్యటించాలనుకున్నాడు. అరమరికలు లేకుండా మనోభావాలు పంచుకోవాలని, ఎవరు మాట తప్పినా శిక్ష అనుభవించాలని.. ఒప్పందం చేసుకున్నారు. మహారాజు సృంజయ నరపతి వారికి రాజ భవనంలో ఆతిథ్యం ఇచ్చాడు. పైగా సపర్యలు చేసేందుకు ఏకంగా తన కుమార్తె సుకుమారిని నియమించాడు.



ఆమె సౌందర్యం నారదుణ్ణి కలకలపరిచినా బయటకు వ్యక్తం చేయలేదు. విషయం గ్రహించిన పర్వతుడు నారదుడు సుకుమారిని చేసుకోవడం తనకూ ఇష్టమేనని, కానీ తనకు చెప్పని కారణంగా పెళ్లయిన మరు క్షణం అతడి ముఖం కోతిలా మారుతుందని శపించాడు. పర్వతుడికి స్వర్గప్రవేశం ఉండదని ప్రతిశాపం ఇచ్చాడు నారదుడు. పర్వతుడు తపస్సు చేసి అందరికీ పూజనీయుడయ్యాడు. నారదుడు సృంజయుణ్ణి అర్థించి సుకుమారిని పెళ్లి చేసుకున్నాడు. ఆ వెంటనే వానర ముఖం వచ్చేసింది. అయినా సుకుమారి నారద మహర్షిని ఈసడించలేదు. ఒకసారి నారదుడు అరణ్యానికి వెళ్లగా తనకు శాప విమోచనం కలిగించమన్నాడు పర్వతుడు. అలా ఇద్దరూ తమ శాపాలను ఉపసంహరించుకుని నగరానికి వచ్చారు. కథ సుఖాంత మైంది. ముఖ్యంగా సుకుమారి ఓర్పు గొప్పదంటూ అంతా ప్రశంసించారు. ❑

# వన్డే ప్రపంచకప్‌కోసం 5 స్టేడియాలు ఆధునీకరణ




## బిసిసిఐ రూ.500 కోట్లు కేటాయింపు

## హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంకోసం 117.17 కోట్లు

**హైదరాబాద్:** భారత్‌వేదికగా ఈ ఏడాదిచివరిలో వన్డే ప్రప్రపంచకప్ జరుగుతోంది. ఈ టోర్నీ ముంగిట భారత క్రికెట్ నియంత్రణ మండలి దేశంలోని ఒక ఐదు క్రికెట్‌స్టేడియాలను పునరుద్ధరించాలని నిర్ణయించింది. ఇందుకోసం బిసిసిఐ 500 కోట్లు కేటాయించింది. ఈ ఐదు స్టేడియాల్లో హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం కూడా ఉంది. బెంగళూరు, ధర్మశాల, గౌహతి, హైదరాబాద్, కోల్‌కత్తా, లక్నో, ఇండోర్, రాజ్‌కోడ్, చెన్నై, ఢిల్లీ,ముంబయి అహ్మదాబాద్‌లు ఆతిథ్యం ఇస్తున్నాయి.
ఇటీవలికాలంలోస్టేడియంలోని కనీసవసతులపై ఫ్యాన్స్ నుంచి ఫిర్యాదులు పెరిగిపోయాయి. భారత్ ఆస్ట్రేలియాలమధ్య ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియంలో జరిగిన టెస్ట్‌మ్యాచ్‌లోకనీస వసతులు లేవని ఫ్యాన్స్ ఫిర్యాదుచేసారు. ముంబయిలోని వాంఖడే స్టేడియంలోపారిశుధ్యం కరువయిందన్నారు. అరుణ్‌జైట్లీ స్టేడియంకోసం రూ.100 కోట్లు, ఉప్పల్‌స్టేడియంకోసం 117.17 కోట్లు, కోల్‌కత్తా ఈడెన్‌గార్డెన్స్‌కోసం 127.47 కోట్లు, మొహాలిలోని పిసిఎ స్టేడియంకోసం 79.46 కోట్లు, ముంబయి వాంఖడే కోసం 78.82 కోట్లు బిసిసిఐ కేటాయించింది.
ఈనెల 28తో ఐపిఎల్ మ్యాచ్‌లుముగుస్తాయి. ఆ తర్వాత స్టేడియాల్లో రినోవేషన్‌పనులు ఊపందుకుంటాయి. వన్డే ప్రనపంచకప్ టోర్నీ 46 రోజులు జరగనుండగా మొత్తం 48 మ్యాచ్‌లునిర్వహిస్తారు. భారత గడ్డపై చివరిగా 2011లో మాత్రమే వన్డే ప్రపంచకప్ జరిగింది. ఆ టోర్నీలో మహేంద్రసింగ్‌దోనీ కెప్టెన్సీలో భారత్‌జట్టు విజేతగా నిలిచింది.

## డుప్లెసిస్‌కు రూ.12 లక్షల జరిమానా



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ఆర్సీబీ కెప్టెన్ డుప్లెసిస్‌కి 12 లక్షల జరిమానా విధించారు. లక్నో సూపర్‌జెయింట్స్‌తో చిన్నస్వామి స్టేడియంలోజరిగిన మ్యాచ్‌లో పేలవ బౌలింగ్‌కారణంగా బెంగళూరు టీమ్ ఒక వికెట్ తేడాతో ఓటమి చవిచూసింది. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన బెంగళూరు టీమ్ 212 పరుగులుచేసినా చివరి బంతికి లక్నోటీమ్ లక్ష్యం ఛేదించింది. సొంతగడ్డపై మ్యాచ్‌కావడం 212 పరుగుల లక్ష్యాన్ని కాపాడుకోలేని పరిస్థితి రావడంతో మ్యాచ్‌కెప్టెన్ డుప్లెసిస్ ఒత్తిడికిలోనయ్యాడు.
ఆర్సీబీ బౌలర్లు హర్షల్‌పటేల్, కర్ణ్‌శర్మ, ఐపోర్నెల్‌లు బౌలింగ్‌లో లక్నో హిట్టర్లు నికొలస్‌పూరన్, మార్కస్ స్టొయినిస్ వరుససిక్సర్లు కొట్టడంతోపదేపదే ఫీల్డింగ్‌మార్పులతోపాటు బౌలర్లతోనూ చర్చలుజరుపుతూ కనిపించాడు. ఈ క్రమంలోమ్యాచ్ టైమ్ వృధా అయింది. దాంతో స్లో ఓవర్‌రేట్ తప్పిందంకింద డుప్లెసిస్‌కి రూ.12 లక్షలజరిమానా విధించారు. మ్యాచ్‌లోకేటాయించిన సమయంలోపు వేయాల్సిన ఓవర్లకంటే బెంగళూరు టీమ్ ఒక ఓవర్‌తక్కువగా వేసింది.
దాంతో లాస్ట్ ఓవర్‌కి వచ్చే సమయానికే ఆ అంశం గుర్తించిన ఫీల్డ్ అంపైర్లు ఆర్సీబీకి పనిష్మెంట్‌రూపంలో 30 యార్డ్ సర్కిల్ వెలుపల ఉన్న ఐదుగురు పీల్డర్లలో ఒకరిని సర్కిల్‌లోపల ఉంచాలని ఆదేశించారు. ఆ పనిష్మెంట్‌తోపాటు మ్యాచ్‌రిఫరీసూచనమేరకు డుప్లెసిస్‌కి 12 లక్షల జరిమానా విధిస్తూ ఇదే తప్పిదాన్ని రిపీట్‌చేస్తే జరిమానా రెట్టింపు అవుతుందని రిఫరీలు హెచ్చరించారు.

## ఐపిఎల్‌లో అమిత్‌మిశ్రా కొత్త వివాదం




**ముంబయి:** ఐపిఎల్‌లో భారత వెటరన్ స్పిన్నర్ అమిత్‌మిశ్రా కొత్త వివాదాన్ని లేవదీశాడు. ఆర్సీబీజట్టుతోజరిగిన మ్యాచ్‌లో అమిత్‌మిశ్రాతో చాలా ఆలశ్యంగా లక్నోజట్టు కెప్టెన్ కెఎల్‌రాహుల్ బౌలింగ్‌చేయించాడు. ఆర్సీబీ ఓపెనర్లు కోహ్లి, డుప్లెసిస్‌లు దూకుడుగా ఆడుతుండటంతో లెగ్‌స్పిన్నర్ అమిత్‌మిశ్రాని ప్రనయోగించే సాహసంచేయలేదు. కోహ్లి, డుప్లెసిస్‌లు ఇద్దరూ కుడిచేతివాటం బ్యాటర్లుకాడంకూడా మరోకారణం. మ్యాచ్‌లో 12వ ఓవర్‌లో బౌలింగ్‌కి వచ్చిన అమిత్‌మిశ్రా మొదటి బంతిని విసరకముందే రూల్‌బ్రేక్‌చేసాడు. కొవిడ్‌ప్రభావం వల్ల బంతికి ఉమ్మిరాయడాన్ని అంతర్జాతీయ క్రికెట్‌మండలి నిషేధించింది. కానీ 40 ఏళ్ల మిశ్రా అది విస్మరించి ఆలవాటులోభాగంగా బంతికి ఉమ్మిరాసి మరీ ఫస్ట్‌బాల్‌వేసాడు. అయినా అంపైర్లు పసిగట్టలేకపోయారు. దాంతో నెటిజన్లు ఓరెంజ్‌లోమిశ్రా మ్యాచ్ అధికారులపై గుస్సా అయ్యారు. కేవలం రెండే ఓవర్లు బౌలింగ్‌చేసిన అమిత్‌మిశ్రా 18 పరుగులు ఇచ్చేసాడు. కోహ్లిని తాను వేసిన మొదటి ఓవర్‌మూడో బంతికే మిశ్రా ఔట్‌చేసాడు. కానీ తర్వాత ఓవర్‌లో గ్లెన్ మాక్స్‌వెల్‌కి బలైపోయాడు. దాంతో మాక్స్‌వెల్‌క్రీజులో ఉన్నంతసేపు మళ్లీ మిశ్రాచేతికి రాహుల్ బంతి ఇవ్వలేదు. ఈమ్యాచ్‌లో లాస్ట్ బాల్‌కి లక్నోటీమ్ ఒక్క వికెట్‌తేడాతో గెలిచిన సంగతి తెలిసిందే.

## పాయింట్ల పట్టికలో లక్నోజెయింట్ టాప్!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 పాయింట్లపట్టికలో ఇపుడు లక్నోసూపర్‌జెయింట్స్ టాప్‌లోకి దూసుకెళ్లింది. రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో సోమవారం రాత్రిజరిగిన మ్యాచ్‌లో ఒక వికెట్‌తేడాతో గెలిచిన లకోన టీమ్ మూడో విజయంతో పట్టికలో ఒకటో నంబరుకు చేరింది. ఈ సీజన్‌లో నాలుగోమ్యాచ్ ఆడినమొదటి జట్టుకూడా ఎల్ఎస్జీయే కావడం విశేషం. పట్టికలో రాజస్థాన్ రాయల్స్ నాలుగు పాయింట్లు, కోల్‌కత్తా నైట్‌రైడర్స్ నాలుగు, గుజరాత్ టైటాన్స్ నాలుగు టీమ్స్ టాప్ నాలుగుస్థానాల్లో కొనసాగుతున్నాయి. ఈనెల 20వ తేదీ ఐపిఎల్ సీజన్ లీగ్‌దశ మ్యాచ్‌ముగుస్తుండగా అప్పటికి పట్టికలో టాప్ నాలుగో నిలిచినజట్లు ప్లే ఆఫ్స్‌కి అర్హత సాధించనున్నాయి.పట్టికలో ఐదో స్థానంలో ఉన్న చెన్నై సూపర్‌కింగ్స్ నాలుగు, ఆ తర్వాత పంజాబ్‌కింగ్‌స నాలుగు, ఆర్సీబీ బెంగళూరు రెండు,సన్‌రైజర్స్ హైదరాబాద్ రెండు పాయింట్లతోఉన్నాయి. ఈ టీమ్స్ అన్నీ మూడేసి మ్యాచ్‌లు ఇప్పటికే ఆడాయి. పట్టికలో చివరి రెండుస్థానాల్లో ముంబయి ఇండియన్స్, ఢిల్లీకేపిటల్స్ ఉండగా ఈరరెండు టీమ్స్ ఇంకా గెలుపు బోణీ అందుకోలేదు. ఢిల్లలోనిఅరుణ్‌జైట్లీ స్టేడియంలో ఈజట్లమధ్య మ్యాచ్‌ఉంది. ఐపిఎల్‌లో ఐదుసార్లు ముంబయి విజేతగా నిలిస్తే ఢిల్లీకేపిటల్స్ కొన్ని సీజన్లనుంచి మంచి ప్రదర్శనతో వస్తోంది. కానీ ఈ రెండు టీమ్స్ ఈసీజన్‌లో పేలవంగా ప్రారంభం చేసాయి.



## రింకూ ది కింగ్.. పోర్న్‌స్టార్ ట్వీట్

**కోల్‌కత్తా:** ఐపిఎల్‌లో జరిగిన థ్రిల్లింగ్‌మ్యాచ్‌లో గుజరాత్, కోల్‌కత్తాజట్లమధ్య జరిగిన మ్యాచ్ అని చెప్పాలి. చివరి ఓవర్‌లో 28పరుగులు అవసరమైన దశలో కెకెఆర్ యంగ్‌స్టార్ రింకూసింగ్ ఆకాశమే హద్దుగాచెలరేగి ఐదు సిక్సర్లతో కోల్‌కత్తాకు విజయం తెచ్చాడు. అందరూరింకూను ఆకాశానికి ఎత్తేసారు. ఇదేజాబితాలో ఇపుడు ప్రపంచ సెలబ్రిటి మాజీ పోర్న్‌స్టార్ కెంద్రా లస్ట్‌కూడా చేరింది. ఇన్నింగ్స్ చూసిన ఆమెరింకూను అభినందిస్తూ ట్వీట్‌చేసింది. రింకూ దికింగ్ అని పోస్టుపెట్టింది. దాంతోపాటు ముద్దుపెడుతున్నట్లు ఉన్న ఎమోజీని షేర్‌చేసింది. అలాగే కెకెఆర్‌లోగో బ్యాక్‌గ్రౌండ్‌లో ఉన్న ఫోటోకు తన ఫోటోను కూడాచేర్చి ట్వీట్‌చేసింది. ఈఫోటో ఇపుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది. కోల్‌కత్తా కేవలం కనిష్టధరకే వచ్చిన రింకూసింగ్ తన ఆటతో ఇపుడు క్రికెట్‌ప్రపంచం దృష్టిలోపడ్డాడు. వరుసగా 5సిక్సర్లుచేసిన కింగ్‌గాసెలబ్రిటీలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## సారొచ్చారొచ్చారు!

### ఇద్దరు కెప్టెన్లు కలిసిన వేళ..!



**చెన్నై:** ఐపిఎల్ సీజన్‌లో మరో ఉత్కంఠభరితమైన మ్యాచ్‌కు రెండుజట్లు సిద్ధం అవుతున్నాయి. ఈనేపథ్యంలోనే రెండు జట్ల కెప్టెన్లు కలిసి మరీ ఫోటోలకు ఫోజులిచ్చి అందరినీ సంతోషపెట్టారు. చెన్నై సూపర్‌కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ ఈ రెండుజట్లు చేపాక్‌లో తలపడుతున్నాయి. ఇప్పటికే రాజస్థాన్ జట్టు చెన్నైకు చేరింది. ఈరెండుజట్లు మూడు మ్యాచ్‌లు ఆడాయి. రెండింటా చెరో విజయం సాధించాయి. నెట్‌రన్‌రేట్ ఆధారంగా పాయింట్లపట్టికలోరాజస్థాన్‌మూడు, చెన్నై ఐదోప్లేస్‌కు వెళ్లింది. చెన్నై తన తొలిమ్యాచ్‌లో గుజరాత్‌చేతిలో ఓటమి పాలయింది. తర్వాత లక్నో,ముంబయి జట్లపై విరుసవిజయాలుసాధించింది. ఢిల్లీని తొలిమ్యాచ్‌లో ఓడించిన రాజస్థాన్ తర్వాత మ్యాచ్ పంజాబ్‌చేతుల్లో ఓడింది. చివరిగా సన్‌రైజర్స్‌పై విజయం సాధించింది. మ్యాచ్‌సందర్భంగా సంజూ శాంసన్‌బృందం చెన్నై ఆటగాళ్లను కలిసింది. అలాగే కెప్టెన్‌ధోనీని సంజుశాంసన్‌కలిసాడు. ఇద్దరూ కలిసిన ఫోటోను ఇన్‌స్టాగ్రామంలో సంజు షేర్‌చేసాడు. సారొచ్చారు అని క్యాప్షన్ తగిలించాడు. ఈ ఫోటో ఇపుడునెట్టింట తెగ వైరల్ అవుతోంది. భారత్‌లో ఉన్న వికెట్‌కీపర్ బ్యాటర్లలో చాలామంది ధోనీని తమ ఐడల్‌గా చెప్పుకుంటారు. సంజూకూడా వారిలో ఒకడు. అందుకే ఇపుడు ఈ ఫోటోకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది.

# వాణిజ్యం

## గ్లోబల్ ఇన్వెస్టర్లు గమనించాలి: ఆర్థిక మంత్రి



**వాషింగ్టన్, ఏప్రిల్ 11:** భారతదేశంలో ఏమి జరుగుతుందో చూడాలని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పెట్టుబడిదారులను కోరారు. దేశంలోకి ఒక్క సారి కూడా అడుగుపెట్టని వ్యక్తుల అభిప్రాయాలను పక్కన పెట్టాలని నిర్మలా సీతారామన్ గ్లోబల్ ఇన్వెస్టర్లకు సూచించారు. పీటర్సన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇంటర్నేషనల్ ఎకనామిక్స్‌లో జరిగిన ఫైర్‌సైడ్ చాట్‌లో ఆమె భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి గురించి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల మాదిరిగా భారాన్ని మోస్తోందని అన్నారు. కరోనా తర్వాత ఎకానమీ తిరిగి గాడినపడడానికి భారత ప్రజలు తమ వంతు తోడ్పాటును అందిస్తున్నారని ఆర్థిక మంత్రి వెల్లడించారు. దేశీయ డిమాండ్‌తో పాటు విదేశాలకు ఎగుమతి కోసం వస్తువులను ఉత్పత్తి చేసే కంపెనీలకు పిఎల్ఐ స్కీమ్ కింద ప్రోత్సాహకాలను అందిస్తున్నట్లు నిర్మలమ్మ స్పష్టం చేశారు. ప్రపంచ వాణిజ్యసంస్థ రింత ప్రగతిశీలంగా ఉండాలని, అన్ని దేశాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని, సభ్యులందరికీ న్యాయంగా ఉండాలని తాను కోరుకుంటున్నట్లు నిర్మలా అన్నారు. భారత్ ప్రపంచీకరణ ప్రయోజనాలను తిప్పికొట్టాలని కోరుకోవడం లేదన్న నిర్మలమ్మ గ్లోబలైజేషన్ మరింత పారదర్శకంగా మార్చాలని అభిప్రాయపడ్డారు. ఇదే క్రమంలో ముస్లిం జనాభా గురించి అడిగిన ప్రశ్నలకు సూటిగా బదులిచ్చారు. 2014లో డాలర్‌పరంగా 10వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ నుంచి ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిన విషయాన్ని నిర్మలా సీతారామన్ ప్రస్తావించారు. దేశీయ సవాళ్ల మధ్య స్థిరమైన వేగవంతమైన వృద్ధిని నమోదు చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. నిర్మాణాత్మక సంస్కరణల విధానం భారతదేశం పెట్టుబడులకు ప్రపంచవ్యాప్తంగా ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారిందని ఆమె తెలిపారు. భారత్ తన ఆర్థిక వ్యవస్థను ప్రపంచ వాణిజ్యం, ఆర్థిక ప్రవాహాలతో ఏకీకృతం చేసిందని, అదే సమయంలో భారతీయ కుటుంబాలకు ఉన్నత, మెరుగైన జీవన ప్రమాణాలను అందిస్తోందని అన్నారు.

## జోరు తగ్గని సెన్సెక్స్, నిఫ్టీలు




**ముంబై, ఏప్రిల్ 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం కూడా లాభాల్లో ముగిసాయి. దీంతో వరుసగా ఏడో రోజూ లాభాలను నమోదు చేశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు మార్కెట్లకు అండగా నిలిచాయి. మరో వైపు దిగ్గజ షేర్లు రాణించడం, ప్రభుత్వ బ్యాంకుల లాభాలు పెరుగుతాయనే అంచనాలు, గత యేడాది నాలుగో త్రైమాసిక ఫలితాలపై సానుకూల సంకేతాలు మార్కెట్లకు కలిసొచ్చాయి. చివరికి సెన్సెక్స్ 311.21 పాయింట్లు పుంజుకొని 60,157.72 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 98.25 పాయింట్లు పెరిగి 17,722.30 పాయింట్ల వద్ద స్థిరపడింది. మారకంలో రూపాయి విలువ 13 పైసలు క్షీణించి రూ.81.12 వద్ద నిలిచింది. కోటాక్ మహీంద్రా బ్యాంకు, టాటా స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఐటిసి, మారుతి సుజుకీ, బజాజ్ ఫిన్‌సర్వ, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బిఐ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టిసిఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఏసియన్ పెయింట్స్, విప్రో, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, ఎల్‌అండ్‌టి, టైటాన్ కంపెనీ, సన్‌ఫార్మా వంటి షేర్లు క్షీణించాయి. భారత్‌లో ఎలక్ట్రోలైట్ సొల్యూషన్స్‌ను అందించేందుకు జపాన్‌కు చెందిన ఎంయూ ఐయానిక్‌తో నియోజెన్ కెమికల్స్ ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో నియోజెన్ షేరు మంగళవారం 13.54శాతం పెరిగి 1,605.25 రూపాయల వద్ద నిలిచింది. అదేవిధంగా వరుణ్ బెవరేజెస్ షేర్లు బుధవారంతో ఎక్స్‌డివిడెండ్‌గా మారనున్న నేపథ్యంలో ఈ షేరు 1.27శాతం పెరిగి రూ.1,431.50 వద్ద నిలిచింది.

## భారత్ ఇంధన మార్కెట్‌పై క్రూడ్ ఎఫెక్ట్!




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** ఒపెక్ దేశాలు తమ చమురు ఉత్పత్తిని తగ్గించాలని అకస్మాత్తుగా తీసుకున్న నిర్ణయం కొత్త సంక్షోభానికి దారితీస్తుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మొండిగా కొనసాగుతున్న ద్రవ్యోల్బణానికి ఇది ఆజ్యంపోస్తుందని వారంటున్నారు. ఇదివరకే రోజుకు 1.16 మిలియన్ బ్యారెళ్ల చమురు ఉత్పత్తిని తగ్గించాలని ఒపెక్, రష్యాతో సహా దాని మిత్రదేశాలు నిర్ణయించడంతో బ్యారెల్ చమురు ధర 85 డాలర్లకు చేరుకుంది. ఇది అక్టోబర్ 2022లో ప్రకటించిన రోజుకు రెండు మిలియన్ బ్యారెల్స్ ఉత్పత్తి కోతకు అదనం. ప్రస్తుతం భారత్ తన ఇంధన అవసరాలకోసం 85శాతం ముడి చమురును దిగుమతి చేసుకోవడంపైనే ఆధారపడి ఉంది. ప్రపంచవ్యాప్తంగా మూడవ అతిపెద్ద వినియోగదారు, చమురు దిగు మతి దారుగా భారత్ కొనసాగుతోంది. ఇది ద్రవ్యోల్బణాన్ని పెంచడంతో పాటు రూపాయి విలువను తగ్గిస్తుంది. పైగా కరెంట్ ఖాతాలోటును పెంచుతుంది. క్రూడాయిల్ ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల మార్కుకు చేరిన నెలల్లో సెన్సెక్స్ రాబడులు బలహీనంగా నమోదయ్యాయని గత గణాంకాలు చెబుతున్నాయి. ధరల పెరుగుదల ఈక్విటీ మార్కెట్లను, వృద్ధి దృక్పథాన్ని దెబ్బతీస్తుందని అవి రుజువు చేస్తున్నాయి. జనవరి 2000 సంవత్సరం నుంచి క్రూడా యిల్ ధరలు 100 డాలర్ల కంటే ఎక్కువ స్థాయిలో కొనసాగినప్పుడు 60 నెలల్లో 35 నెలలు సెన్సెక్స్ ప్రతికూల రాబడులను అందించింది. ప్రస్తుత వాతావరణాన్ని చూస్తుంటే యేడాది చివరి నాటికి మళ్లీ క్రూడాయిల్ ధర బ్యారెల్ 100 డాలర్లకు చేరుకునే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. రోజుకు ఒక మిలియన్ బ్యారెల్స్ సరఫరా తగ్గితే చమురు ధర 20-25 డాలర్ల మేర ప్రభావితం అవుతుందని వారు చెబుతున్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు ప్రస్తుతం నెమ్మదించిన తరుణంలో ఉత్పత్తి కోతలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మరింత హానికరమని హెచ్చరిస్తున్నారు.

## అదానీ గ్రూప్ మరో ఘనత



**ముంబై, ఏప్రిల్ 11:** గౌతమ్ అదానీ, అదానీ గ్రూప్‌కు గుడ్‌న్యూస్ వచ్చింది. అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై లిమిటెడ్ దేశంలోని 70 విద్యుత్ కంపెనీలను వెనక్కి నెట్టి విద్యుత్ పంపిణీలో నంబర్-1 కంపెనీగా అవతరించింది. కంపెనీ మెరుగైన పాలన, ఆర్థిక స్థిరత్వం కోసం అదానీ ఎలక్ట్రిసిటీ ఈ గౌరవాన్ని అందుకుంది. సమాచారం ప్రకారం దేశంలోని పవర్ డిస్ట్రిబ్యూషన్ యుటిలిటీకి సంబంధించిన పవర్ మినిస్ట్రీ 'వార్షిక ఇంటిగ్రేటెడ్ రేటింగ్, ర్యాంకింగ్ 11వ ఎడిషన్‌లో, అదానీ ఎలక్ట్రిసిటీ గ్రేడ్ ఎప్లస్‌తో మొదటి ర్యాంకును, 100కి 99.6 అత్యధిక ఇంటిగ్రేటెడ్ స్కోర్‌ను సాధించింది. అదానీ ఎలక్ట్రిసిటీ బిల్లింగ్ సామర్థ్యం, తక్కువ పంపిణీ నష్టం, సేకరణ సామర్థ్యం, కార్పొరేట్ గవర్నెన్స్‌ను కలిగి ఉన్న పని తీరు అత్యుత్తమంగా 13కి 12.8 స్కోర్ చేసింది. అన్ని ఇతర పారామితులలో కంపెనీ 12కి 11.9 స్కోర్‌చేసింది. అదే సమయంలో కంపెనీ ఆర్థిక స్థిరత్వం 75 పాయింట్లను పొందింది. డిజిటలైజ్డ్ బిల్ జనరేషన్, పేమెంట్ కస్టమర్‌లకు చెల్లింపులను సులభతరం చేయడానికి యుపిఐ, పేమెంట్ గేట్‌వేలతో భాగస్వామ్యం కలిగి ఉంది. అధునాతన మీటర్ రీడింగ్ టెక్నాలజీ అమలు కారణంగా బిల్లింగ్ లోపాలు తగ్గాయి. విశ్లేషణలు, నిర్వహణ సమాచార వ్యవస్థల ఉపయోగం విద్యుత్ వాడకాన్ని నిరోధించడంలో సహాయపడింది. దీనివల్ల గత రెండేళ్లలో పంపిణీ నష్టం 9.1శాతం నుంచి 6.7శాతానికి తగ్గింది.

## అంబానీకి ఆపిల్ కండిషన్స్..



**వాషింగ్టన్, ఏప్రిల్ 11:** ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన భారత మార్కెట్లపై మొబైల్ దిగ్గజం ఆపిల్ ప్రత్యేక దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా తన ఉత్పత్తుల తయారీని ముందుగా ఇండియాలో మార్చిన ఆపిల్, ఇప్పుడు సొంతంగా స్టోర్లను ఏర్పాటు చేయడం ద్వారా వినియోగదారులకు మరింత చేరువ కావాలని చూస్తోంది. ఈ క్రమంలో ముంబైలో తన మొదటి రిటైల్ స్టోర్ ఏర్పాటుచేస్తోంది. రిలయన్స్ గ్రూప్ అధినేత ముఖేష్ అంబానీకి చెందిన జియో వరల్డ్ డ్రైవ్ మాల్‌లో దీనిని ఆపిల్ ఏర్పాటు చేస్తోంది. దీని కోంస ఏకంగా 20,806 చదరపు అడుగుల స్థలాన్ని అద్దెకు తీసుకుంది. ఐదేళ్ల పాటు ఇక్కడే స్టోర్ కొనసాగనుంది. దీనికి ముందు సేల్స్ పెంచుకునేందుకు కంపెనీ నేరుగా తన వెబ్‌సైట్ ద్వారా ఆర్డర్లను స్వీకరించడం ప్రారంభించింది. జియో వరల్డ్ డ్రైవ్ మాల్‌లో ప్రత్యేకమైన ప్రాంతంలో ఆపిల్ తన స్టోర్‌ను ఏర్పాటు చేస్తోంది. అయితే ఈ ప్రాంతంలో ఇతర పోటీ కంపెనీలైన అమెజాన్, ఫేస్‌బుక్, గూగుల్, ఎల్‌జి, మైక్రోసాఫ్ట్, సోనీ వంటి 22 పోటీ బ్రాండ్‌లకు చెందిన ప్రకటనలు ప్రదర్శించకూడదని ఆంక్షలు పెట్టింది. దీనికోసం నెలకు ఏకంగా రూ.42 లక్షలను అద్దె రూపంలో ఆపిల్ అంబానీ సంస్థకు చెల్లించనుంది. ఈ లెక్కన యేడాదికి అద్దె రూపంలోనే రూ.5 కోట్లను ఆపిల్ చెల్లిస్తుందని వెల్లడైంది. అయితే ప్రతి 3 యేళ్లకు ఒకసారి అద్దె 15 శాతం మేర పెంపు ఉంటుందని తెలుస్తోంది. ఇదే క్రమంలో రెండవ స్టోర్‌ను ఆపిల్ బెంగళూరులో ఏర్పాటు చేస్తోంది. దీని కోసం ఏకంగా 1.16 లక్షల చదరపు అడుగుల ప్రాంతాన్ని కమర్షియల్ బిల్డింగ్‌లో లీజుకు తీసుకుంది. 10 సంవత్సరాలకు కుదుర్చుకున్న ఈ లీజులో నెలకు అద్దె రూ.2.43కోట్లుగా ఉంది. కబ్బన్‌రోడ్‌లోని ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ నిర్మించిన వాణిజ్య భవనంలో ఆపిల్ తన స్టోరును ఏర్పాటు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తోంది.

## 10 నెలల గరిష్టానికి బిట్‌కాయిన్



**ముంబై, ఏప్రిల్ 11:** క్రిప్టో కరెన్సీ బిట్‌కాయిన్ విలువ మరోసారి భారీగా పెరిగింది. ఇటీవల కాలంలో చాలా రోజుల పాటు 20వేల డాలర్లలోపే ట్రేడయిన ఈ కాయిన్, గత కొన్నిరోజులుగా పుంజుకుంటోంది. తాజాగా ఒక్కరోజులోనే 6.3శాతం పెరిగి 30వేల మార్కును దాటింది. 2022 జూన్ తర్వాత ఈ మార్కును బిట్‌కాయిన్ దాటడం ఇదే తొలిసారి కావడం విశేషం. బిట్ కాయిన్ సహా మిగిలిన ఇతర క్రిప్టోల విలువలు సైతం పెరిగాయి. అమెరికాలో వరుసగా బ్యాంకులు దివాలా తీయడం, అధిక వడ్డీరేట్లకు అమెరికా ఫెడరల్ రిజర్వ్ చరమగీతం పాడే అవకాశం ఉండడం వంటి అంశాలు బిట్‌కాయిన్‌లో పెట్టుబడులకు సానుకూలంగా మారినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. దీంతో గడచిన వారం రోజులుగా బిట్ కాయిన్‌కు వరుసగా కొనుగోళ్ల మద్దతు లభిస్తోంది. మంగళవారం మరో 6.3 శాతం మేర పెరిగింది. దీంతో బిట్‌కాయిన్ మార్కెట్ విలువ 583.4 బిలియన్ డాలర్లకు చేరింది. మరో క్రిప్టో సంస్థ అయిన ఎథిరియం విలువ కూడా 3.7శాతం పెరిగి 1924.3 డాలర్లకు పెరిగింది. మార్కెట్ విలువ కూడా 231.8 బిలియన్ డాలర్లకు చేరింది. డాజీ కాయిన్ కూడా 2.4శాతం మేర వృద్ధి చెంది 0.1 డాలర్లకు, సొలానా ఐదు శాతం పెరిగి 21.3డాలర్ల కు, షిబా ఇను విలువ 2.4శాతం వృద్ధి చెందింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.